# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 24-03-2024 | సంపుటి: 17 | సంచిక: 14 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## బిజెపిలో చేరిన ఆరుగురు బహిష్కృత ఎమ్మెల్యేలు




న్యూఢిల్లీ,మార్చి23: రాజ్యసభలో ఎన్నికల్లో క్రాస్ ఓటు వేసిన ఆరుగురు కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యేలు శనివారం బీజేపీలో చేరారు. వీరితో పాటు ముగ్గురు ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు కూడా కేంద్రమంత్రి అనురాగ్ సింగ్ ఠాగూర్ సమక్షంలో ఖాషాయం కండువా మిగతా 2లో..

## స్థాయిని దిగజార్చుకుంటున్న రేవంత్

కాంగ్రెస్ నేత విహెచ్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్,మార్చి23: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ సీనియర్ నేత వీ హనుమంతరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి తనకు అపాయింట్‌మెంట్ ఇవ్వట్లేదని వీహెచ్ ఆరోపించారు. రేవంత్ కొంత మంది నాయకుల వద్దకు వెళ్లి.. తన స్థాయిని దిగజార్చుకుంటున్నారని పేర్కొన్నారు.రేవంత్‌తో చాలా మిగతా 2లో..

## విచారణకు సహకరించని ఎమ్మెల్సీ కవిత

- రౌస్ అవెన్యూ కోర్టుకు వివరించిన ఈడీ
- కవితకు మరో మూడ్రోజుల కస్టడీ పొడిగింపు
- కస్టడీ ముగియడంతో కోర్టులో హాజరుపర్చిన ఈడీ
- ఐదురోజుల కస్టడీకోరగా మూడ్రోజులకు అనుమతి
- ఆమె ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుంటున్నామన్న అధికారులు
- రక్తపోటు పెరిగిందని కోర్టుకు వివరించిన కవిత లాయర్లు

న్యూఢిల్లీ,మార్చి23 : ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కస్టడీని కోర్టు మరో మూడ్రోజులు పొడగించింది. అలాగే ఆమెకు మెడికల్ చెకప్ చేయిస్తున్నామని ఇడి కోర్టుకు వివరించింది. కస్టడీ ముగియడంతో శనివారం కోర్టులో కవితను మాజరు పర్చిన ఇడి, మరో ఐదు రోజుల కస్టడీ కోరింది. అయితే కోర్టు కేవలం మూడ్రోజులు మాత్రమే అనుమతించింది. అంతకుముందు తమ విచారణకు కవిత సహకరించడం లేదని ఈడీ ఆరోపించింది. సమీర్ మహీంద్రతో కలిపి కవితను ప్రశ్నించాలని తెలిపింది. లిక్కర్ స్కామ్ లో రూ.కోట్లలో కిక్ బ్యాక్‌లు అందాయని ఈడీ పేర్కొంది. సౌత్‌గ్రూప్‌కు రూ.100కోట్లు చేరాయని ఆరోపించింది. కవిత ఫోన్ డేటాను తొలిగించినట్లు తమ దర్యాప్తులో తేలిందని ఈడీ కోర్టుకు తెలియజేసింది. అలాగే ఆమె కుటుంబ సభ్యుల వివరాలను ఇవ్వడం లేదని మిగతా 12లో..



## ప్రణీత్‌రావు విచారణలో కీలక అంశాలు

ఉన్నతాధికారుల ఇళ్లలో సోదాలు

హైదరాబాద్,మార్చి23: తెలంగాణలో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. ఆరు రోజులుగా మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావును విచారిస్తున్న పోలీసులు కీలక అంశాలు రాబట్టారని తెలుస్తోంది. ఆయన ఇచ్చిన సమాచారం ఆధారంగానే ఉన్నతాధికారుల ఇళ్లల్లో సోదాలు చేస్తున్నారు. అప్పటి మిగతా 12లో..



## అరెస్ట్, కస్టడీపై హైకోర్టుకు కేజ్రీవాల్

ఎమర్జెన్సీ విచారణకు విజ్ఞప్తి

దురుసుగా ప్రవర్తించిన పోలీస్ అధికారి

కోర్టుకు వివరించిన కేజ్రీవాల్



న్యూఢిల్లీ,మార్చి23: ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్టైన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తాజాగా హైకోర్టును ఆశ్రయించారు. అరెస్ట్, ఈడీ విధించిన రిమాండ్‌ను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు. తన పిటిషన్‌ను అత్యవసరంగా ఆదివారం లోపు విచారించాలని విజ్ఞప్తి చేశారు. లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు గురువారం రాత్రి అరెస్ట్ చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా ఏడు రోజులు ఈడీ కస్టడీకి కోర్టు అనుమతిచ్చింది. తాజాగా ఈ రిమాండ్‌ను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఎమర్జెనీగా 24 గంటల్లో విచారించాలని ఆయన కోరారు. లిక్కర్ స్కామ్ కేసులో అరవింద్ కేజ్రీవాల్‌కు ఈడీ అధికారులు వరసగా మిగతా 2లో..

# కవిత అరెస్ట్‌పై కేసీఆర్ ఎందుకు స్పందించలేదు

కవిత అరెస్ట్‌కు తెలంగాణకు సంబంధం ఏమిటి?

- కేజ్రీవాల్ అరెస్ట్ చీకటిరోజు ఎలా అవుతుంది
- ఢిల్లీ అవినీతి ఊడలు తెలంగాణ దాకా పాకాయి
- అరెస్ట్‌లతో బిజెపికి ఏం సంబంధమో చెప్పాలి
- కేసీఆర్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి
- హైదరాబాద్‌లో ప్రతిఒక్కరూ ఓటేయాలని పిలుపు

హైదరాబాద్,మార్చి23: తప్పు చేసిన వారిని అరెస్టు చేస్తే కక్ష సాధింపు ఎలా అవుతుందో కేసీఆర్ సమాధానం చెప్పాలని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కవిత అరెస్ట్‌కు తెలంగాణకు సంబంధం ఏమిటని ప్రశ్నించారు. శనివారం నాంపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దిల్లీ మద్యం కుంభకోణం కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థలు పలుమార్లు నోటీసులు ఇచ్చినా.. సమాధానం ఇవ్వకుండా తప్పించుకున్నారన్నారు. దిల్లీ లిక్కర్ స్కామ్‌లో సాక్ష్యాలు ఉన్నాయి. ఈ కేసులో తమ కుటుంబానికి, దిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు సంబంధం లేదని కేసీఆర్ చెప్పగలరా అని ప్రశ్నించారు. మద్యం పాలసీలో దిల్లీలోని ఆప్ ప్రభుత్వం అవకతవకలు చేసింది. దిల్లీలో తీగ లాగితే తెలంగాణలో దొరికింది. కేజ్రీవాల్, కవిత అరెస్టును దేశమంతా సమర్థిస్తోంది. ఈ కేసుకు సంబంధించి కేసీఆర్‌తో మిగతా స్టేట్ రౌండప్ లో



## సికింద్రాబాద్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థిగా పద్మారావు

మరో ముగ్గురు అభ్యర్థలను ప్రకటించిన కేసీఆర్

- హైదరాబాద్ మినహా 16 స్థానాలకు అభ్యర్థుల ఖరారు
- సికింద్రాబాద్‌కు పద్మారావు, భువనగిరికి క్యామ మల్లేశం
- నల్లగొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి పేరు ప్రకటన



హైదరాబాద్,మార్చి23: లోక్‌సభ ఎన్నికలకు బిఆర్ఎస్ అభ్యర్థుల ఎంపిక పూర్తయ్యింది. హైదరాబాద్ మినహా అన్ని స్థానాలను ప్రకటించారు. దీంతో 16 స్థానాలకు అభ్యర్థుల ఖరారు పూర్తయ్యింది. తాజాగా ముగ్గురు అభ్యర్థులను కెసిఆర్ ప్రకటించారు. తొలుత సికింద్రాబాద్‌కు పద్మారావును తరవాత ఇద్దరు అభ్యర్థులను భారాస ప్రకటించింది. భువనగిరి నుంచి క్యామ మల్లేశ్, నల్గొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి పోటీ చేస్తారని అధినేత కేసీఆర్ ప్రకటించారు. ఇప్పటి వరకు హైదరాబాద్ మినహా అన్ని లోక్‌సభ స్థానాలకు భారాస అభ్యర్థులను ప్రకటించింది. అంతకుముందు సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానానికి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఖరారు చేసింది. పార్టీ సీనియర్ నేత పద్మారావు గౌడ్‌ను బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు మిగతా 12లో..

## విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాలు

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్,మార్చి23: విద్యుత్ శాఖలో నియామకాలపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ శాఖలో కారుణ్య నియామకాలను రద్దు చేస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. తాజాగా ఆ ఉత్తర్వులను కాంగ్రెస్ సర్కార్ మిగతా 12లో..



# మాస్కోలో ఉగ్రదాడి

కాన్సర్ట్ హాలులో ఐదుగురు ముష్కరుల కాల్పులు

- ఆర్మీ యూనిఫాంలో ప్రవేశించిన ముష్కరులు
- 140 మంది మృతి.. 100 మందికి పైగా గాయాలు
- ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన పుతిన్
- నేడు జాతీయ సంతాప దినంగా ప్రకటన



మాస్కో,మార్చి23 : రష్యా రాజధాని మాస్కోలోని రాక్ కాన్సర్ట్ మాల్‌లో ఉగ్రదాడి జరిగింది. నిన్న కొందరు ముష్కరులు ఈ మాల్‌లో కాల్పులు జరిపారు. ఇందులో 140 మందికి పైగా మరణించారు. చాలా మంది తీవ్రంగా గాయపడ్డారు. రష్యా ప్రభుత్వం దీనిని ఉగ్రవాద దాడిగా పేర్కొంది. రష్యా మానవ హక్కుల కమిషన్‌తో పాటు పలు దేశాలు కూడా ఈ దాడిని ఖండించాయి. అయితే ఇలాంటి దాడితో రష్యా వణికిపోవడం ఇదే తొలిసారి కాదు. రష్యాలోని మాస్కో గత 25 ఏళ్లలో ఇలాంటి అనేక దాడులను ఎదుర్కొంది. ఇందులో వందలాది మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. క్షతగాత్రులను వెంటనే సమీప ఆసుపత్రికి తరలించారు. దాడి చేసిన వారు ఆర్మీ యూనిఫాంలో వచ్చారు. దాడి చేసిన వ్యక్తులు క్రోకస్ సిటీ హాల్‌పై కూడా గ్రెనేడ్ విసిరారు. దీంతో మాల్‌లో మిగతా 2లో..

## విరాళాలు లేకుండా పార్టీలను నడపడం కష్టం

ఎన్నికల బాండ్లపై గడ్కరీ సంచలన వ్యాఖ్యలు



గాంధీనగర్,మార్చి23: లోక్‌సభ ఎన్నికల వేళ దేశవ్యాప్తంగా ఎన్నికల బాండ్లపై తీవ్రస్థాయిలో చర్చ జరుగుతోంది. ఈ విషయంలో అన్ని పార్టీల కంటే ఎక్కువగా లాభపడింది ఒక్క బీజేపీయేనంటూ విపక్షాలు ఆరోపణలు గుప్పిస్తున్నాయి. ఈ అంశాన్ని ఎదుర్కొనడానికి అధికార బీజేపీ నానాకష్టాలు పడుతోంది. ఎందుకంటే మోదీ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకొచ్చిన చట్టం మిగతా 2లో..

## బీసీల డిమాండ్లు పరిష్కరించాలి

రాజకీయ పార్టీలు బీసీలకు పదిసీట్లు ఇవ్వాలి

బీసీ జోడో యాత్రను ప్రారంభించిన కృష్ణయ్య



హైదరాబాద్,మార్చి23: బీసీల డిమాండ్లు పరిష్కరించాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య కోరారు. జాతీయ బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన బీసీ జోడో మిగతా 2లో..

# భారీ ప్రచారానికి కాంగ్రెస్ నిర్ణయం

అచ్చొచ్చిన తుక్కుగూడలో బహిరంగ సభ

ఇక్కడే కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల



హైదరాబాద్,మార్చి23: లోక్ సభ ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధమవుతోంది. తెలంగాణ నుంచే దేశ వ్యాప్తంగా ప్రచారం ప్రారంభించనుంది. ఏప్రిల్ మొదటి వారంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రచార సభకు రానున్నారు. ఈ సందర్భంగా తుక్కుగూడలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు కాంగ్రెస్ నేతలు కసరత్తు చేస్తున్నారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు. సార్వత్రిక సమరంలో గెలుపే లక్ష్యంగా ఆరోజు మేనిఫెస్టో విడుదల చేయనున్నారు. మిగతా స్టేట్ రౌండప్ లో

# సంపాదకీయం

## ధరల అదుపులో నేతల విఫలం !

ఓ వైపు రోజురోజుకూ నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. బియ్యం ధరలను నియంత్రించే వారు లేకుండా పోయారు. క్రమంగా మళ్లీ వంటనూనెల ధరలు పెగుతున్నాయి. ఉల్లిపాయల ధరలు రిటైల్‌లో 30 నుంచి 40 వరకు పలుకుతున్నాయి. శక్కర, పప్పుల ధరలు కూడా సామాన్యలకు అందకుండా పోతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకం వల్ల ధరలు అదుపు కావడం లేదు. ధరలను అదుపుచేసే వ్యవస్థ తమ చేతుల్లో లేదన్న రీతిలో ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయి. గృహనిర్మాణ రంగం సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయింది. దీనిని అదుపు చేసేలా స్టీల్, సిమెంట్ ఇతర గృహనిర్మాణ రంగ వస్తువుల ధరలను అదుపు చేయలేకపోతున్నారు. ప్రజలు ఎన్నికల సమయంలో ఈ అంశాలను ఎజెండా చేసుకుని నేతలను నిలదీయాల్సిన అవసరంఉంది. నేతల మాటల ప్రలోభాలకు, డబ్బులకు లొంగితే వారు మనపై స్వారీ చేస్తారని తేలిపోయింది. అందువల్ల ఉచిత పథకాలకు లొంగరాదు. వారిచ్చే డబ్బులకు లొంగరాదు. ప్రజలు ఏం కోరుకుంటున్నారో వాటిపై చర్చించాలి. ధరల నియంత్రణ ఎవరి చేతుల్లో ఉందో అడగాలి. ఎందుకు ధరలను నియంత్రించలేక పోతున్నారో ప్రశ్నించాలి. ఇప్పుడు పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచుతూ వచ్చింది. అచ్ఛేదిన్ పోయాయన్నట్లుగా కేంద్రం వ్యవహరిస్తోంది. అయితే ఎన్నికలకు ముందు గ్యాస్ ధరలను తగ్గించి మోడీ ఓట్లకు గాలం వేశారు. గత పదేళ్లలో వంటగ్యాస్ ధర తరచూ పెరగడంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలను ఆందోళన పరుస్తున్నాయి. ఈ పెరుగుదలతో ఇక వంటింట్లోకి వెళ్లాలంటే గృహిణులు భయపడే పరిస్థితులు దాపురించాయి. గ్యాస్ పేలుతుందో ఏమో అని మహిళలు కలవరిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్ సబ్సిడీ ఇస్తున్నా అది కొందరికి మాత్రమే అందుతోంది. ఇంతటి భయంకర పరిస్థితులు గతంలో ఎప్పుడూ లేవు. నిజానికి ధరలు తగ్గించడమెలా..ఖర్చులు తగ్గించుకోవడమెలా అన్నది పాలకులు ఆలోచన చేయడం లేదు. తమ ఖర్చులను పైసా కూడా తగ్గించుకోకుండా విలాసాలకు అలవాటు పడ్డ పాలకులు ఉన్నంతకాలం గ్యాస్, పెట్రో ధరలు పెరుగుతూనే ఉంటాయి. ఏ మాత్రం భవిష్యత్ ఆలోచన లేని పాలకలు ప్రజలకు గుదిబండగా మారారు. ప్రజల నుంచి వసూలుల చేసిన పన్నులతో విలాసాలు చేస్తున్నారు. దర్పంగా కాలం వెళ్లదీస్తున్నారు. ముందుగా పాలకులు పెడుతున్న ఖర్చులపై చర్చ చేయాలి. ఈ ఎన్నికల సందర్భంగా ప్రజలు పాలకలు కర్చులపై చర్చించాలి. మనం కడుతున్న పన్నులతో వారు విమానాలు, ఎసి కార్లలో తిరుతూ పాలన చేస్తున్నారు. విదేశాలతో పోలిస్తే మన దేశంలో పాలకుల విలాసాలు చాలా ఎక్కువ. దీనికి ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించాలి. అందుకే వ్యాపారులు ధరలు పెంచడం, పాలకలు చూసీ చూడనట్లుగా ఉండడం ..సామాన్యులపై ఇది మోయ లేని భారంగా మారింది. దీనికితోడు ఇప్పుడు సబ్సిడీ మొత్తంగా తగ్గించేశారు. రోజురోజుకూ నిత్యావసర సరుకులు, వంటనూనెల ధరలు ఆకాశాన్ని అంటుతుండగా.. మరోవైపు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదల పేదప్రజలను బతకలేని స్థితికి చేర్చింది. మోడీ ఏ ముహూర్తానా అడుగు పెట్టాడో కానీ పెట్రో ధరలతో పాటు గ్యాస్ ధరలు పెరుగుదలకు అడ్డూఅదుపూ లేకుండా పోతోంది. పెరిగిన పెట్రోల్ ధరలు, గ్యాస్ ధరల కారణంగా ఒక్కో కుటుంబంపై నెలకు కనీసం అదనంగా వేయి భారం పడనుంది. సామాన్యుల జీవితాలను గమనంలోకి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కరెంట్ తదితర ఛార్జీలను పెంచి నడ్డి విరుస్తున్నారు. బెంగుళూరు లాంటి నగరాల్లో మంచినీటి కటకటలను ముందే గుర్తించడం లేదు. నీటి సమస్యలు రాకుండా ఓ పదేళ్ల ప్రణాళికలు రచించడం లేదు. పెరుగు తున్న ధరలతో ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి. దీనికితోడు జిఎస్టీ పేరుతో చేస్తున్న పన్ను వసూళ్లు కూడా నడ్డి విరుస్తున్నాయి. ఇప్పటికే నిత్యావసర వస్తువులు, నూనె ధరలు భగ్గుమంటుండగా ప్రభుత్వాలు ప్రజా సంక్షేమంను పట్టించుకోకుండా ధరలు పెంచి పెనుభారం మోపడం తగదు. ధరల అదుపునకు చర్యలు తీసుకోవల్సిందే. ప్రభుత్వాలు తమ ఖర్చులను తగ్గించుకోవాలి. పాలకులు తమ ఖర్చులను తగ్గించుకోవాలి. దుబారాను అదుపు చేయాలి. అప్పుడే దేశంలో ధరలను అదుపు చేయగలం అని గుర్తించాలి. దీనిపై ముందుగా ఎన్నికల్లో చర్చించాలి. పాలకుల జల్సా ఖర్చులపై, వారికి ఇస్తున్న టిఎ,డిఎలపై చర్చించాలి. ఆ దమ్ము పాలకులకు,ప్రతిపక్షాలకు ఉందా లేదా అన్నది చర్చించాలి. దేశంలో గత పదేళ్ల కాలం నాటి ధరలను బేరీజు వేసుకుని చర్చ చేయాలి. స్టీల్, సిమెంట్ ధరలు కూడా అదుపు లేకుండా పోయాయి. సామాన్యులకు గృహం అన్నది ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడ్డ విషయంగా మారింది. మధ్య తరగతి ప్రజలు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేకుండా చేశారు. పెరుగుతున్న నిర్మాణ రంగం వ్యవయంతో పాటు రిజిస్ట్రేషన్, జిఎస్టీ ఛార్జీలు మోత మోగిస్తున్నాయి. హైదరాబాద్ లాంటి నగరాల్లో ఓ ఫ్లాట్ కొనుక్కోవడం కూడా దుర్లభంగా మారింది. రిజిస్ట్రేషన్, జిఎస్టీల ఛార్జీలే కనీసం 20 లక్ష వరకు చెల్లించాల్సి వస్తోంది. వీటిని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. కేవలం ఆదాయం పెరిగిందని చంకలు గుద్దుకుంటున్నాయి.

ఎన్నికల ముందు తాయిలాలు ప్రకటించడం, తరవాత స్వారీ చేయడం అలవాటు చేసుకున్న నేతలను దూరం పెట్టి నిజాయితీగా పనిచేసే వారినే ఎన్నుకోవాలి.

## బీసీల డిమాండ్లు పరిష్కరించాలి



మొదటిపేజీ తరువాయి..

యాత్రలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు పది సీట్లు ఇవ్వాలని, బీసీ డిమాండ్లపై విధానపరమైన ప్రకటన చేసి తమ మేనిఫెస్టోలలో చేర్చాలని అన్నారు. 15 లక్షల ఉద్యోగాల భర్తీకి సానుకూలంగా ఉన్న పార్టీలకే మద్దతు ఇస్తామని, బీసీలకు టికెట్లు ఇచ్చిన పార్టీలకే ఎన్నికల్లో అండగా నిలుస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల భర్తీలో బీసీలకు తీరని అన్యాయం చేసిందని, సంపన్న వర్గాలకు పెద్ద పీటవేసిందని మండిపడ్డారు. ఫీజు బకాయిలు, ఉపకార వేతనాల చెల్లింపులో రాష్ట్ర సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, పేద, బలహీన వర్గాల విద్యార్థులను చదువుకు దూరం చేసే కుట్రలు పన్నుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీల అభివృద్ధికి ప్రత్యేక బ్జడెట్ కేటాయించడానికి మనసు రావడం లేదని, ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తూ తీరని ద్రోహం చేస్తుందని విమర్శించారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని, 50 శాతం ఎంపీ స్థానాలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ యువజన సంఘం అధ్యక్షుడు గవ్వల భరత్‌కుమార్, గుజ్జ కృష్ణ, నీల వెంకటేశ్, నందగోపాల్, రాజ్‌కుమార్, అంజి, ప్రవీణ్‌ముదిరాజ్, ఉదయ్, రోహిత్, నాగరాజు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో రౌడీయిజం మొదలయ్యింది


న్యూఢిల్లీ,మార్చి23: లిక్కర్ స్కామ్‌లో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ తర్వాత ఆప్ నేతల నిరసనలు మిన్నంటాయి. కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రధాని మోదీ లక్ష్యంగా ఆప్ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. ఆప్ మంత్రులను అధికార నివాసాల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని ఆ పార్టీ నేత సౌరభ్ భరద్వాజ్ ధ్వజమెత్తారు. లోక్‌సభ ఎన్నికల వేళ ప్రజల్లోకి వెళ్లేందుకు అడ్డుకోవడం సరికాదని మండిపడ్డారు. 'ఢిల్లీలో రౌడీయిజం మొదలైంది. పోలీసుల చర్యలో అర్థమవుతోంది. ఇక్కడ శాంతి భద్రతలు అమల్లో లేవు. మీరు మమ్మల్ని పార్టీ ఆఫీసు వెళ్లేందుకు అడ్డుకుంటున్నారు. తమ పార్టీ అభ్యర్థులు లోక్ సభ ఎన్నికల్లో ఎలా పోటీ చేయాలి..? తమను నియంత్రించే అధికారం పోలీసులకు ఎక్కడి నుంచి వచ్చింది. తమ పార్టీ నేతలపై జరుగుతున్న వివక్ష గురించి కేంద్ర ఎన్నికల సంఘం కలుగజేసుకోవాలి. ఇదే అంశం గురించి మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని కోరాం. ఢిల్లీలో పోలీసుల దూకుడుపై ఈసీ చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నాం అని' సౌరభ్ భరద్వాజ్ ట్వీట్ చేశారు. పార్టీ కార్యాలయానికి సీల్ వేయడం ఏంటీ అని మంత్రి అతిషి మండిపడ్డారు. ఇది రాజ్యాంగాన్ని విస్మరించడమేనని విరుచుకుపడ్డారు. ఓ జాతీయ పార్టీ కార్యాలయం వద్దకు వచ్చేందుకు ఆంక్షలు విధిస్తారా..? ఇదే అంశంపై ఫిర్యాదు చేసేందుకు ఎన్నికల సంఘాన్ని సమయం కోరామని సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# మాస్కోలో ఉగ్రదాడి

మొదటిపేజీ తరువాయి..

భారీ అగ్నిప్రమాదం జరిగింది. వందలాది మంది ఇప్పటికీ మాల్‌లో చిక్కుకున్నట్లు భావిస్తున్నారు. రెస్క్యూ ఆపరేషన్ పనులు ప్రారంభమయ్యాయి. రష్యన్ రెస్క్యూ సర్వీస్ క్రోకస్ సిటీ హాల్ కచేరీ వేదిక బేస్మెంట్ నుండి సుమారు 100 మందిని ఖాళీ చేయించింది.కచేరీ హాలులో రెండో పేలుడు కూడా సంభవించినందున ఈ దాడిలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఉగ్రదాడి తర్వాత రష్యా ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ (ఎఫ్ఎస్‌బి) రంగంలోకి దిగింది. ఈ దాడికి సంబంధించి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు %ఖీదీ% తెలిపింది. రష్యా అంబుడ్స్‌మెన్ టాట్యానా మోస్కల్కోవా ఈ ఘటనను ఉగ్రవాద దాడిగా అభివర్ణించారు. ఆర్మీ యూనిఫాంలో పలువురు ముష్కరులు మాస్కోలోని పెద్ద కచేరీ హాలులోకి ప్రవేశించి, గుంపుపైకి విచక్షణారహితంగా కాల్పులు ప్రారంభించారని రష్యా మీడియా నివేదికలు పేర్కొన్నాయి. దాడి చేసినవారు పేలుడు పదార్థాలను కూడా ఉపయోగించారు. దీనివల్ల క్రోకస్ సిటీ హాల్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. మాస్కోపై దాడికి సంబంధించి రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ నుండి ఒక ప్రకటన వచ్చింది. ఈ దాడిని విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్రంగా ఖండించింది. ఈ దాడికి సంబంధించి ప్రపంచం నలుమూలల నుంచి ప్రకటనలు వస్తున్నాయని చెప్పారు. ఈ ఉగ్రదాడిని అందరూ ఖండించారు. ప్రస్తుతం రష్యా అధికారుల ప్రాధాన్యత ప్రజల ప్రాణాలను కాపాడడమే.ఈ దాడికి ఇంతవరకు ఎవరూ బాధ్యత వహించలేదు. రష్యా ఉన్నత స్థాయి వర్గాల సమాచారం ప్రకారం, రష్యా భద్రతా సంస్థలు ఈ దాడిని ఉగ్రవాద దాడిగా పరిగణిస్తున్నాయి. రష్యా భద్రతా సంస్థలు %జ×ూ%పై అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. సీఐఏ ఉగ్రవాదులకు సహాయం చేస్తోందని ఏజెన్సీలు ఆరోపిస్తున్నాయి. ఈ దాడిలో ఉక్రెయిన్ ప్రమేయం ఉన్నట్లు ఎటువంటి సూచన లేదని అమెరికా పేర్కొంది.షాపింగ్ సెంటర్ క్రోకస్ సిటీలో ఈరోజు ఘోర విషాదం చోటుచేసుకుందని మాస్కో మేయర్ సెర్గీ సోబ్యానిన్ తెలిపారు. బాధితులకు ప్రియమైన వారి కోసం నేను చింతిస్తున్నాను. క్షతగాత్రులకు అవసరమైన అన్ని సహాయాలు అందిస్తామన్నారు. పోలీసులు, ఇతర అత్యవసర సేవలు ఘటనాస్థలికి చేరుకున్నాయి. మాస్కోలోని ఓ షాపింగ్ మాల్‌పై జరిగిన ఉగ్రదాడి నుంచి అమెరికా తప్పుకుంది. అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరికపై వైట్‌హౌస్ ప్రతినిధి జాన్ కిర్బీని ప్రశ్నించగా.. ఈ దాడితో మాకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. మాస్కోపై 48 గంటల్లో పెద్ద దాడి జరగబోతోందని దాదాపు 15 రోజుల క్రితం అమెరికా రష్యాను హెచ్చరించింది. కానీ ఆ సమయంలో దాడి జరగలేదు, కానీ 15 రోజుల తరువాత మాస్కోలో జరిగిన ఈ దాడిని అమెరికా యొక్క ఆ

చనిపోయారు. మాస్కో , దక్షిణ రష్యాలో రెండు వారాల్లో మొత్తం 293 మందిని చంపిన అపార్ట్‌మెంట్ భవనాలపై జరిగిన ఐదు దాడులలో ఈ దాడి ఒకటి. ప్రధానంగా ముస్లింలు అధికంగా ఉన్న ఉత్తర కాకసస్ రిపబ్లిక్ ఆఫ్ చెచ్న్యా నుండి వేర్పాటువాద 'ఉగ్రవాదుల'పై మాస్కో దాడులకు పాల్పడింది. అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చెచ్న్యాలో వేర్పాటువాద తిరుగుబాటును అణిచివేసేందుకు కౌంటర్-ఆపరేషన్ ప్రారంభించడం సముచితమని భావించారు. దీని కోసం అనేక దాడులు కూడా చేశారు.అక్టోబరు 23, 2002న, 21 మంది పురుషులు, 19 మంది మహిళా చెచెన్ తిరుగుబాటుదారుల బృందం ఒక సంగీత కచేరీ సందర్భంగా మాస్కోలోని డుబ్రోవ్కా థియేటర్‌పై దాడి చేసింది. థియేటర్లో 800 మందికి పైగా బందీలుగా ఉన్నారు. భద్రతా దళాలతో వారి ప్రతిష్టంభన రెండు పగళ్లు, మూడు రాత్రులు కొనసాగింది. దాడి చేసిన వారిని నియంత్రించేందుకు భద్రతా బలగాలు థియేటర్‌లోకి గ్యాస్‌ను ప్రయోగించడం ప్రారంభించడంతో అది ముగిసింది. మొత్తం 130 మంది బందీలు చనిపోయారు. గ్యాస్ కారణంగా ఊపిరాడక ఎక్కువ మంది మృతి చెందినట్లు చెబుతున్నారు.జూలై 5, 2003న, మాస్కో సమీపంలోని తుషినో ఎయిర్‌ఫీల్డ్‌లో రాక్ సంగీత కచేరీ సందర్భంగా ఇద్దరు మహిళా ఆత్మాహుతి బాంబర్లు తమను తాము పేల్చేసుకున్నారు. ఈ ఘటనలో 15 మంది మృతి చెందగా, 50 మంది గాయపడ్డారు. ఈ మహిళలను చెచెన్ వేర్పాటువాదులుగా రష్యా గుర్తించింది. రష్యాలోని కొన్ని అగ్రశ్రేణి బ్యాండ్‌లను వినడానికి దాదాపు 20,000 మంది ప్రజలు ఈ కచేరీకి వచ్చారు.ఫిబ్రవరి 6, 2004న, ఒక చెచెన్ బృందం తెల్లవారుజామున నిండిపోయిన మాస్కో మెట్రోలో బాంబును పేల్చింది. 41 మంది మరణించారు. మార్చి 29, 2010న, మాస్కో మెట్రోలో మరో ఇద్దరు మహిళా ఆత్మాహుతి బాంబర్లు తమను తాము పేల్చేసుకున్నారు. ఈ దాడుల్లో 40 మంది చనిపోయారు. దాడి చేసిన వ్యక్తులు ఎఫ్ఎస్‌బి ఇంటెలిజెన్స్ సర్వీసెస్ ప్రధాన కార్యాలయం పక్కన ఉన్న లుబియాంకా స్టేషన్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. దాడి చేసిన ఇద్దరూ డాగేస్తాన్‌లోని అస్థిర నార్త్ కాకసస్ ప్రాంతానికి చెందినవారు.జనవరి 24, 2011 న, మాస్కో డొమోడెడోవో అంతర్జాతీయ విమానాశ్రయం అరైవింగ్ హాలు పై ఆత్మాహుతి బాంబర్ దాడి చేసి 37 మందిని చంపారు. ఈ దాడికి బాధ్యులమని కాకసస్ ఎమిరేట్ గ్రూప్ ప్రకటించింది. కాగా శుక్రవారం రష్యాలో జరిగిన ఉగ్రదాడికి సంబంధించి అనేక సిద్ధాంతాలు వెలువడ్డాయి. ఇందులో మొదటి సిద్ధాంతం ఏమిటంటే.. అమెరికా, నాటో రష్యాపై ఈ దాడి చేశాయి. తద్వారా రష్యా కోపం తెచ్చుకుంటుంది. దీంతో మూడవ ప్రపంచ యుద్ధం ప్రారంభమవుతుంది. దాడి తరువాత మూడవ ప్రపంచ యుద్ధాన్ని ప్రారంభించడానికి ఇది మొదటి మెట్టు



ప్రకటనకు లింక్ చేసి ప్రజలు గుర్తుంచుకుంటున్నారు. ఈ దాడితో మాకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. ఇది హింసాత్మక కాల్పుల ఘటన అని జాన్ కిర్బీ అన్నారు. దాని గురించి పెద్దగా సమాచారం లేదు. మరింత సమాచారాన్ని సేకరించడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. కానీ దాడికి సంబంధించిన చిత్రాలు చాలా భయానకంగా.. చూడటం కష్టంగా ఉన్నాయి. ఈ దాడిలో బాధితులకు మా సానుభూతి ప్రకటిస్తున్నామన్నారు. మాస్కోలోని అమెరికన్లందరికీ భారీ సమావేశాలు, కాన్సర్ట్ లు, షాపింగ్ మాల్‌లను నివారించాలని మా ఎంబసీ నోటీసు జారీ చేసిందని వైట్ హౌస్ ప్రతినిధి తెలిపారు. ఉన్న చోటే బయటకు రాకుండా ఉండాలని సూచించారు. మాస్కోపై 48 గంటల్లో పెద్ద దాడి జరగబోతోందని దాదాపు 15 రోజుల క్రితం అమెరికా రష్యాను హెచ్చరించింది. కానీ ఆ సమయంలో దాడి జరగలేదు, కానీ 15 రోజుల తరువాత మాస్కోలో జరిగిన ఈ దాడిని అమెరికా ఆ ప్రకటనకు లింక్ చేసి ప్రజలు గుర్తుంచుకుంటున్నారు.మాస్కోను టార్గెట్ చేసేందుకు కొన్ని తీవ్రవాద సంస్థలు సిద్ధమవుతున్నాయని అమెరికా పేర్కొంది. అమెరికన్ ఇంటెలిజెన్స్ ఇన్‌పుట్ ప్రకారం.. మాస్కోలో రద్దీగా ఉండే ప్రదేశాలు, పెద్ద కాన్సర్ట్ లపై దాడులు జరగవచ్చు. ఆ సమయంలో రష్యాలో ఉన్న తమ పౌరులు జాగ్రత్తగా ఉండాలని, రద్దీగా ఉండే ప్రదేశాలకు వెళ్లవద్దని అమెరికా సూచించింది. రష్యాలో జరగనున్న అధ్యక్ష ఎన్నికలకు వారం రోజుల ముందు అమెరికా ఈ హెచ్చరిక చేసింది. ఈ దాడిలో 60 మందికి పైగా మరణించారని, 140 మందికి పైగా గాయపడ్డారు. దాదాపు 100 మందిని హాలు నుంచి బయటకు తీసుకొచ్చారు. రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఆర్మీ దుస్తులు ధరించిన ఐదుగురు ముష్కరులు హాలులో కాల్పులు జరిపారు. దాడి చేసినవారు గ్రెనేడ్‌ను కూడా విసిరారు. దీని వల్ల క్రోకస్ సిటీ హాల్ షాపింగ్ సెంటర్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ దాడికి ఇప్పటి వరకు ఏ సంస్థ బాధ్యత వహించలేదు. రష్యా భద్రతా సంస్థలు %జ×ూ%ని అనుమానిస్తున్నాయి. అయితే ఇలాంటి దాడితో రష్యా వణికిపోవడం ఇదే తొలిసారి కాదు. రష్యాలోని మాస్కో గత 25 ఏళ్లలో ఇలాంటి అనేక దాడులను ఎదుర్కొంది. ఇందులో వందలాది మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. జనవరి 13, 1999 తెల్లవారుజామున ఆగ్నేయ మాస్కోలోని ఎనిమిది అంతస్తుల అపార్ట్మెంట్ భవనంలో బాంబు పేలింది. ఇందులో 118 మంది

కావచ్చని స్పష్టంగా సూచిస్తోంది. దీని కారణంగా రష్యా ఆగ్రహం చెందుతుంది. ఆలోచన లేకుండా కొన్ని చర్యలు తీసుకుంటుందనేది దాని అభిప్రాయం కావొచ్చు. ఈ దాడికి సంబంధించిన రెండవ సిద్ధాంతం ప్రకారం, రష్యా యుద్ధంలో ముందుకు సాగడానికి పెద్ద కారణం లభించేలా రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ దాడికి పాల్పడ్డారని చెబుతున్నారు. ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్ మళ్లీ రష్యాకు నాయకత్వం వహించారు. మాస్కో సమీపంలోని కాన్సర్ట్ హాల్‌పై ఉగ్రవాదుల దాడిలో మూడవ సిద్ధాంతం ఉద్భవించింది. ఈ దాడిలో అమెరికన్ డీప్ స్టేట్ హస్తం ఉండవచ్చు. తద్వారా రష్యా, అమెరికా మధ్య యుద్ధం ప్రారంభమవుతుంది. తద్వారా ఆయుధాలు విక్రయించే కంపెనీలు లాభాలు పొందుతాయి. ఈ సిద్ధాంతం ప్రకారం, అమెరికా డీప్ స్టేట్ గణనీయంగా ప్రయోజనం పొందవచ్చు.మాస్కోలో జరిగిన ఈ దాడిని ప్రపంచవ్యాప్తంగా ఖండించారు. ఈ దాడిని సౌదీ అరేబియా తీవ్రంగా ఖండించగా, గల్ఫ్ దేశాల సెక్రటరీ జనరల్ కూడా దాడి బాధితులకు సంతాపం తెలిపారు. ఈ ఉగ్రదాడిపై ఇటలీ ప్రధాని కూడా తీవ్రంగా స్పందించారు. మాస్కోలో అమాయక పౌరుల ఊచకోత సంఘటన ఆమోదయోగ్యం కాదని మెలోని అన్నారు. ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ దాడిని తీవ్రంగా ఖండించారు. మాస్కోలో జరిగిన ఉగ్రదాడిని రష్యా అధ్యక్షుడు పుతిన్ తీవ్రంగా ఖండించారు. కాన్సర్ట్ హాల్‌లో జరిగిన దాడిలో 150 మంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనను ఆయన అనాగరిక ఉగ్రవాద చర్యగా అభివర్ణించారు. మృతులకు సంతాపంగా ఆదివారం దేశమంతా జాతీయ సంతాప దినంగా పాటించాల్సిందిగా ప్రజలకు పుతిన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రదాడిలో పాల్గొన్న వారందరికీ శిక్ష పడుతుందని హెచ్చరించారు. ఇదిలా ఉంటే ఈ దాడికి తామే బాధ్యులమని ఇస్లామిక్ స్టేట్ ఇప్పటికే ప్రకటించింది. ఇక పుతిన్ తన ప్రసంగంలో ప్రాణాలను కాపాడటానికి అవిశ్రాంతంగా పనిచేసిన అంబులెన్స్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ముష్కరుల దాడిలో 150 మంది చనిపోయినట్లుగా రష్యా ప్రకటించింది. ఇక ఈ దాడిలో పాల్గొన్న మొత్తం 11 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వీరిలో నలుగురు దాడిలో ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు వెల్లడించారు. బ్రయాన్స్క్ ప్రాంతంలో కారు ఛేజ్ చేసి వారిని పట్టుకున్నట్లు సమాచారం.

## స్థాయిని దిగజార్చుకుంటున్న రేవంత్

మొదటిపేజీ తరువాయి..

విషయాలు మాట్లాడాలి. అపాయింట్‌మెంట్ అడిగితే ఇవ్వడం లేదు. తక్కువ టైమ్‌లో సీఎం అయింది రేవంత్ రెడ్డి ఒక్కరే. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించింది కూడా ఆయనే అని స్పష్టం చేశారు. కానీ తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాలను చూసి కాంగ్రెస్ కార్యకర్తలు బాధపడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ క్యాడర్‌కు న్యాయం చేయకుండా.. పార్టీలు మారి వస్తున్నవారికి రేవంత్ ప్రాధాన్యత ఇస్తున్నారు. రేవంత్ రెడ్డి ఒక్క సైడ్ వినకుండా రెండు సైడ్స్ వినాలని కోరుతున్నా. పార్టీ కార్యకర్తలలకు అన్యాయనీ చేయకండి. తాను రేవంత్ రెడ్డికి వ్యతిరేకం కాదు ఎవ్వరికి అన్యాయం జరగొద్దనేది తన ఆవేదన అని వీ హనుమంతరావు స్పష్టం చేశారు.

## బిజెపిలో చేరిన ఆరుగురు బహిష్కృత ఎమ్మెల్యేలు

మొదటిపేజీ తరువాయి..

కప్పుకున్నారు. ఆరుగురు రెబల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సుధీర్ శర్మ, రవిఠాకూర్, రాజిందర్ రాణా, ఇందర్ దత్ లఖన్ పాన్, చైతన్య శర్మ, దేవిందర్ కుమార్ భుట్టోలపై ఫిబ్రవరి 29 న అనర్హత వేటు పడింది.




దీంతో ఎన్నికల సంఘం ఆయా నియోజకవర్గాలకు ఉప ఎన్నికలను ప్రకటించింది. ఈ తొమ్మిది మంది ఎమ్మెల్యేల మద్దతు కారణంగా రాష్ట్రంలోని ఏకైక రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో ముఖ్యమంత్రి సుఖ్ విందర్ సింగ్ సుఖూ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఫిబ్రవరి నెలల సంక్షోభంలోపడింది. సుఖూ ధైర్యసాహసాలు ప్రదర్శిస్తున్నటికీ అతని ప్రభుత్వానికి తక్షణ ముప్పు లేనట్టు కనిపించినా.. ఆ స్థానాలకు ఉపఎన్నికల విజయాలతో, మరికొంత మంది అధికార పార్టీ ఎమ్మెల్యేలను లాక్కోవడం ద్వారా సుఖూ సర్కార్ ను దించాలని చూస్తోంది. ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడంతో ఇప్పుడు 62 మంది సభ్యులన్న అసెంబ్లీలో అధికార పార్టీ బలం 39 నుంచి 33 కి పడిపోయింది.అసలు బలం 68.బీజేపీకి 25 మంది సభ్యులున్నారు. బలపరీక్షలో టై అయినప్పుడు మాత్రమే ఓటు వేయగల స్పీకర్ కాంగ్రెస్ కు అనుబంధంగా ఉన్నారు. ముగ్గురు ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు రాజీనామా చేయడంతో అసెంబ్లీ బలం మరింత తగ్గింది.

## విరాళాలు లేకుండా పార్టీలను నడపడం కష్టం

మొదటిపేజీ తరువాయి..

కావడంతో అందరూ వేలు పెట్టి ఆ పార్టీనే చూపిస్తున్నారు. విరాళాలు లేకుండా రాజకీయ పార్టీలను నడపడం కష్టమని సంచలన వ్యాఖ్యలు చేశారు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ. మంచి ఉద్దేశంతో కేంద్రం ఎన్నికల బాండ్ల స్కీమ్‌ను తీసుకొచ్చిందన్నారు. ఆర్థిక వనరులు లేకుండా ఏ పార్టీ మనుగడ సాధించలేదన్నారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని, నిధుల్లేకుండా పార్టీలు ఎన్నికల్లో ఎలా పోరాడుతాయని ప్రశ్నించారు. పారదర్శకత ఉండాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం బాండ్ల పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. లోపాలను సరిదిద్దాలని పార్టీలను న్యాయస్థానం కోరితే బాగుండేదని మనసులోని మాట బయటపెట్టారు. అలాంటి ఆదేశాలొస్తే పార్టీలన్నీ కూర్చుని దీనిపై చర్చించుకోవాలన్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఓ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి గడ్కరీ ఈ అంశంపై మాట్లాడారు. అరుణ్‌జైట్లీ ఆర్థికమంత్రిగా ఉన్నప్పుడు ఈ స్కీమ్ గురించి జరిగిన చర్చల్లో తాను ఉన్నానని గుర్తు చేశారు. కొన్నిదేశాల్లో అయితే రాజకీయ పార్టీలకు ప్రభుత్వాలే నేరుగా నిధులు సమకూరుస్తాయని, మన దగ్గర అలాంటి వ్యవస్థ లేదన్నారు. అందుకే కేంద్రం ఈ స్కీమ్‌ని తీసుకొచ్చిందన్నారు. దీనివెనుక అసలు ఉద్దేశం పార్టీలు నేరుగా నిధులు పొందేందుకేనని వెల్లడించారు. అధికారంలో ఉన్న పార్టీ మారితే సమస్యలు తలెత్తుతాయన్న కారణంతోనే దాతల పేర్లు బయట పెట్టలేదన్నారు. అంతకుముందు ఇదే అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కూడా మాట్లాడారు. బీజేపీ కంటే విపక్షాలకే ఎక్కువ నిధులు వచ్చాయని కౌంటర్ ఎటాక్ ఇచ్చారు. మొత్తం బాండ్ల ద్వారా వచ్చిన నిధుల్లో బీజేపీకి కేవలం ఆరువేల కోట్ల రూపాయలు మాత్రమే వచ్చాయని, మిగతా 14వేల కోట్ల రూపాయలు ఎక్కడకు వెళ్లాయని ప్రశ్నించారు. అవి విపక్షాలకు వెళ్లిన మాట వాస్తవం కాదా అంటూ ఎదురు ప్రశ్నవేశారు. పనిలోపనిగా కాంగ్రెస్‌పైనా విమర్శలు గుప్పించిన విషయం తెల్సిందే. ఎలక్టోరల్ బాండ్ల స్కీమ్‌ని రద్దు చేస్తూ గతనెల సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. న్యాయస్థానం ఆదేశాల ప్రకారం బాండ్ల వివరాలను సీఈసీకి ఎస్‌బీఐ సమర్పించింది. పార్టీలకు నేతలు ఇచ్చిన వివరాలను కేంద్ర ఎన్నికల సంఘం పబ్లిక్ డొమైన్లలో పెట్టింది.

## అరెస్ట్, కస్టడీపై హైకోర్టుకు కేజ్రీవాల్

మొదటిపేజీ తరువాయి..

తొమ్మిది సార్లు సమన్లు జారీచేశారు. 9 సార్లు ఆయన సమన్లను దాటవేశారు. అరెస్ట్ విషయంలో జోక్యం చేసుకోలేమని.. విచారణ నుంచి స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించడంతో గురువారం రాత్రి కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశారు. ఇక శుక్రవారం రౌస్ అవెన్యూ కోర్టు కేజ్రీవాల్‌ను 7 రోజుల ఈడీ కస్టడీకి ఇచ్చింది. తన అరెస్ట్, రిమాండ్ అక్రమం అని కేజ్రీవాల్ పిటిషన్‌లో ఆరోపించారు. తనను వెంటనే విడుదల చేయాలని పిటిషన్‌లో ఆయన కోరారు. ఇక లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్ ముఖ్య కుట్రదారు అని ఈడీ రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. కేజ్రీవాల్ మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవితతో సంప్రదింపులు జరిపారని ఆరోపించింది. ఢిల్లీలో న్యూ లిక్కర్ పాలసీ రూపకల్పనలో ముఖ్యమంత్రి ప్రమేయం ఉందని పేర్కొంది. ఇదిలా ఉంటే లిక్కర్ స్కామ్‌తో తనకేం సంబంధం లేదని అరవింద్ కేజ్రీవాల్ తోసిపుచ్చుతున్నారు. మరీ తాజా పిటిషన్‌పై హైకోర్టు ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి. దిల్లీ పోలీసు అధికారి ఒకరు తనతో దురుసుగా ప్రవర్తించారని ఆమ్‌ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. గతంలో తమనేత మనీశ్ సిసోదియాను బలవంతంగా లాక్కెళ్లింది కూడా ఆయనేనని వెల్లడించారు. రౌజ్ అవెన్యూ కోర్టులో సమర్పించిన అప్లికేషన్‌లో ఈ విషయాన్ని పేర్కొన్నారు. తన భద్రతా వలయంలోని సిబ్బంది నుంచి ఆయన్ను తొలగించాలని కోరారు. అయితే ఈడీ సిబ్బంది తనతో మర్యాదగానే ప్రవర్తించారని వెల్లడించారు. ఈడీ వేసిన రిమాండ్ పిటిషన్ విచారణలో భాగంగా శుక్రవారం కేజ్రీవాల్‌ను రౌజ్‌అవెన్యూ కోర్టుకు తీసుకువచ్చారు. ఆ సమయంలో అసిస్టెంట్ కమిషనర్ ఏకే సింగ్ తనతో దురుసుగా ప్రవర్తించారని సీఎం వెల్లడించారు. గతంలోనూ ఆ అధికారిపై ఇలాంటి ఆరోపణలే వచ్చాయి. అప్పట్లో వాదనల అనంతరం కోర్టు గది నుంచి సిసోదియాను బయటకు తీసుకువస్తుండగా.. మీడియా ఆయన్ను చుట్టుముట్టింది. అప్పుడు సింగ్ విలేకర్ల ఫోన్లను తోసేశారు. 'రౌస్ అవెన్యూ కోర్టులో సిసోదియాతో ఓ పోలీసు దురుసుగా ప్రవర్తించారు. ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలి' అని దిల్లీ మంత్రి అతిషి డిమాండ్ చేశారు. ఆ దృశ్యాలపై కేజ్రీవాల్ (ంసలతినిట ఐ।తీసతిలిజీ) స్పందిస్తూ.. 'మనీశ్‌జీతో ఇలా దురుసుగా ప్రవర్తించే అధికారం పోలీసులకు ఉందా? లేదంటే ఇలా చేయమని పోలీసులను ఎవరైనా ఆదేశిస్తున్నారా?' అంటూ కేంద్రంపై పరోక్షంగా మండిపడిన సంగతి తెలిసిందే. కేజ్రీవాల్ అరెస్టు వేళ.. ఆప్ ఎమ్మెల్యే గులాబ్ సింగ్‌కు చెందిన ప్రాంగణాల్లో ఐటీ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించాయి. దీనిపై దిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ స్పందించారు. ప్రతిపక్ష నేతలందరినీ జైల్లో పెట్టడంలో భాజపా బిజీగా ఉందని ఈ దేశంతో పాటు ప్రపంచంలో ఉన్న ప్రజలందరికీ తెలుసని విమర్శించారు. ఇదిలా ఉంటే.. మద్యం కుంభకోణం కేసులో కేజ్రీవాల్‌ను ప్రత్యేక న్యాయస్థానం ఏడు రోజుల పాటు ఈడీ కస్టడీకి అప్పగించింది. దిల్లీ సీఎం అరెస్టు రాజకీయ కుట్రేనని ప్రతిపక్ష పార్టీలు ధ్వజమెత్తాయి.



# మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్




మంచిర్యాల , మార్చి 23(ప్రజాజ్యోతి) :

పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణ పేరు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఖరారు చేసిన విషయం తెలిసి ందే. మూడు పదుల వయసు ఉన్న యువ నేత వంశీ కృష్ణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో టిక్కెట్ ఇవ్వడం పట్ల పెద్ద సంఖ్యలో యువత ఆనందం వ్యక్తం చేస్తే సొంత పార్టీలోనే మా పరిస్థితి ఏంటంటూ రాజకీయంగా కొందరు జీర్ణించుకోలేక పోతుండటం కావచ్చు ప్రత్యర్థి పార్టీల ప్రధాన అస్త్రంగా కుటుంబ పాలన అనే అంశంపై ఇటీవల ప్రస్తావించడం కనిపిస్తుంది. ఇదే సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ కాకా వెంకటస్వామి నుండి వివేక్ వెంకటస్వామి, గడ్డం వినోద్ ల వరకు రాజకీయ బాధితులుగా చూడాల్సిన అవసరం ఉందని, పెద్దపల్లి పార్లమెంట్ వ్యాప్తంగా దశాబ్ద కాలం కష్టకాలంలో సైతం కాంగ్రెస్ పార్టీని వీడని యువత వ్యాఖ్యలు చేయడం బహిరంగంగా కనిపిస్తోంది. పేదల హక్కుల కోసం వారికి గూడు నీడా కల్పించేందుకు జాతీయ గుడిసెల సంఘం స్థాపించి పేదల కోసం పోరు చేసిన కాకా తుపాకీ గుళ్లకు గుండెను చూపటం, గొడ్డలి వేట్లు కత్తిపో ట్లకు గాయపడి గుడిసెల వెంకటస్వామి గా గుర్తుండి పోయారని అన్నారు. నల్ల నేలలో రాకాసి బొగ్గు గనుల్లో దిన దినం గండంగా మారిన కార్మికుల బ్రతుకుల్లో సింగరేణి వెలుగు సూరీడు వెంకటస్వామి అంటూ గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిన సందర్భంలో కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీని నిలదీసింది, తల్లి వద్ద బిడ్డలు మారం చేసిన మాదిరిగానే రాష్ట్ర ఏర్పాటు కోసం కాంగ్రెస్ పార్టీని వీడి సోనియాగాంధీ అలాగే పలువురు పెద్దలతో చర్చించిన నేతల్లో వివేక్ వెంకటస్వామి, గడ్డం వినోద్ ఇద్దరు నల్ల నేల నాయకులు అంటూ స్పష్టం చేశారు. ఐదున్నర దశాబ్దాల క్రితం ప్రత్యేక రాష్ట్రం కోసం కొట్లాడిన కాకా నుండి రాష్ట్ర ఏర్పాటు కోసం కొట్లాడిన కాకా కుమారుల వరకు రాజకీయ బాధితులు అంటూ వారికి రావాల్సిన గుర్తింపు రాలేదని ఇది నల్ల నేల గుర్తించాలని అన్నారు. ప్రాంతీయేతరుల నుంచి అవమానాలు అవహేళనలు అణచివేతలు ఎదుర్కొన్న కాకా ఆశయం కోసం ఆశయసాధనలో నిలిచిన కుమారుడు వివేక్ విదేశాల్లో స్థిరపడే అవకాశం, వైద్య వృత్తిని వదులుకొని తండ్రికి తగ్గ తనయుడిగా నిలిచారు. ఆధునిక యుగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మానవ మనుగడకు అవసరమైన అవసరాలను దృష్టిలో పెట్టుకొని యువ పారిశ్రామికవేత్తగా ఆకాశమంత ఎత్తుకు ఎదగడం జరిగిందని, ఇదంతా అకస్మాత్తుగా రాత్రికి రాత్రే జరిగిన ప్రక్రియ కాదని, అహర్నిశలు శ్రమించిన వంశీకృష్ణ ఆలోచనలు ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించే విధంగా నిలిచాయని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వెడమ బొజ్జు అత్యంత పిన్న వయసు ఉన్న ఆదివాసీ ఉద్యమ నాయ కుడు సామాన్య యువకుడికి రాజకీయ అవకాశం ఇచ్చి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను రేవంత్ రెడ్డి దత్తత తీసుకున్నారని, తనను నమ్ముకున్న ప్రజల కోసం పరితపించే ప్రజా నాయకుడు వివేక్ రాజకీయ చక్రవ్యూహంలో చిక్కుకున్న తరుణంలో రేవంత్ రెడ్డి అండగా నిలిచారని, వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్ పా ర్టీకి వెయ్యి ఏనుగుల బలం అంటూ వివేక్ కుటుంబానికి ప్రత్యేకమైన చరిత్ర ఉందని, పార్టీ వారి కుటుంబానికి గుర్తింపు ఇస్తుందని అసెంబ్లీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో బలంగా బలగంగా మారుస్తున్న తరుణంలో పార్టీకి కొత్త రక్తం అవసరం అందులో భాగంగానే విద్యావేత్త, సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచంతో పోటీ పడుతున్న పారిశ్రామికవేత్త, మనిషి కోసం మనిషి అంటూ అది మానవత్వం కాదు మనిషి లక్షణం అని చెప్పే వంశీకృష్ణను పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టడం, వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలవడం యువకుల్లో చైతన్యం నింపే నవ శకానికి నాంది పలకడం అంటున్నారు కోల్ బెల్ట్ ప్రజలు.



## భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవ్, ల 93వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ భవన్ లో ఘన నివాళి.

నిర్మల్ మార్చి 23 ( ప్రజాజ్యోతి )



భారత దేశ స్వాతంత్ర్య సమర యోధులు కామ్రేడ్ భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93 వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం భగత్ సింగ్ భవన్ లో, సిపిఐ ( ఎంఎల్ ) మాస్ లైన్ పార్టీ అధ్వర్యంలో భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు కట్ల రాజన్న మాట్లాడుతూ భారత స్వాతంత్రోద్యమంలో బ్రిటిష్ వారిని ఎదురిస్తూ మా దేశానికి స్వాతంత్రం కావాలని, బ్రిటిష్ తెల్లదొరలు మా దేశాన్ని విడిచి వెళ్లాలని తెల్ల దొరలకు వ్యతిరేకంగా నునుగు మీసాల 23 ఏళ్ల ప్రాయంలోనే భగత్ సింగ్ ,రాజ్ గురు , సుకుదేవు, లు తమ విలువైన ప్రాణాలను లెక్కచేయకుండా బ్రిటిష్ వారిపై యుద్ధం చేశారని వారన్నారు. నాటి తెల్ల దొరల పాలనకు వ్యతిరేకంగా భగత్ సింగ్ , రాజు గురు, సుకుదేవు, లు చేసిన వీరోచిత పోరాటాన్ని వారసత్వంగా తీసుకొని నేటి నల్లదొరలు సాగిస్తున్న ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా నేటి యువతరం పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో రాష్ట్రంలో యువతరం ప్రశ్నించకుండా మత్తులో, ఉంచుతున్నారన్నారు. 2019వ సంవత్సరంలో బిజెపి ప్రభుత్వం తమ ఎన్నికల వాగ్దానంలో ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు గడిచి మరోసారి ఎన్నికలకు సంసిద్ధమవుతున్న బిజెపి యువకులను విస్మరించి వారి ఆలోచనలు మొత్తం మతం వైపు మళ్ళించి హిందుత్వ ఎజెండాతో మరొకసారి గద్దెనెక్కాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని ఇలాంటి ఆశలెన్నో పెట్టి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం యువతరాన్ని గంజాయి మద్యం డ్రగ్స్ మత్తులో ముం చేస్తుతున్నారని వారు ధ్వజమెత్తారు. జీవితాన్ని ప్రేమిస్తాం మరణాన్ని ప్రేమిస్తాం మేము మరణించి ఎర్ర పూల వనంలో పూలై పూస్తాం, ఉరికంబాన్ని ఎగతాళి చేస్తాం నిప్పు రవ్వల మీద నిద్రిస్తామని కామ్రేడ్స్ భగత్ సింగ్ , రాజ్ గురు , సుఖ్ దేవ్, ల బాటలో నేటి యువతరం పయనించాలని అలా పయనించినప్పుడే నేటి యువతరం వారికిచ్చే ఘన మైన నివాళి అని వారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేం దర్,కే,లక్ష్మి,గంగామని, కమల,కవిత,చిట్టి,రాజారామ్ శ్రావణ్, రాజు,శ్రీకాంత్,అషన్న తదితరులు పాల్గొన్నారు .

## భారత స్వతంత్ర ఉద్యమ విప్లవ వీరులకు జోహార్లు.



నిర్మల్ మార్చి 23( ప్రజాజ్యోతి )

శనివారం రోజు విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుగుదేవ్ వర్ధంతి ని సీపీఎం నిర్మల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల కార్యాలయం లో జరిపారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ నాయకులు డి. పోశెట్టి మాట్లాడుతూ భరతమాత దాస్యశృంఖలాలను విడిపించడానికిప్రాణాలను సైతం పణంగా ఒడ్డి, ధీరోచితంగా పోరాడిన యోధులు భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు.వీరిని 1931 మార్చి 23న నాటిబ్రిటీష్ ప్రభుత్వం ఉరి తీసింది.ప్రజల్లో విప్లవ స్ఫూర్తిని రగిలించి స్వతంత్ర సంగ్రామాన్ని విజయపంథావైపు నడిపిన అమరవీరులకు నివాళులు అర్పించడం అంటే వారు చూపిన బాటలో నడవడం,ఏ అసమానతలు లేని భారత దేశం ను పునరనిర్మాణం చేయడం,దాని కోసం ఎంతటి త్యాగల కైనా సిద్దాం కావడం చేయాలి ప్రస్తుత స్థితి లో అందుకు అందరు సిద్ధం కావాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో పట్టణ నాయకులు సాయిరెడ్డి,మజీద్ తదితరులు పాల్గొన్నారు .

## నేడు ప్రొఫెసర్ కోదండరాం నిర్మల్ రాక



నిర్మల్ మార్చి 23( ప్రజాజ్యోతి )

ఆదివారము మధ్యాహ్నము 2-30 గంటలకు తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యములో నిర్మల్ లోని పెన్షనర్ల సంఘ భవనములో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలు - ప్రభుత్వ విధానాలు అనే అంశము పై సదస్సు కలదు . ఇట్టి సదస్సునకు ముఖ్య అతిథులుగా ప్రో ఎం కోదండరాము హాజరు కానున్నందున పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధ్యాయులు పెన్షనర్లు రైతులు కార్మికులు ప్రజలు హాజరు కావల్సిందిగా తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి టి పి జెఎసి చైర్మన్ ఆరెపల్లి విజయ్ కుమార్ అందరిని ఆహ్వానిస్తున్నారు . తమ తమ సమస్యలను విన్నవించుకునే అవకాశము ఉంటుంది అని గ్రహించగలరు . ఈ కార్యక్రమములో విశ్రాంత ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు ఎం సి లింగన్న , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాజిద్ అహ్మద్ ఖాన్ విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు . అనంతరము ఇఫ్తార్ విందు ఏర్పాటు కలదని తెలియజేశారు .

## విజయ ఉన్నత పాఠశాలలో హోలీ సంబరాలు



నిర్మల్ మార్చి 23( ప్రజా జ్యోతి )

స్థానిక విజయ ఉన్నత పాఠశాలలో హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సామ మోహన్ రెడ్డి గ మాట్లాడుతూ "హోలీ కున్న చారిత్రక ప్రాముఖ్యతను మరియు దానిని విద్యార్థులు అందరూ అత్యంత జాగ్రత్తతో జరుపుకోవాలని మరియు ప్రకృతి సిద్ధ రంగులతో హోలీని జరుపుకోవాలని సూచించారు."అదేవిధంగా విద్యార్థులు మాట్లాడుతూ "హోలీని పిల్లలందరూ ఆనందో త్సాహాలతో మరియు ఎటువంటి హాని జరగకుండా జరుపుకోవాలని తెలిపారు."ఈ సందర్భంగా విద్యార్థులు హోలీ పద ఆకృతిలో కూర్చుని అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మంచిరాల నాగభూషణం , ఎగ్జిక్యూటివ్ మెంబర్ సీరం విజయలక్ష్మి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ కార్యాలయంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి కార్యక్రమం

### మతోన్మాదులకు వ్యతిరేకంగా పోరాడటమే భగత్ సింగ్ కు ఘనమైన నివాళి

### సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపెల్లి శ్రీనివాస్

రామకృష్ణాపూర్, మార్చి 23, (ప్రజాజ్యోతి):



మతోన్మాదులకు వ్యతిరేకంగా పోరాడటమే భగత్ సింగ్ కు ఘనమైన నివాళి అని సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపెల్లి శ్రీనివాస్ అన్నారు. షాహిద్ సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవుల 93వ వర్ధంతి సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మిట్టపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ఆనాటి ముగ్గురు అమరులు చేసిన త్యాగం ఈ దేశ ప్రజలు మరువలేనిదని అన్నారు. అలాంటి పోరాటమే ఈరోజు దేశంలో ఉన్న పాలక మతోన్మాద బీజేపీ ప్రభుత్వం పైన పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కంటే భయంకరమైన మతో న్మాదాన్ని ఈ దేశంలో ప్రేరేపిస్తూ, దేశంలో మత చిచ్చు రేపుతున్న మతోన్మా దులను వారి ఆలోచన విధానాలను, వారి వల్ల దేశానికి జరిగే నష్టాన్ని ప్రజలందరూ గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌల్, నక్క వెంకటస్వామి వనం సత్యనారాయణ, కదండి సాంబయ్య, సిపిఐ నాయకులు ఎగుడ మొండి, ఈరవేణి రవి, మాదాసు శంకర్, జంగంపల్లి సత్యనారాయణ, శటగోపం కిష్టయ్య, గోవిందుల రమేష్, బోయపోతుల కొమురయ్య, మారపల్లి రవి, కోదాటి లక్ష్మణరావు, తోకల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి



### కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు సుంకేటి అన్వేష్ రెడ్డి

ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి 23 (ప్రజాజ్యోతి )

రైతుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు సుంకటి అన్వేష్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ లోని గాంధీభవన్ లో కిసాన్ కాంగ్రెస్ పార్లమెంట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్వేష్ రెడ్డికి ఇటీవల సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించినందుకు పార్టీ నాయకులతో కలిసి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్వేష్ రెడ్డిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతుందని అన్నారు. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రభుత్వం ద్వా రా అందించే ప్రతి పథకాన్ని రైతులకు అందించేందుకు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమి తులైన తాను ఎల్లప్పుడూ రైతులకు కావలసిన అవసరాలు తీరుస్తూనే వారు ఎదుర్కొంటున్న నాయకులు పాల్గొన్నారు.



# ప్రజాజ్యోతి కథనానికి స్పందన

నేరడిగొండ మార్చి 23 (ప్రజా జ్యోతి):

### డాక్టర్ ఉండడు వైద్యం అందదు రోగులను పట్టించుకోని సిబ్బంది

గర్భిణీ వైద్యానికి ఎమ్మెల్యే చారవాణి ద్వారా కాల్



నేరడిగొండ మార్చ్ 22 (ప్రజాజ్యోతి) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రస్తుతి గర్భిణీ బాలింతలకు అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలోనే ప్రసవాలు జరిగేటట్టు ప్రోత్సహిస్తుంది,ఇది మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తిరకాసుగా నడుస్తుంది, మండల ప్రజల ఆరోగ్య దృష్ట 24 గంటల సేవలు చేయాల్సిన వైద్యులు పట్టపగలే రోగులకు బాలింతలకు వైద్యం అందించడం లేదని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, మారుమూల గ్రామాల నుండి నిత్యం వేలాదిమంది యాభై కిలోమీటర్ల దూరం నుండి గర్భిణి బాలింతలు నిత్యం వస్తూ ఉంటు న్నారు గర్భిణీ బాలింతలు వచ్చే సమయానికి డాక్టరు విధులలో ఉండడు, ఉన్న సిబ్బంది పట్టించు కోరని గర్భిణీ బాలింతలు పేర్కొం టున్నారు, గత ఐదు ఆరు మాసాల నుండి ప్రతి నెల చెకింగ్ కోసం వస్తున్నా ప్రతిసారి డాక్టర్ ఉండడు దిక్కుతోచక ప్రైవేట్ వైద్యాన్ని ఆశ్రయించడం జరుగుతుందని మండల కేంద్రా నికి సుదూర ప్రాంతం తిమ్మాపూర్, పీచరా, నుండి అసలే గర్భిణిని ఎటువంటి బస్సు సౌకర్యం లేని గ్రామాల నుండి వస్తున్నాము, వచ్చిపోయే సమయంలో అనుకోని సంఘటనలు జరుగుతే మా ప్రాణాలకి ముప్పు గా ఉందని వారి బాధను వెలిబుచ్చారు, డాక్టరు ఉండడం లేదని విసిగివేసారి ఈరోజు ఎమ్మెల్యే వద్దకు వచ్చి మా గోడును విన్నవించుకున్నామని జైల గంగామణి, హనుమంతు, పేర్కొన్నారు, ఎమ్మెల్యే డాక్టర్ని చారవాణి ద్వారా సంప్రదించగా డొంక తిరుగుడు సమాధానం ఇచ్చారని పేర్కొన్నారు.



## పనులను పరిశీలించిన డిఆర్డిఓ



మంచిర్యాల , మార్చి 23(ప్రజాజ్యోతి) :

మంచిర్యాల మండలంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులను మంచిర్యాల డిఆర్డిఓ ఎస్. కిషన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శనివారం పులిమడుగు గ్రామ పంచాయితిలో చేపడు తున్న నీటి కుంట పనులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవి ధంగా బొక్కలగుట్ట గ్రామ పంచాయతీలోని నర్సరీని సందర్శించి, మొక్కల పెంపకం తీరును పరిశీలించారు. అర్హులందరికీ ఉపాధి పనులు కల్పిం చాలని, కూలీల సంఖ్య పెంచాలని ఆదేశించారు. పని ప్రదేశంలో తీసుకో వలసిన జాగ్రత్తలు వివరించారు. అధెవిదంగా 18 సంవత్సరం నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు హక్కు లేని వారు సంబదిత గ్రామ బిఎల్ఓ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. అనం తరం ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్. రాజేశ్వర్ ఎంపీడీవో, సదానందం నోడల్ అధికారి, ఎండి. రజియా ఏపీఓ, కే. రఘు (ఈసి), సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, తిరుమల్ గౌడ్ టిఏ, సంబంధిత ఎఫ్ఏ లు పాల్గొన్నారు.

## ఆర్జీయూకేటీలో ఎర్త్ అవర్‌పై అవగాహన



బాసర మార్చి 23 ( ప్రజా జ్యోతి)

వరల్డ్ వైడ్ ఫౌండ్ ఆఫ్ నేచర్ ఆదేశాల మేరకు భారత ప్రభుత్వము మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు ఆర్జీయూకేటీ బాసరలో ఎర్త్ అవర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వెంకటరమణ ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 500 మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి విద్యార్థులకు మరియు అధ్యాపకులకు ఉద్యోగులకు అవగాహన కల్పించేందుకు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. విద్యుత్ను పొదుపు చేయడం ద్వారా భూమండలంలో కాలుష్యాన్ని తగ్గించుకునే క్రమంలో ఎర్త్ అవర్ ను 2024 బృత్తరమైన కార్యక్రమానికి అందరూ శ్రీకారం చుట్టాలని స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి సృజన మరియు కోఆర్డినేటర్ శ్రీ రాకేష్ రెడ్డి పిలుపునిచ్చారు విద్యుత్ని పొదుపుగా వాడితే రాబోయే తరాలకు మంచి భవిష్యత్తు అందించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం



ఆఫీసర్లు డాక్టర్ విజయ్ కుమార్ డాక్టర్ రామారావు డాక్టర్ రమాదేవి డాక్ట ర్ రాములు డాక్టర్ శ్రవణ్ కుమార్, అసోసియేట్ డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డాక్టర్ దత్తు అధ్యాపకులు ప్రకాష్ స్వప్నిల్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో...

# పోషక విలువలపై సామాజిక వేడుకలు



అలంపూర్ (ప్రజాజ్యోతి) మార్చి 23 :

స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ పట్టణంలోని అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో శనివారం వాల్మీకి భవనంలో పోషక విలువల పై సామాజిక వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఐసిడిఎస్ పరిధిలో పోషన్ బి పడాయి బి ప్రోగ్రాంలో భాగంగా అంగన్వాడి కేంద్ర పరిధిలోని లబ్ధిదారులైన గర్భిణీలు, బాలింతలు, కిషోర్ బాలికలు, 7 నెలల చిన్నారులకు,3 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు అక్షరాభ్యాస చేయించడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసన్న, ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ, హెల్త్ సూపర్వైజర్ అక్కమ్మ, ఏఎన్ఎం శ్యామల దేవి, అంగన్వాడీ టీచర్లు లబ్ధిదారులకు పల అంశాలను వివరించారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన ఆహారం, ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు. పోషంబి అనగా గర్భిణీలు పోషక విలువలు కలిగినటువంటి గింజ ధాన్యాలు, ఆకుకూరలు, పప్పు దినుసులు, మాంసకృతులు కలిగినటువంటి ఆహార పదార్థాలు తీసుకావాలని సూచించారు. ఆహారంలో కచ్చితంగా సమపాలలో తీసుకోవాలని,ఎక్కువ పోషక విలువలు కలిగిన తక్కువ ఖర్చుతో కూడినటువంటి ఆకుకూరలు తోటకూర పాలకూర కొత్తిమీర మెంతికూర ఇవి కూడా కూరగాయలతో పాటుగా కచ్చితంగా ఆహారంగా తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో పంపిణీ చేసే అనుబంధ ఆహారము పాలు గుడ్డు అన్నం పప్పు ఆకుకూరలు కూడా ప్రతి ఒక్కరు సెంటర్ నందు తీసుకోవాలని తెలియజేశారు. ఏడు నెలలు నిండిన చిన్నారులకు తల్లిపాలతో పాటుగా అనుబంధ ఆహారము ఇంట్లో వండుకునేటువంటి ఆహారంలో మెత్తగా ఉడికించి పిల్లలకు ఆహారంగా తినిపించాలన్నారు.అంగన్వాడి కేంద్రంలో ఇచ్చే బాలామృతం కూడా పిల్లలకు ఉడికించి జావలాగా చేసి రోజు ఉదయం సాయంకాలము తినిపించాలని తెలియజేయడం జరిగింది.మూడు సంవత్సరములు నిండిన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. మూడు సంవత్సరం నిండిన తర్వాత చిన్నారులను అంగన్వాడి కేంద్రమునకు పంపించమని తెలిపారు. అక్కడి నుంచే విద్యభ్యాసం కూడా ప్రారంభమవుతుంది కనుక ప్రతి మూడు సంవత్సరంలో చిన్నారులను అంగన్వాడి కేంద్రానికి పంపించాలని తెలియజేశారు. ఆటపాటలతో పిల్లలకు నేర్పిస్తామని అంగన్వాడీ టీచర్లు తెలియజేయడం జరిగినది. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## గ్రామ స్థాయిలో ఉన్న స్త్రీ పురుష కూలీలను ఉపాధి పనుల్లో ఉత్సాహంగా పాల్గొనేటట్లు చేయాలి

-మాట్లాడుతున్న ఏపీవో విజయశంకర్



మానవపాడు,(ప్రజా జ్యోతి) మార్చి 23.

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేయుచున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు మరియు పేదరిక నిర్మూలన సంస్థ ఐకెపి నందు గ్రామ స్థాయిలో విధులు నిర్వర్తిస్తున్న వివోఏలకు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆదేశాల ప్రకారం.. సమీక్ష సమావేశం ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి నిర్దేశంలో ఏపీవో విజయశంకర్ మరియు ఐకెపి ఎపిఎం భీమన్న ఉమ్మడిగా నిర్వహించారు, ఇందులో గ్రామస్థాయిలో ఉన్న మహిళా సంఘాలను మరియు గ్రామంలో ఉన్న స్త్రీ పురుష కూలీలను ఉపాధి హామీ పనులలో మరింత ఉత్సాహంగా పాల్గొనేటట్లు చేస్తూ వారి యొక్క నిర్దేశిత వంద రోజులను రాబోయే రెండు నెలల కాలంలో పూర్తయ్యేటట్లు మరియు మండలంలో వీలైనంత ఎక్కువ కూలీ కుటుంబాలు వంద రోజులను పూర్తి చేస్తూ ఉన్నతి అనే నైపుణ్య శిక్షణ కార్యక్రమంలో అర్హతను సాధించేటట్లుగా గ్రామాలలో చైతన్యం తీసుకురావాల్సిందిగా సంబంధిత గ్రామ సిబ్బందికి సూచించడం అయినది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, మరియు ఐకెపి సీసీలు పాల్గొన్నారు.

## నల్లకుంట శివాలయం పునర్నిర్మాణంలో భాగంగా

# రాతి స్తంభాల ప్రతిష్టాపన



గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 23 :

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం నందు గద్వాల పట్టణంలో నల్లకుంట శివాలయం పునర్నిర్మాణం భాగంగా శనివారం దాతల సమక్షంలో రాతి స్తంభాలను సాంప్రదాయ ప్రకారంగా పూజలు చేసి,రాత్రి స్తంభాలను స్థాపించడం జరిగినది.ఈ కార్యక్రమంలో సమక్షంలో పూజ,పునస్కారాలు చేయడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో స్తంభాల దాతలు ఈ పూజా కార్యక్రమంలో వారి చేతుల మీదుగా సాంప్రదాయ ప్రకారంగా పూజలు చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాతి స్తంభాల దాతలు కొండా సుధారాణి, మాచర్ల సురేందర్ రెడ్డి దంపతులు,ఆలూరు ప్రకాష్ గౌడ్ దంపతులు,పూజారి కృష్ణ దంపతులు, సోనీ వెంకటేష్ దంపతులు, వీరు రాతి స్తంభాల కొరకు చందా రాసిన దాతలు వీరి సమక్షంలో పూజలు చేయించడం జరిగినది.ఇట్టి కార్యక్రమం స్తంభాలు చందా రాసిన దాతలకు అందరికీ ఆహ్వానించడం జరిగినది. పూజ కార్యక్రమం చేసిన ఈ యొక్క కార్యక్రమంలో శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున దేవాలయం ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగినది.ఆలయ కమిటీ చైర్మన్ పులిపాటి వెంకటేష్ (మాజీ





కౌన్సిలర్),ప్రధాన కార్యదర్శి బొట్టు సుధాకర్, కోశాధికారి శాస నూరు నాగరాజు,ఉపాధ్యక్షులు వెంకట్ రాములు , గుమ్మడం గోపాలు, పరమాల రామ్ రెడ్డి, నల్లారెడ్డి, అర్జున్ రావు, జగదీష్, టి ఎన్ ఆర్ నాగేందర్, సోనీ వెంకటేష్ ,అల్లంపల్లి వెంకటేష్, కటిక బాలాజీ, కురువ భాస్కర్, వాల్మీకి రాజు, ప్రభాకర్ శెట్టి, గట్టు శేఖర్, మేదరి శ్రీనివా సులు, శ్రీనివాస కాలనీ నల్లకుంట లింగమ్మాయి కాలనీ తదితరుల కాలని నుంచి మహిళలు భక్తులు పాల్గొని ఆ శివుని ఆశీస్సులు పొంది ఆ భగవంతుని తీర్థప్రసాదాలు తీసుకొని భగవంతుని కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమము ఆలయ పూజారి సంజు శర్మ సాంప్రదాయ ప్రకారంగా నిర్వహించడం జరిగినది.ఈ ఆలయ పున ర్మానం కొరకు భాగస్తులు కావల సిన భక్తులు ఆలయ కమిటీని సంప్రదించితే మీ ఇంటికి వచ్చి చందాలు స్వీకరిస్తాం. ఈ ఆలయము నిర్మాణా నికి మీ వంతు సహకా రాలు అందించి ఆ భగవంతుని ఆశీస్సులు మీ కుటుంబ సభ్యులకు ఎల్ల వేళలా ఉండాలని ఆలయ కమిటీ కోరుతున్నారు.

## ఏపీ పీసీసీ చీఫ్ వైయస్ షర్మిలను మర్యాదపూర్వకంగా కలిసిన మహమ్మద్ సిరాజ్



మానవపాడు, (ప్రజాజ్యోతి) మార్చి 23.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీ వైయస్ షర్మిల ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసిన జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి కార్యదర్శి మహమ్మద్ సిరాజ్. ఈ సందర్భంగా శాలువా తో ఘనంగా సత్కరించడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా సిరాజ్ మాట్లాడుతూ.. ఏపీ పీసీసీ చీఫ్ గా ఎన్నికైన సందర్భంగా తొలిసారి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అని తెలిపారు.. సిరాజ్ వెంట తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం మోదీ పాలమూరు కోసం అరుణమ్మ

### మార్నింగ్ వాక్ విత్ క్యాంపెయిన్ టాక్‌లో డీకే అరుణ



మహబూబ్ నగర్ మార్చి 23 ( ప్రజాజ్యోతి బ్యూరో )

బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి డికే అరుణమ్మ ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. ప్రత్యర్థులకు అంతు చిక్కని రీతిలో థింక్ డిఫరెంట్ అంటున్నారు. తాజాగా శనివారం మహబూబ్ నగర్ ఎం.వి.ఎస్ కాలేజీ మైదానంలో స్థానికులు, బిజెపి నాయకులూ కార్యకర్తలతో కలిసి మార్నింగ్ వాక్ చేసారు. ఈ సందర్భంగా పాలమూరులో అరుణమ్మకు ఎందుకు ఓటు వేయాలో వివరిస్తూ కరపత్రాలు పంపిణి చేసి ఓట్లను అభ్యర్థించారు. పాలమూరుకు తానూ ఎం చేసానో ప్రజలు అలోచించి ఆదరించాలని కొరారు. పాలమూరు అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, ఆనాడు మామ సత్యారెడ్డి ఈ ఎంవిఎస్ కాలేజీ మైదానం నిర్మించారన్నారు. పాలమూరులో వాకర్స్, యోగా సాధనకోసం ఓ షెడ్డు కావాలని కోరారు. అందుకు స్పందిస్తూ తప్పకుం డా నిర్మిచి ఇస్తాను అని మాట ఇచ్చారు.

# బిసి ద్రోహి డీకే అరుణ

- దొచుకున్నది దాచుకున్నది కక్కిస్తా
- అరుణకు ఓటు వేస్తే భూత్పూర్ మహబూబ్ నగర్ రోడ్డులా అవుతుంది

చల్లా వంశీ చంద్ రెడ్డి

మహబూబ్ నగర్ మార్చి 23 (ప్రజాజ్యోతి బ్యూరో )



బీసీల ద్రోహి డీకే అరుణ అని అరుణమ్మకు ఓటు వేస్తే భూత్పూరు మహబూబ్ నగర్ రోడ్డులా పాలమూరు ప్రజల భవిష్యత్తు ఉంటుందని పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా పార్టీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ ఉద్దేశంతో ప్రెస్ మీట్ పెట్టింది కాదని పాలమూరు ప్రజల భవిష్యత్ కోసం పెట్టిన ప్రెస్ మీట్ అని అన్నారు. కుటుంబ లాభం..స్వప్రయో జనం కోసమే పదవికాంక్షతో ఎంపీ అభ్యర్థి గా అరుణ పోటిచేస్తుందని, విలువలు లేని రాజకీ యాలతో ప్రజల మధ్య తిరుగుతూ ప్రజల జీవితా లతో చెలగాటం ఆడుతున్నారన్నారు. ప్రజల భవిష్యత్ కోసం కృషి చేస్తున్న... తనపై లేనిపోని ఆరోపణలు చెస్తే ఊరుకునేది లేదన్నారు. మాజీ మంత్రి డీకే అరుణ అన్న రెండూ అంశాల మీద స్పందిస్తూ వాటి వెనుక వున్న కుట్రను బట్టబయలు చేస్తానన్నారు. రాజకీయాలలో వ్యక్తి గత విమర్శలు... చేయవద్దని విలువలు కలిగిన సంస్కారం వున్న వ్యక్తిత్వం నాది అని అన్నారు. సోయి వుండి మాట్లాడుతుందా లేక మాట్లాడుతుందో తెలియదు కానీ నన్ను ఎమ్మెల్యే చేసింది తానే అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మెడకాయ మీద తలకాయ వుండే ఈ మాటలు మాట్లాడుతుందా అని ప్రశ్నించారు. డీకే అరుణ కు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇప్పించింది తానే అన్నారు. మొన్న అసెంబ్లి ఎన్నికల్లో గద్వాల్ ఎమ్మెల్యే అభ్యర్థికి 7000 ఓట్లు కుడా రాలేదని అల్లుడు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కొసం బిజేపి పార్టీ కి ద్రోహం చేసిందన్నారు.మక్తల్ బిజేపి అభ్యర్థి కి కాకుండా టీఆర్ఎస్.. వెన్నుపోటు పొడిచారు.. పార్టికి ద్రోహం చేశారు.2014 టికెట్ ఇస్తే కుట్ర పన్ని నన్ను ఓడిపోవడానికి కుట్ర పన్ని అయినా గెలిచినా.. పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే అన్ని విషయాలు బహిర్గతం చేస్తానని 2006 నుంచి తాను ఏఐసీసీ మెంబర్ అని తానూ సిఫరస్ చేస్తేనే అరుణకు టికెట్ వచ్చింద న్నారు. నేనూ లోకల్ అని గతంలో పానగల్ జెడ్పీటీసీగా పోటీ చేసిన నువ్వు లొకల్ ఎట్లా అయినవన్నారు. కల్వకుర్తి నియోజక వర్గంలోని షేరి అప్పారెడ్డి పల్లి తన స్వంత ఊరని, నరేంద్ర మోడి వారణాసి లో లోకాల నాన్ లోకాలా ? ఈటెల రాజేందర్ మల్కాజ్ గిరిలో లోకలా అరుణ సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్ సీజే బెనర్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలి



అలంపూర్ (ప్రజాజ్యోతి) మార్చి 23:

స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు తెలిపారు.భగత్ సింగ్ 93 వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం అలంపూర్ పట్టణంలోని కెవిఎస్ కార్యాలయంలో డివైఎఫ్ఐ,కెవిపిఎస్,ప్రజా నాట్యమండలి సంఘాల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా నాయకులు బంగారు రఫీ,బి.నరసింహ,కెవిపిఎస్ మండల కార్యదర్శి కె.నాగరాజు ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆశన్న పాల్గొని మాట్లాడారు. భగత్ సింగ్ జీవితం నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలనీ వారు సూచించారు.1931 మార్చి 23 న భగత్ సింగ్, సుక్ దేవ్,రాజ్ గురు లను అప్పటి బ్రిటిష్ పాలకులు ఉరి తీశారని, యువకిశోరాలు దేశం కోసం ప్రాణాలు అర్పించారనీ అన్నారు.1922 వ సంవత్సరం ఫిబ్రవరి నెలలో జరిగిన ఘటనను ఆసరా చేసుకొని గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమం వెనక్కి తీసుకోవడంతో ఆనాడు యువనాయకత్వం అసంతృప్తి చెంది నూతన మార్గం కోసం అన్వేషించడం జరిగిందని, అసందర్భంగా భగత్ సింగ్,చంద్ర శేఖర్ ఆజాద్, బటుకేశ్వర్ దత్ లాంటి నూతన జాతీయ విప్లవకారులు ఉద్భవించారని గుర్తు చేశారు. జలియన్ వాలబాగ్ ఘటనతో భగత్ సింగ్ తన 12వ ఏటనే ఆ స్థలాన్ని సందర్శించి స్పూర్తి పొందారని,తన 14వ ఏటా స్కూల్ బహిష్కరణ బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేశారని అన్నారు.హిందూస్తాన్ రిపబ్లిక్ అర్మీలో సభ్యుడుగా చేరడంతో 1925 లో మొదటి సారి అరెస్ట్ వారెంట్ జారీ చేశారనీ అన్నారు.1928 సంవత్సరంలో బ్రిటిష్ ప్రభుత్వం కమ్యూనిస్టులను,కార్మిక ఉద్యమాలను అణచి వేయడానికి,ప్రజా భద్రత బిల్లు,పారిశ్రామిక బిల్లు ఇవి రెండు విప్లవ పోరాటాలను అణచివేసేవే అని వీటి ద్వారా ప్రజలకు రైతులకు అన్యాయం జరుగుతుందని భగత్ సింగ్, బటు కేశ్వర్ ఏప్రిల్ 8న బ్రిటిష్ పార్లమెంటుపై పొగబాంబు వేశారని తెలిపారు. అయినా అక్కడి నుండి తప్పించుకొ కుండా నినాదాలు చేశారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో అజయ్,ఎన్.శ్రీనివాసులు,మహేష్, పర్వా, ఆనందు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

### అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్

వనపర్తి ప్రతినిధి,మార్చి 23(ప్రజా జ్యోతి):




వేసవి నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ ఆదేశిం చారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాల యంలోని కాన్ఫరెన్సు హాల్లో గ్రామ పంచాయతీల్లో తాగు నీటి సమస్యల పరిష్కారం సహా ఇతర అంశాలపై జడ్పీ సీఈవో యాదయ్యతో కలిసి డీఆర్డీవో,డీపీవో శాఖలతో వెబెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లో తాగు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గ్రామాల్లో చేతి పంపులు, బోరు బావులకు సంబంధించి ఏవైనా మరమ్మత్తులు చేసే ది ఉంటే ఈ నెల 31వ తేదీలోగా వెంటనే పూర్తి చేయా లని ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశిం చారు.ప్రజలు తాగు నీటి సమస్యల కోసం సంప్రదిం చేందుకు పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేకాధికారి, ఎంపీడీవో, ఎంపీవో, ఆర్ డబ్ల్యూఎస్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫోన్ నంబర్లు ప్రతి గ్రామపంచాయతీ భవనం ముందు అంటించాలని ఆదేశించారు. అదేవి ధంగా జిల్లాలోని పలు మండలాల్లో లేబర్ టర్నౌట్(కూలీల హాజరు) తక్కువగా ఉందని, దాన్ని మెరుగు పరిచే దిశగా సిబ్బంది పని చేయాలని చెప్పారు. ఏపీవో లు ఇతర సిబ్బందితో కలిసి క్షేత్ర స్థాయిలో సందర్శించి లేబర్ టర్నౌట్ పెంచేవిధంగా పని చేయాలని చెప్పారు. వేసవి నేపథ్యంలో ప్రతి రోజు ఉదయం 7:30 గంటల కల్లా కూలీలు పనికి వచ్చి 11:30 గంటల కల్లా ముగిం చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పని ప్రదేశంలో కూలీలకు కనీస సౌకర్యాలు తాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో యాదయ్య, అదనపు డీఆర్డీవో నాగేంద్ర,డీపీవో రమణ మూర్తి, డిప్యూటీ సీఈవో రామమహేశ్వర్, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## భగత్ సింగ్ వర్ధంతిని ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలి

* భగత్ సింగ్ కు భారతరత్న ఇవ్వాలి
* ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, మార్చి 23:** స్వతంత్ర పోరాట యోధుడు భగత్ సింగ్ వర్ధంతి, జయంతి లను ఈ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని ఏఐ ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ అన్నారు.శనివారంజయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్ లో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జయశంకర్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసఫ్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారిని ఎదిరించి వేరమరణం పొందిన గొప్ప దేశ బక్తుడని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే భగత్ సింగ్ కు భారతరత్న అవార్డు ఇవ్వాలనికోరారు. అదే విధంగా తెలంగాణ ప్రభుత్వం భగత్ సింగ్ విగ్రహాన్ని ట్యాంక్ బండి పై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. భగత్ సింగ్ జీవిత చరిత్ర ను పాఠ్యాంశాలలో చేర్చాలని, భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ (బిఎన్ఈజీఏ) ఏర్పాటు చేయాలని వివరించారు. భగత్ సింగ్ జీవిత ఆశయాలనునేటి తరాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడుతామని నూతన విద్యా విధానం 2020 ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆరబోయిన వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సముద్రాల శ్యామ్, క్రాంతి, బల్లెం రాజకుమార్, గోలి లావణ్య, ఐతవత్తుల చందన, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## ఖిలాషాపూర్ గ్రామంలో అగ్ని ప్రమాదం



**రఘునాథపల్లి, మార్చి 23 (ప్రజాజ్యోతి):** రఘునాథపల్లి మండలం ఖిలాషాపురం గ్రామంలో అగ్నిప్రమాదం. గ్రామానికి చెందిన బండి శంకర్ ( మంగళి శంకర్)- పద్మ దంపతులు కిరాయికి ఉంటున్న ఇల్లు ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్తో చెలరేగిన మంటలు. ఇంట్లో ఉన్న సామాగ్రి పూర్తిగా దగ్ధం. సుమారు 80 వేల వరకు ఆస్తి నష్టం వాటినిలినట్లు తెలిపిన బాధితుడు. ఇంట్లో నీ నిత్యవసర సరుకులు కూడా అగ్నికి ఆహుతి కావడంతో, తాను నిరుపేద కుటుంబానికి చెందిన వాడినని తనను ప్రభుత్వం ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితుడు.

## వంగాల నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు



**శాయంపేట మార్చి 23 ప్రజా జ్యోతి :** శనివారం మాజీ జెడ్పిటిసి వంగాల నారాయణరెడ్డి జన్మదిన వేడుకలను తన అభిమానులు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్నటువంటి రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ గౌస్ డాక్టర్స్ సాయి కృష్ణ, వెంకటేశ్వర వర్మ, తాహేర్, ఏఎన్ ఎంలు హేమలత, శ్రావణి, నిర్మల,రజిని, అభిమానులు గిద్దమారి శ్రీనివాస్ తరాల తిరుపతి మోటే మనోహర్ రావు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లపై చర్యలు తీసుకోవాలి

* ఏబిఎస్ఎఫ్, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతి పత్రం




**శాయంపేట మార్చి 23 ప్రజా జ్యోతి:** రేషన్ డీలర్ల పై చర్యలు తీసుకోవాలని ఏబిఎస్ఎఫ్ డివైఎఫ్ఐ నాయకులు శనివారం ఎమ్మార్వో కి వినతి పత్రం అందించారు.అనంతరం సంఘాల జిల్లా అధ్యక్షులు నాగుల పవన్ కళ్యాణ్, మంద సురేష్ మాట్లాడుతూ రేషన్ షాపుల్లో ఉన్నటువంటి తూకం లో అవకతవకలు జరుగుతున్నాయని దాదాపుగా ఒక్కక్కరి రేషన్ పైన మూడు కిలోల వరకు మోసం చేస్తూ పేద ప్రజల పొట్టకొడుతూ సొమ్ము చేస్కుంటున్న రేషన్ డీలర్ల పైన చర్యలు తీస్కొని ప్రజలకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు.ఎమ్మార్వో స్పందించి తూకాలను తనిఖీ చేపిస్తామని హామీ ఇచ్చారని తెలియజేసారు. ఈ కార్యక్రమం జిల్లా నాయకులు రాజశేఖర్, మనోజ్ పాల్గొన్నారు.

# ప్రజాపాలన పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలి

* గ్రామ పంచాయతీ పరిధిలో తాగునీరు సమస్య లేకుండా పక్కా ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
* జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**లింగాల గణపురం, మార్చి 23 (ప్రజాజ్యోతి):** ప్రజాపాలనలో పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలని, గ్రామ పంచాయతీ పరిధిలో తాగునీరు సమస్య లేకుండా పక్కా ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. మండలంలోని తదాహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ శనివారం సందర్శించి పరిశీలించారు. సంబంధించిన దస్త్రాలను తనిఖీ చేసి, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిబ్బందికి తగు సూచనలు చేశారు. అలాగే రికార్డు రూంను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఫార్మ్-6 ఓటర్ల దరఖాస్తుల స్వీకరణ గురించి ఆరా తీశారు, డూప్లికేట్, మరణించిన, డబుల్ ఓటర్లను గుర్తించి తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. అలాగే రికార్డులను డిజిటైజ్ చేసే విధానాన్ని పరిశీలించారు.అనంతరం ఎంపిడిఓ కార్యాలయాన్ని సందర్శించి, ప్రజాపాలన దరఖాస్తుల సవరణ, ఎన్ని దరఖాస్తులు ఆధార్ తో అనుసంధానం చేశారని, సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈజీఎస్ పని భృతి గురించి ఆరా తీసి, పెండింగ్ పనులన్నీ గడువు లోగా పూర్తవ్వాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే గ్రామాల్లో తాగునీరు సమస్య లేకుండా పక్కా ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవికాలం దృష్ట్యా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, నిరంతరం తాగునీరును అందించాలన్నారు. గ్రామాల్లో ఉన్న చేతి పంపులు, బోర్లు, మంచినీటి బావులు, తదితర వాటర్ సప్లై వనరుల మరమ్మతులు వెంటనే చేపట్టాలని ఆయన ఆదేశించారు, గ్రామ పంచాయతీ పరిధిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈజీఎస్, శానిటేషన్ పనులపై యాక్షన్ ప్లాన్ లను త్వరగా రూపొందించాలని పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీపై ఆరా తీశారు. అదే విధంగా విద్యార్థుల స్కూల్ యూనిఫాం కుట్టే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.ఈ తనిఖీలో మండల తహసీల్దార్ వినయ లత, ఎంపిడిఓ జి.జలెందర్ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని జైలుగా మార్చిన మోడీ ప్రభుత్వం




**తొర్రూరు, మార్చి 23 ( ప్రజా జ్యోతి ):** దేశం లో కనీస ప్రజాస్వామ్యాన్ని కూడ అమలు కాకుండా భారత దేశాన్ని జైలుగా మార్చిన మోడీ సర్కార్ ప్రభుత్వ విధానాలపై విద్యార్థి యువకులు భగత్ సింగ్ స్ఫూర్తితో సమరశీల పోరాటాలు చేయాలని పివైఎల్,పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శులు ఇరుగు అనిల్, భూక్యా సంతోష్ పిలుపునిచ్చారు. షాహిద్ భగత్ సింగ్ రాజగురు సుఖదేవుల 93వ వర్ధంతి సందర్భంగా శనివారం తొర్రూరులోని గాంధీ విగ్రహం వద్ద వీరుల చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని,అది ఇచ్చిన కనీస ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న మోడీ సర్కార్ హిట్లర్ వారసుడిగా నిరూపించుకుంటున్నాడని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులను ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులు మంత్రులను అధికారులను అన్యాయంగా జైల్లో పెడుతున్నారని అన్నారు. బిజెపి అనుసరిస్తున్న విద్యార్థి యువజన ప్రజా వ్యతిరేకంగాలను ప్రజలు గ్రహిస్తుంటే పడ్డదారులలో దేశాన్ని జైలుగా మారుస్తున్నారని అన్నారు.సంవత్సరానికి రెండు కోట్ల ఉపయోగాలు ఇస్తానన్న మోడీ సర్కార్ గత పది సంవత్సరాల లో 10 కోట్ల ఉద్యోగాలు ఎవరికి కల్పించారో శ్వేతపత్రం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. 23 సంవత్సరాల పసిప్రాయంలోనే ఆంగ్లేయ వలస పాలన పై ప్రజాయుద్ధాన్ని ప్రారంభించిన ఆయన,అనుచరులను 93 సంవత్సరాల క్రితం లాహోర్ సెంటర్ జైల్లో గాంధీ అనుమతితో ఉరి తీయబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. భగత్ సింగ్ నాడు చేసిన రచనలు నేటి మన దేశ నిర్దిష్ట పరిస్థితులకు అద్దం పడుతున్నాయని తెలిపారు. తెల్ల బద్మాష్ ల నే కాదు, నల్ల భాద్మాస్ ల పాలన కూడా సహించని ప్రకటించిన భగత్ సింగ్ అడుగుజాడలలో నేటి యువకులు విద్యార్థులు ప్రజలు నడవాల్సిన సమయం వచ్చిందన్నారు. స్వతంత్రంగా ఉన్న విద్యా విధానాన్ని తమ హిందుత్వ అనుకూల విధానాలతో 2020 నూతన జాతీయ విద్యా విధానాన్ని రూపొందించారని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో మోడీ సర్కార్ తగిన గుణపాఠం చెప్పాలని విద్యార్థి యువకులకు పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమం అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం తొర్రూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి సెగ్గెం యాకయ్య, వీరన్న , వెంకట్ ప్రశాంత్ ,రాము ,హరీష్ , సత్యం , బాలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తాగునీటి కొరతను నివారించాలి

-సిపిఐ (ఎం) మండల కార్యదర్శి దుండి వీరన్న



**మరిపెడ, మార్చి23(ప్రజా జ్యోతి)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో తాగునీటి కొరత ఏర్పడుతుందని అధికారులు స్పందించి వెంటనే తాగునీటి కొరతను నివారించాలని సిపిఎం మరిపెడ మండల కార్యదర్శి దుండి వీరన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన వి లేకరులతో మాట్లాడుతూ మరిపెడ మండలంలో 44 గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీ పరిధిలో 15 వార్డులు ఉన్నాయని తెలిపారు.125 హెబిటేషన్ పరిధిలో 133 ఓహెచ్ఎస్ఆర్ ఉన్నట్లు తెలిపారు.ఈ పరిధిలో గత కొం తకాలంగా మిషన్ భగీరథ నుండి తాగునీరు సక్రమంగా అందడం లేదని పలు గ్రామాల నుండి ఫిర్యాదులు వస్తు న్నట్లు ఆయన తెలిపారు. అంతేగాక గిరిజన తండాలలో తాగునీటి కొరత ఏర్పడి వ్యవసాయ బావులు నుండి తెచ్చు కుందామన్న బావులు అడుగంటి పోతున్నట్లు ఆయన గు ర్తు చేశారు. ఆకేరు మున్నేరు పాలేరు వాగులు అడుగంటి పోవడంతో భూగర్భ జలాలు జలాశయాలు అందుబాటు లో లేకుండా పోయినట్లు తెలిపారు. మిషన్ భగీరథ నుండి రావాల్సిన త్రాగునీరు పాలేరు రిజర్వాయర్ నీటి కొరత ఉండడంతో మిషన్ భగీరథ సరఫరా అవుతున్న త్రాగునీరు మారుమూల ప్రాంతాలకు అందడం లేదన్నారు. తాగునీటి కొరత ఉన్న ప్రాంతంలో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రజల దాహార్తిని తీర్చాలని కోరారు.

# మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**మరిపెడ,మార్చి 23(ప్రజా జ్యోతి ):** 22-3-2024 న వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అర్థశాస్త్రం విభాగంలో నిర్వహించిన క్విజ్ పోటీలలో మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభను కనపరిచి తృతీయ బహుమతి నీ కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా మరిపెడ కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ కవిత ప్రసంగిస్తూ విద్యార్థుల లోని సృజనాత్మక శక్తిని వెలికితీయటంలో, అలాగే గ్రామీణ ప్రాంత విద్యార్థులలో కూడా ప్రతిభా పాటవాలు ఉంటాయని ఈ క్విజ్ పోటీలలో పాల్గొనటం వల్ల తెలిసిందని ఒక ప్రకటనలో కొనియాడారు అలాగే భవిష్యత్తులో మన కళాశాల విద్యార్థులు మరిన్ని పోటీలలో పాల్గొని మన కళాశాలకు జిల్లా, రాష్ట్రస్థాయి లో గొప్ప పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆశిస్తూ అభినందిస్తున్నాను.

అలాగే ఈ క్విజ్ పోటీలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు గ్రీష్మిక మైనా ప్రత్యూష మరియు అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ పవన్ కుమార్ ను ప్రత్యేకంగా ప్రిన్సిపాల్ అభినందించటం జరిగింది, ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ ఏజే రామారావు మరియు అధ్యాపక బృందం నాన్ టీచింగ్ స్టాఫ్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత



**చిట్యాల మార్చి 23 ( ప్రజా జ్యోతి )** మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన బొంకూరి ఐలయ్య ఇటీవల మృతి చెందగా సోమవారం సత్తన్న సైన్యం చల్లగరిగ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ 5016 ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తన్న సైన్యం చల్లగరగ కమిటీ సభ్యులు అల్లె నాగరాజు, నంబల రంజిత్, దూదిపాల వాసు దేవ రెడ్డి, దూదిపాల లక్ష్మణ్ రెడ్డి ,సిరిపెల్లి నరేష్, మామిడి అనిల్, మేకల రమేష్, సంఘ రమేష్, గువ్వ శ్రీకాంత్, దూడపాక శ్రీనివాస్, దూదిపాల మహేందర్ రెడ్డి, విక్రమ్ సింగ్, కట్ల మహేష్, బాలగోని నాగార్జున, గొల్లపెల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల ప్రాముఖ్యత పోషకాహారం పూర్వ ప్రాథమిక విద్య అవగాహన

* సెక్టార్ సూపర్వైజర్ సరస్వతి



**రఘునాథపల్లి, మార్చి 23 (ప్రజాజ్యోతి)** గ్రామపంచాయతీలో పరిధిలో గల పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెక్టార్ సూపర్వైజర్సర స్వతి హాజరై మిల్లెట్స్ గురించి మరియు అదనపు ఆహారం తల్లి పాల ప్రాముఖ్యత పోషకాహారం పూర్వ ప్రాథమిక విద్య గురించి మరియు తల్లులకు వివరించారు పోషకాహార ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించారు పోషకాహారం తీసుకోవడం వల్లనే లభిస్తుందని తెలియజేశారు కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ డి. కవిత మరియు ఏఎన్ఎం ధనలక్ష్మి, అంగన్వాడి టీచర్స్ శ్రీలత, కవిత, రేణుక, రాజమణి ఆశాలు తల్లులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**చిట్యాల మార్చి 23 ( ప్రజా జ్యోతి )** మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్ ను పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి శ్రావణ్ కుమార్ తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ యాకయ్య, కానిస్టేబుల్స్ మండలంలోని జడల్ పేట క్రాస్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రేగొండ మండలంలోని మడతపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ జలుగూరి చిరంజీవి, ట్రాక్టర్ ఓనర్ లింగాల గ్రామానికి చెందిన రాదండి కుమారస్వామి లపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అనుమతులు లేకుండా అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జి శ్రావణ్ కుమార్ హెచ్చరించారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పోలీస్ అధికారులు




**మహాముత్తారం,మార్చి 23.(ప్రజాజ్యోతి)** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కాటారం సీఐ నాగార్జున రావు అన్నారు.శనివారం ఆయన స్థానిక ఎస్ఐ మహేందర్ కుమారు తో కలిసి మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ బలగాలు పాల్గొన్నాయి.

# ప్రతిపక్షాలను బలహీనపర్చేందుకు బిజెపి కుట్ర

సిపిఎం జనగామ జిల్లాకార్యదర్శి మోకు కనకారెడ్డి

**జనగామ, మార్చి 23(ప్రజాజ్యోతి):** ప్రతిపక్షాలను బలహీనపర్చేందుకు బిజెపి కుట్ర చేస్తోందని, ఇందులో భాగంగానే ప్రతిపక్ష పార్టీల నేతలను లక్ష్యంగా చేసుకొని కేంద్ర దర్యాప్తు సంస్థలు అయిన ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఇడి)ని, కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ)ని, ఆదాయ పన్ను విభాగం (ఐటి)ని దుర్వినియోగం చేస్తోందని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి విమర్శించారు. శనివారం రోజున సిపిఎం జిల్లా, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వామపక్ష పార్టీలు కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వ నిరంకుశ ధోరణులను వ్యతిరేకిస్తూ నిరసనలు నిర్వహించాలని ఇచ్చిన పిలుపు మేరకు జనగామ పట్టణ కేంద్రంలోని నెహ్రూపార్క్ వద్ద బీజేపీ ప్రభుత్వ నిరంకుశ ధోరణులను వ్యతిరేకిస్తూ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టును ఖండించారు. 'కేజ్రీవాల్ అరెస్టును చాలా తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇది చట్టవిరుద్ధమైన చర్య. రాబోయే ఎన్నికలను ప్రభావితం చేసేందుకే బిజెపి ఈ చర్యకు దిగిందన్నారు. ప్రతిపక్షాలను వేటాడేందుకు అధికార పార్టీ చాలా స్పష్టంగా ఈడిని అస్త్రంగా ఉపయోగిస్తోందని విమర్శించారు. ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం, వేధించడం ద్వారా ప్రతిపక్షాల పోరాటాలను బలహీనపరచాలని బిజెపి కుట్ర పన్నుతుంది" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచార సమయంలో ముఖ్యమంత్రులను అరెస్టు చేయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. కేజ్రీవాల్ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేజ్రీవాల్ కుటుంబాన్ని కూడా ఇతరులు కలవనివ్వకుండా ఆంక్షలు విధించడం చట్టవిరుద్ధమని తెలిపారు. ఎన్నికల బాండ్లు బిజెపి తీసుకొచ్చిన అత్యంత అవినీతికర వ్యవస్థ అని విమర్శించారు. ఎన్నికల బాండ్ల వివరాలను ఎస్బిఐ సకాలంలో విడుదల చేయకపోవడం వెనుక బిజెపి ఒత్తిళ్లున్నట్లు కనిపిస్తోందని తెలిపారు. బాండ్ల పూర్తి వివరాల వెల్లడికి మోడీ బీజేపీ మూడు నెలల గడువు కోరడం సిగ్గుమాలిన తనానికి నిదర్శనమన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలతో దాడులు చేయించి బెదిరించడం లేదా కాంట్రాక్టులు కట్టబెట్టడం వంటి ద్వారా బిజెపి ఎన్నికల బాండ్లను తనకు నిధులు సమకూర్చే సాధనంగా మార్చుకొని క్విడ్ప్రోకు పాల్పడిందని తప్పుబట్టారు. ప్రతిపక్ష పార్టీలపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తూ ప్రజాతంత్ర హక్కులను కాలరాస్తుంది. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో చట్ట ఉల్లంఘనలు జరుగుతున్న పట్టించుకోకుండా, బిజెపియేతర రాష్ట్రాల్లో మాత్రం కక్షపూరితంగా వ్యవహారిస్తూ ప్రతిపక్ష పార్టీల నాయకులను భయభ్రాంతులకు గురించేస్తుందని హెద్దెవా చేశారు. దేశ ప్రజలు ఐక్యంగా బీజేపీ నిరంకుశ విధానాలను తిప్పికొట్టి, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలిపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్. రాజు, ఇ. అహల్య, పట్టణ కార్యదర్శి జె. ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు బి. గోపి, ఎస్. విజేందర్, నాయకులు బి. ధర్మబిక్షం, డి. సందీప్, బి. వెంకటమల్లయ్య, ఎం. బీరయ్య, కె. లింగం, పి. కల్యాణి, వినోద్, ఆనందం, యాకన్న తదితరులు పాల్గొన్నారు.మోడీ ప్రభుత్వ నిరంకుశ ధోరణలకు వ్యతిరేకంగా ధర్నా.




(సిపిఎం జనగామ జిల్లాకార్యదర్శి మోకు కనకారెడ్డి)

ప్రతిపక్షాలను బలహీనపర్చేందుకు బిజెపి కుట్ర చేస్తోందని, ఇందులో భాగంగానే ప్రతిపక్ష పార్టీల నేతలను లక్ష్యంగా చేసుకొని కేంద్ర దర్యాప్తు సంస్థలు అయిన ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఇడి)ని, కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ)ని, ఆదాయ పన్ను విభాగం (ఐటి)ని దుర్వినియోగం చేస్తోందని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి విమర్శించారు.
దివి: 23-03-3024 శనివారం రోజున సిపిఎం జిల్లా, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వామపక్ష పార్టీలు కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వ నిరంకుశ ధోరణులను వ్యతిరేకిస్తూ నిరసనలు నిర్వహించాలని ఇచ్చిన పిలుపు మేరకు జనగామ పట్టణ కేంద్రంలోని నెహ్రూపార్క్ వద్ద బీజేపీ ప్రభుత్వ నిరంకుశ ధోరణులను వ్యతిరేకిస్తూ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టును ఖండించారు. 'కేజ్రీవాల్ అరెస్టును చాలా తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇది చట్టవిరుద్ధమైన చర్య. రాబోయే ఎన్నికలను ప్రభావితం చేసేందుకే బిజెపి ఈ చర్యకు దిగిందన్నారు. ప్రతిపక్షాలను వేటాడేందుకు అధికార పార్టీ చాలా స్పష్టంగా ఈడిని అస్త్రంగా ఉపయోగిస్తోందని విమర్శించారు. ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం, వేధించడం ద్వారా ప్రతిపక్షాల పోరాటాలను బలహీనపరచాలని బిజెపి కుట్ర పన్నుతుంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచార సమయంలో ముఖ్యమంత్రులను అరెస్టు చేయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. కేజ్రీవాల్ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేజ్రీవాల్ కుటుంబాన్ని కూడా ఇతరులు కలవనివ్వకుండా ఆంక్షలు విధించడం చట్టవిరుద్ధమని తెలిపారు. ఎన్నికల బాండ్లు బిజెపి తీసుకొచ్చిన అత్యంత అవినీతికర వ్యవస్థ అని విమర్శించారు. ఎన్నికల బాండ్ల వివరాలను ఎస్బిఐ సకాలంలో విడుదల చేయకపోవడం వెనుక బిజెపి ఒత్తిళ్లున్నట్లు కనిపిస్తోందని తెలిపారు. బాండ్ల పూర్తి వివరాల వెల్లడికి మోడీ బీజేపీ మూడు నెలల గడువు కోరడం సిగ్గుమాలిన తనానికి నిదర్శనమన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలతో దాడులు చేయించి బెదిరించడం లేదా కాంట్రాక్టులు కట్టబెట్టడం వంటి ద్వారా బిజెపి ఎన్నికల బాండ్లను తనకు నిధులు సమకూర్చే సాధనంగా మార్చుకొని క్విడ్ప్రోకు పాల్పడిందని తప్పుబట్టారు. ప్రతిపక్ష పార్టీలపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తూ ప్రజాతంత్ర హక్కులను కాలరాస్తుంది. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో చట్ట ఉల్లంఘనలు జరుగుతున్న పట్టించుకోకుండా, బిజెపియేతర రాష్ట్రాల్లో మాత్రం కక్షపూరితంగా వ్యవహారిస్తూ ప్రతిపక్ష పార్టీల నాయకులను భయభ్రాంతులకు గురించేస్తుందని హెద్దెవా చేశారు. దేశ ప్రజలు ఐక్యంగా బీజేపీ నిరంకుశ విధానాలను తిప్పికొట్టి, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలిపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్. రాజు, ఇ. అహల్య, పట్టణ కార్యదర్శి జె. ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు బి. గోపి, ఎస్. విజేందర్, నాయకులు బి. ధర్మబిక్షం, డి. సందీప్, బి. వెంకటమల్లయ్య, ఎం. బీరయ్య, కె. లింగం, పి. కల్యాణి, వినోద్, ఆనందం, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల పాలిట గుదిబండగా మారిన టెట్ ఫీజు

**- తెలంగాణ జాగృతి నియోజకవర్గ స్టూడెంట్ కన్వీనర్ కర్ణకంటి రజనీకాంత్**

కొండమల్లేపల్లి మార్చి 23 ప్రజా జ్యోతి: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన టెట్ నోటిఫికేషన్ పరీక్ష ఫీజు నిరుద్యోగుల పాలిట గుదిబండలా మారిందని తెలంగాణ జాగృతి నియోజకవర్గ స్టూడెంట్ కన్వీనర్ కర్ణకంటి రజనీకాంత్ విమర్శించారు.



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఇంతవరకు ఒక పేపర్ కు వెయ్యి రూపాయల పరీక్ష ఫీజును వసూలు చేసిన దాఖలాలు లేవు. కానీ నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక పేపర్ కు 1000 రూపాయల పరీక్ష ఫీజును వసూలు చేయడం చాలా బాధాకరమైన విషయమని పేర్కొన్నారు . యువత చాలా మంది పస్తులు ఉంటూ పని చేసుకుంటూ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఈ విధంగా అధిక పరీక్ష ఫీజులు వసూలు చేయటం దారుణమైన విషయమని ఇది ఒక విధంగా నిరుద్యోగ విద్యార్థుల రక్తమును తాగడమే అని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అంటే ప్రజలను దోచుకోవడమేనా అని వారు విమర్శించారు. ఎన్నికల అప్పుడు సంవత్సరంలో ఒకసారి రుసుము చెల్లిస్తే ఆ సంవత్సరంలో జరిగే పరీక్షలకు రుసుములు చెల్లించకుండా పరీక్షలు రాసుకోవచ్చు అని చెప్పినా కాంగ్రెస్ పార్టీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రతిపరీక్షకు ఫీజులను వసూలు చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం టెట్ నోటిఫికేషన్ ను ఆదాయ వనరుగా మార్చుకోవాలని చూస్తుందని తెలిపారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం టెట్ పరీక్ష ఫీజులను తగ్గించి నామమాత్ర ఫీజును మాత్రమే వసూలు చేయాలని కోరారు .
లేకుంటే రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో నిరుద్యోగ యువత మీకు గుణపాఠం చెబుతరాని పేర్కొన్నారు.

## నమో డ్రోన్ దీదీతో మహిళలకు ఆర్థిక చేయూత

నాగారం మార్చి 23 ప్రజా జ్యోతి. గ్రామీణ మహిళలకు ఆర్థిక చేయూత ఇచ్చేందుకు ప్రధానమంత్రి మోదీ నమో డ్రోన్ దీదీ పథకనికి శ్రీకారం చుట్టారని పారదీప్ ఫాస్ఫేట్ లిమిటెడ్ జాయింట్ జనరల్ మేనేజర్ ఫారూఖ్ హుస్సేన్ అన్నారు. తొలి విడతలో



ఈ పథకం కింద శిక్షణ పూర్తి చేసిన 12 మంది డ్వాక్రా మహిళలకు గురువారం సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఫణిగిరి లో డ్రోన్ పంపిణీ చేశారు. ముఖ్య అతిథి పాల్గొన్న ఫారూఖ్ హుస్సేన్ మాట్లాడుతూ, మహిళ సాధికారత సాధించడం తోపాటు వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లాత్మకమైన మార్పులను రైతుల దరిచేర్చేందు ప్రధానమంత్రి ఈ పథకాన్ని రూపొందించనున్నారు. అమలు చేసే బాధ్యత దేశ వ్యాప్తంగా ఎరువుల కంపినలకు అప్పగించగ ఈ ప్రాంతలో పారదీప్ ఫాస్ఫేట్ లిమిటెడ్ తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో పారదీప్ ఫాస్ఫేట్ లిమిటెడ్ జిల్లా మేనేజర్స్ జి.ఎల్ లక్ష్మి కిషోర్, బీ.వెంకట ప్రవీణ్, ఎస్ మెహబూబ్ బాషా పాల్గొన్నారు.

## ప్రతి పరిక్షా కేంద్రానికి ఒక స్పెషల్ ఆఫీసర్

ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి పంపించాలి

**జిల్లా కలెక్టర్ యస్.వెంకట్రావు**

సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 23(ప్రజాజ్యోతి): పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు.శనివారం సూర్యాపేట జిల్లాలోని పెన్పహాడ్ గ్రామంలోని





జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు పదవ తరగతి పరీక్ష కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.జిల్లాలోని 67 పరీక్షా కేంద్రాలకు 67 మందిని స్పెషల్ ఆఫీసర్ నియమించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.జరగబోవు మూడు పరీక్షలు స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో సజావుగా జరిగేందుకు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ఆక్కడ విద్యార్థులకు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు.సెల్ఫోన్ అనుమతించవద్దని అందరి విద్యార్థులను తనిఖీ చేసి తదుపరి పరీక్షా కేంద్రాలకు అనుమతించాలని కలెక్టర్ చీఫ్ సూపర్నెంట్ డిఎస్ వెంకటయ్య కు తెలిపారు.పాఠశాలలోని అన్ని పదవ తరగతి కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.అక్కడ ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట చీఫ్ సూపర్డెంట్ డిఎస్ వెంకటయ్య,డివో డి వెంకన్న,తాసిల్దార్ మహేందర్ రెడ్డి.

# ప్రారంభమైన ఎర్రబెల్లి శ్రీలింగమంతుల జాతర..

## - మార్చి 26వరకు జాతర సంబరాలు

- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో యాదవుల రెండోవ అతిపెద్ద జాతర
- దురాజ్ పల్లి జాతర తర్వాత ఎర్రబెల్లి శ్రీలింగమంతులకు ప్రత్యేక గుర్తింపు
- జాతరకు వేల సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం
- జాతరకు వచ్చే భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు





నిడమనూరు,మార్చి23(ప్రజాజ్యోతి): ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రసిద్ధి గాంచిన ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల స్వామి జాతర యాదవులు నిర్వహించే జాతరలో పెద్దగట్టు (దురాజ్ పల్లి) తర్వాత నల్లగొండ జిల్లా నిడమనూరు మండలంలోని ఎర్రబెల్లి శ్రీలింగమంతుల స్వామి జాతర... ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండో జాతరగా నిలిచింది. రెండేళ్ళకోసారి జరిగే ఈ జాతరకు యాదవులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నామని ఆలయ చైర్మన్ మశిముక్కు మట్టయ్య తెలిపారు. ఈసందర్భంగా ఆలయ చైర్మన్ మశిముక్కు మట్టయ్య మాట్లాడుతు శనివారం మార్చి23న రాత్రి 8గంటలకు ఎర్రబెల్లి గ్రామయాదవులు మందగంపలతో జాతర మొదలవుతుంది. అదే విధంగా ఆదివారం మార్చి 24వతేది రాత్రి 10గంటలకు తల్లి గంప, తెల్లవారుజామున 2గంటలకు శ్రీ లింగమంతులస్వామి, మాణిక్యాలదేవి కళ్యాణం, మార్చి 25వతేది సోమవారం ఉదయం 8గంటలకు శ్రీ లింగమంతుల స్వామికి (నైవేద్యం) బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులు మొక్కులు తీర్చుకుంటారు. మధ్యాహ్నం 2గంటలకు, యలమంతమ్మ బోనాలు.26వతేదీ మంగళవారం మూడుగంటలకు మాణిక్యాలదేవి గొర్రెల మంద ప్రవేశంతో జాతర ముగుస్తుందని ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల స్వామి ఆలయ చైర్మన్ మశిముక్కు మట్టయ్య తెలిపారు.

**-ఐదుగురు అమ్మలకు ప్రత్యేకపూజలు...**

ఎర్రబెల్లిశ్రీ లింగమంతుల జాతర సందర్భంగా లింగమంతుడు, మాణిక్యాలదేవిల కళ్యాణం పాటు ఐదుగురు అమ్మలకు ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తారు. అదేవిధంగా గంగాభవాని, చాముండేశ్వరీ దేవి, ఆగుమంచమ్మ, యలమంచమ్మ, పాపమాక కోమరమ్మలకు ఇక్కడ ప్రత్యేక పూజలు జరుపుతారు మార్చి 23శనివారం రాత్రి 8గంటలకు ప్రారంభమై మార్చి 26 వరకు శ్రీలింగమంతుల స్వామి జాతర జరుగనున్నట్లు ఆలయ చైర్మన్ మశిముక్కు మట్టయ్య పేర్కొన్నారు. అదేవిధంగా ఎర్రబెల్లి శ్రీలింగమంతుల జాతరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలతో పాటు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాల నలుమూల నుంచి భక్తులు వచ్చి ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు తీర్చుకుంటారు.

**-జాతరకు వచ్చే భక్తులకు ప్రత్యేక వసతులు...**

ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల స్వామి జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు గురికాకుండా. చూస్తున్నామని ఎర్రబెల్లి శ్రీలింగమంతుల స్వామి ఆలయ చైర్మన్ మశిముక్కు మట్టయ్య పేర్కొన్నారు. ఈసందర్భంగా జాతరకు వచ్చే భక్తులకు ప్రత్యేక వసతులు, త్రాగునీటి వసతుల కోసం ప్రత్యేకంగా మరి ట్యాంకర్ లు,మరుగుదొడ్లు, షెడ్లు ఏర్పాటు చేసినట్లు ఆలయ చైర్మన్ మశిముక్కు మట్టయ్య తెలియజేశారు.

# ఎక్సైజ్ శాఖ తనిఖీలెక్కడ..?

## - విచ్చలవిడిగా మద్యం సిండికేట్ దందా

## - పేదోడి కడుపుకొడుతున్న సిండికేట్ వ్యాపారులు

మఠంపల్లి, మార్చి 23(ప్రజాజ్యోతి): మఠంపల్లి మండల వ్యాప్తంగా బెల్ట్ షాపులు హద్దు అదుపు లేకుండా వెలుస్తున్నాయి.మద్యం క్రయ విక్రయాలు చేస్తున్నారు.దీంతో ఉదయం నుంచి మొదలుకొని రాత్రి వరకు మద్యం అమ్మకాలు జోరుగా సాగుతుండడంతో బెల్టుషాపులలో మద్యం ఏరులై పారుతోంది.బెల్ట్ షాప్ లో మద్యాన్ని అరికట్టేలా చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడంతో,బెల్టుషాపు నిర్వాహకులకు హద్దు లేకుండా అధిక ధరలకు అముతూ మమ్మల్ని ఆపేది ఎవరు అంటూ ఎక్సైజ్ శాఖ వారికి సవాల్ విసురుతున్నారు.కూలీ చేసి జీవనం సాగిస్తున్న పేదోడు కష్టాన్ని మద్యం సిండికేట్ నిర్వహకులు దోసుకుంటున్నారు.మండలంలోని అన్ని గ్రామంలో హద్దు అదుపు లేకుండా బెల్టు షాపులు నిర్వహణ కొనసాగుతుందంటే,ఎక్సైజ్ అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్టుషాపులలు సమయపాలన లేకుండా, తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు మద్యం అమ్మటం వల్ల గొడవలకు కారణం అవుతున్నాయి. గ్రామాల్లోని కూలీ పనులు చేసుకునే నిరుపేదలు బెల్టుషాపులకు అలవాటుపడి కూలీ పనులకు సైతం పోకుండా,నిత్యం గ్రామాల్లో మద్యం మత్తులో ఉంటున్నారు. మండల కేంద్రంలో ఉన్న వైన్ షాపుల నుంచి మద్యం కొనుగోలు చేసి,ఒక మద్యం బాటిల్పై ఎంఆర్పీ రేటు కంటే రూ.30 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. గ్రామాల్లో మద్యం అమ్మకాలు సిండికేట్గా మారడంతో బెల్టుషాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి.హొటళ్ళు, కిరాణా షాపులు బెల్టు షాపులుగా తయారవుతున్నాయి.టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు లాభార్జన ధ్యేయంగా గ్రామీణ ప్రాంతాల వారికి విక్రయిస్తున్నారు.మద్యం షాపులను రహదారుల పక్కన నిర్వహించరాదని అధికారికంగా వెల్లడించినప్పటికి,గ్రామాల్లో రోడ్ల పక్కనే దర్జాగా మద్యం విక్రయిస్తున్నా,సంబంధిత ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో ఉండి పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.బెల్ట్ షాపులు నిషేధించే శాఖ పని చేయనప్పుడు ఆ శాఖకు జీతాలు ఎందుకని సామాన్య ప్రజలు నిలదీస్తున్నారు. ప్రజలు ప్రభుత్వానికి చెల్లించే పన్ను రూపంలో నగదును ప్రభుత్వం,



ప్రభుత్వ ఉద్యోగాలకు జీతాలు ఇస్తా ఉంటే ఎక్సైజ్ శాఖ ఎందుకు పనిచేయటం లేదని పలు ప్రజాసంఘాలు హెచ్చరిస్తున్నారు.గ్రామాల్లో మద్యానికి బానిసైన కొందరు వ్యక్తులు అనారోగ్యం పాలవడంతో పాటు కుటుంబాలు అప్పుల కొరల్లో చిక్కుకోవడం,గొడవలు వంటి సంఘటనలు జరుగుతున్న గాని ఏమాత్రం బాధ్యత లేకుండా సంబంధించిన శాఖ వ్యవహరించటం హాస్య పదమని పలువురు ఆరోపిస్తున్నారు.
గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహించడం వలన మద్యానికి బానిసైన కుటుంబాలు అప్పుల పాలై రోడ్డున పడుతున్నాయి. చేసిన కష్టమంతా తాగుడికే దారపోస్తున్నారు.ముఖ్యంగా యువత మద్యానికి ఆకర్షితులవుతున్నారు.గ్రామాల్లో ఎక్కువగా ప్రజల మధ్య అల్లరులు, గొడవలు జరుగడానికి మద్యం కారణమవుతోంది.బెల్టుషాపుల నిర్వాహకులపై ఎక్సైజ్ అధికారులు చట్టరీత్యా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయటం ఏమిటని మహిళలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## మోడీ దేశభక్తుడైతే భగత్ సింగ్ కి భారతరత్న ఎందుకు ప్రకటించలేదు

ఆలేరు, మార్చి 23 (ప్రజాజ్యోతి): దేశభక్తుడని చెప్పుకుంటున్న ప్రధాని నరేంద్ర మోడీ భగత్ సింగ్ కు ఎందుకు భారతరత్న ప్రకటించలేదని డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి






భువనగిరి గణేష్ ప్రశ్నించారు. భగత్ సింగ్ తొంబై మూడవ వర్ధంతి పురస్కరించుకొని శనివారం ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. అంతకుముందు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన మహోన్నత వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, శుఖ్ దేవ్ లని, జలియన్ వాల్ బాగా దురంతంతో ప్రభావితమైన ఆయన జీవితం స్వాతంత్రం కోసం పార్లమెంటుపై పొగ బాంబులతో దాడి చేసి బ్రిటిష్ వారిని భయపెట్టాడని అన్నారు. తన సిద్ధాంతాలను కోర్టు నుంచి ప్రజలకు చేరవేసేందుకు ఈ మార్గాన్ని ఎంచుకున్నాడని తెలిపారు. మతోన్మాదం ఈ దేశానికి చాలా ప్రమాదకరమైనది అని ఆనాడే చెప్పారని, కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా పౌరసతో చట్టం కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా పౌరసత్వ చట్టం సి ఏ ఏ అమలు చేస్తూ ప్రజలను మతాలవారీగా విడదీసి ఎన్నికలలో లబ్ధి ఎందుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని, ఈ మతోన్మాద ఆలోచనలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ దేశంలో కుల, మత, పేద, ధనిక తారతమ్యాలు లేకుండా బతకాలంటే సోషలిజమే మార్గమని అన్నారు. భగత్ సింగ్ ఆశయ స్ఫూర్తిని డివైఎఫ్ఐ ముందుకు తీసుకు వెళ్తూ యువత ఎదుర్కొంట సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని, విద్యార్థులు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు వడ్డేమాన్ విప్లవ కుమార్, మాదాని నవీన్ కుమార్, వి సురేష్, ఎం రమేష్, జై మహేష్, టి ఆనమ్మ, సౌజన్య, శ్వేత తదితరులున్నారు.

## నిజమైన స్వేచ్ఛ సమానత్వం కోసం అమరవీరుల బాటన నడుద్దాం

ఆలేరు, మార్చి 23, (ప్రజాజ్యోతి): నిజమైన స్వేచ్ఛ సమానత్వం కోసం పోరాటాలు చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవ్ అనుసరించిన బాటనే నడుద్దామని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన



కార్యదర్శి బేజాడి కుమార్, జిల్లా అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, పిడిఎస్యు జిల్లా నాయకుడు రాచకొండ ఉదయ్ లు అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుక్ దేవ్ ల 93వ వర్ధంతి పురస్కరించుకుని శనివారం ఆలేరు పట్టణంలో వర్ధంతి సభ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం అంటే పాలకులు మారడం కాదని సమాజంలో అసమానతలు పోయి ప్రతి మనిషి స్వేచ్ఛగా బతకడం అని చెప్పిన భగత్ సింగ్ ఆశయాల కోసం పోరాటాలు చేయవలసిన అవసరం నేటి విద్యార్థి, యువతరం మీద ఉందని అన్నారు 23 ఏళ్ల వయసులో దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించి నేటి యువతరానికి ఆదర్శంగా నిలిచిన మహా యోధులు భగత్ సింగ్ అని అన్నారు. కులమతాలకు అతీతంగా ఉండాల్సిన విద్యాలయలో నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతాన్ని ప్రవేశపెడితే విద్యార్థుల మధ్య మతం అనే చిచ్చులు పెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుతూ పోరాడు చదువు కోసం పోరాడు అనే పిడిఎస్ నినాదంతో భగత్ సింగ్ ఇచ్చిన ఉత్తేజంతో విద్యార్థులు చదువుతూనే సమాజంలోని సమస్యలపై పోరాటాలు చేయాలని, ఓటు లేని విద్యార్థి మాకు అవసరం లేదు అన్నట్టు రాజకీయ పార్టీలు భావిస్తున్నాయని, విద్యార్థుల కోసం ఎలాంటి హామీలు ఇవ్వడం లేదని అన్నారు. భగత్ సింగ్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఏ విధంగా పోరాటాలు చేశారు ఆ పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని నేటి విద్యార్థులు పీడన లేని నూతన సమాజం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, సందీప్, ప్రసాద్, సురేష్, షరీఫ్, తిరుపతి, నవీన్, అబ్దుల్ సల్మాన్, భరత్, యలంధర్, కిషోర్, అజయ్, కిరణ్, మణికంఠ, రామ్ రెడ్డి తదితరులున్నారు.

## భగత్ సింగ్ ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

**నిరుద్యోగ సమస్యలపై పోరాటానికి యువత సిద్ధం కావాలి**

నడిగూడెం, మార్చి 23, ప్రజా జ్యోతి: దేశంలో నిరుద్యోగం, పేదరికం లేని సమాజం కోసం కృషి చేయటమే భగత్ సింగ్ కి ఘనమైన నివాళి.నడిగూడెం మండల కేంద్రంలో సుందరయ్య భవన్లో భగత్ సింగ్ వర్ధంతి నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ హాజరై మాట్లాడుతూ దేశంలో పేదరికం నిరుద్యోగం అసమానతలు లేని సమసమాజ కోసం కృషి చేయటమే భగత్ సింగ్ కి ఘనమైన నివాళి అని తెలిపారు. భగత్ సింగ్ చనిపోయి నేటికీ 93 సంవత్సరాలు అయిందని గుర్తు చేశారు భగత్ సింగ్ చేసిన త్యాగాలు నేటి యువత గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు భగత్ సింగ్ అంటే యువతకు ఉత్తేజమని ప్రతి ఒక్కరు భగత్ సింగ్ ని ఆదర్శంగా తీసుకొని నేటి సమాజంలో జరుగుతున్న అసమానతలు దోపిడి పైన నిర్వహించే పోరాటాల్లో యువత ముందుండాలని ఆయన తెలిపారు. భగత్ సింగ్ కలలు కన్నా సమాజం నేడు లేదని నేటి కార్పొరేట్ , పెట్టుబడిదారు లు లాభాల కోసం యువతను గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాల, చెడు వ్యసనాల వైపు తీసుకెళ్లారని ఆయన ఆరోపించారు దీనివల్ల యువత మొత్తం పెడదారులు పట్టి ఆగమైపోతున్నారని భగత్ సింగ్ స్ఫూర్తితో యువతని సక్రమమైన మార్గాల్లో తీసుకురావడం కోసం భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ అనేక పోరాటాలు చేస్తుందని



ఈ పోరాటాలు లో యువత మొత్తం కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కొరట్ల బ్రహ్మయ్య, కాసాని రాంబాబు, వినోద్, ఉపేందర్, చంటి, గణేష్, వంశీ తదిరులు పాల్గొన్నారు.

## జిల్లా బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 23. కామారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కోలా శ్రీకాంత్ గౌడ్, ఉపాధ్యక్షులుగా చింతల గోపి, ప్రధాన కార్యదర్శిగా బండారు సురేందర్ రెడ్డి, ఎన్నికైనట్టు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన న్యాయవాది అమృత రావు శనివారం తెలిపారు. అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా మోహన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా సలీం, సందీప్ రెడ్డి, అన్సర్ అలీ, షబానా, కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనట్టు ఎన్నికల కోసం ఈ నెల 16 న తేదీన నోటిఫికేషన్ జారీ అయిందన్నారు. పై పోస్టులకు గాను ఒకటే నామినేషన్ దాకలు కావడంతో కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఈ కార్యవర్గం ఒక సంవత్సరం పాటు కొనసాగుతున్నదన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ న్యాయవాదులకు అందుబాటులో ఉంటూ అందరి మన్ననలు పొందేవిదంగా ఉంటామన్నారు.

## ఎన్నికల్లో మున్నూరు కాపులను గెలిపించుకుందాం

– మున్నురుకాపు రాష్ట్ర కన్వీనర్, ఉగ్గే శ్రీనివాస్ పటేల్



బాన్సువాడ: ప్రజాజ్యోతి: మార్చి 23 పార్లమెంట్ ఎన్నికల్లో మున్నూరు కాపులను గెలిపించు కుందామని మున్నూరుకాపు రాష్ట్ర కన్వీనర్ ఉగ్గే శ్రీనివాస్ పటేల్ అన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్న మున్నూరుకాపు అభ్యర్థి గాలి అనిల్ కుమార్ తరపున తమ సామాజిక వర్గంను నస్రుల్లాబాద్ మండలంలోని మిర్జాపూర్, దుర్కి ఆయా గ్రామాల్లో వారు కలిసి,మాట్లాడారు. అనిల్ కుమార్ గెలుపుకు మున్నూరు కాపు సంఘ సభ్యులు కృషి చేయాలన్నారు. వెనుకబడుతున్న మన సామాజిక వర్గానికి చెందిన వారికి మనం మద్దుతు తెలపాల్సిసన అవసరం ఉందన్నారు. సంఘాలుగా విడిపోవడం వల్లే మున్నూరుకాపులు రాజకీయంగా దూరం అవుతున్నారన్నారు. మున్నూరుకాపు ఐక్యంగా ఉండాలని,హాఅన్ని రంగాల్లో రాణించాలన్నారు. మున్నూరుకాపులకు సరైనా గుర్తింపు కావడం లేదని,పఱిన మున్నూరు కాపు బిడ్డలకు మనం ఐక్యంగా ఉండి మద్దతు తెలుపుదామని పిలుపునిచ్చారు. జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ మున్నూరు కాపుకు మన మద్దతు తెలుపుదామన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు రాష్ట్ర కో కన్వీనర్లు బత్తుల రాములు,రామిని సందీప్, ఆవుల రమేష్, బాన్సువాడ గంగాధర్, పురం చందర్, మధు పటేల్, పురం వెంకట్, మహేష్ పటేల్, సంజీవ్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక



బాన్సువాడ: ప్రజా జ్యోతి: మార్చి 23 తాడ్కోల్ లోని డబుల్ బెడ్ రూమ్ కాలనీ లో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . కాలనీ అధ్యక్షులుగా కుని సుదర్శన్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఈ సందర్భంగా సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ... కాలనీ యొక్క అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. నన్ను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కాలనీవాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . అలాగే ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు .ఉప ఉపాధ్యక్షుడిగా ఎడ్ల మహేష్ కుమార్,సామల రఘు,సిరాజ్, ప్రధాన కార్యదర్శి గా బుర్రి సుదర్శన్ రెడ్డి, కోశాధికారి గా ఏసాల బాలరాజ్, ఉప కోశాధికారి,దడిగె లక్ష్మణ్ గౌడ్, గూడెం భూషణం,సలహాదారులుగా ఎడ్ల గంగారం,బైరాపూర్ సాయగౌడ్,గులపల్లి కిషన్,గులాబియా,మంగలి ప్రసాద్, వడ్ల బాబురావు,గాండ్ల హనుమాన్, మోచి సంజీవ్,గోస్కి శ్రీనివాస్, పుట్ల భాస్కర్, గడ్డ మీది ప్రవీణ్ గౌడ్ గొల్ల శ్రీనివాస్,దజమిల్, ఇమ్రాన్, సద్దాం, కుదుస్,సభ్యులుగా కంచర నాగేశ్వరరావు,చేనూరి హనుమాన్లు,ఉప్పల సుమన్,బత్తుల మోహన్,గుడ్ల రాజు,బేతి సంతోష్,గుట్ట మీద రాజు ,సురేష్ గౌడ్,వడ్ల మహేష్ కుమార్,మేతరి గంగారం,బోయిని హనుమాన్ లను ఎన్నుకున్నారు.

### కామారెడ్డి పట్టణంలో ఫ్లాగ్

## మార్చ్ నిర్వహించిన కేంద్ర భద్రత బలగాలు

– కామారెడ్డి పట్టణ పోలీస్ సిబ్బంది





కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి క్రైమ్ ప్రతినిధి మార్చి 23. కామారెడ్డి జిల్లా కేంద్రంలో కేంద్ర భద్రతా బలగాలు, కామారెడ్డి పట్టణ పోలీసు సిబ్బంది సహాయంతో కామారెడ్డి పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్, ధర్మశాల, రామారెడ్డి చౌరస్తా, జెపిఎన్ రోడ్డు, పాంచరస్తా, బడే మజీదు, అంబేద్కర్ స్టాచ్, నిజాంసాగర్ ఎక్స్ రోడ్, కొత్త బస్టాండ్, అశోక్ నగర్ ఎక్స్ రోడ్, రైల్వే గేట్, సైలని బాబా కాలనీ, బతుకమ్మ కుంట మీదుగా తిరిగి రైల్వే స్టేషన్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించరు. ఈ ఫ్లాగ్ మార్చ్ అనేది ప్రజలలో ఉన్నటువంటి అభద్రతా భావాన్ని తొలగించి, మేమున్నాము అనే భరోసా కల్పించడం కొరకు, అదేవిధంగా రాబోవు ఎలక్షన్స్ ప్రశాంతంగా జరగాలనే ఉద్దేశంతో నిర్వహించరు.

## సోమవారం గ్రామంలో ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు

– ఉదయం హెూమం, దేవి కళ్యాణం, విగ్రహ ప్రతిష్టాపన

– డప్పు చప్పుళ్లు,శివసత్తుల పూనకాల మధ్య పెద్దమ్మ తల్లికి బోనాలు



కామారెడ్డి జిల్లా తాడ్వాయి మార్చ్ 23 (ప్రజా జ్యోతి):- మండలం లోని సోమరం గ్రామంలో ముదిరాజ్ కులస్థుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి మొదటి వార్షికోత్సవం ముదిరాజ్ కులస్థులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2వ రోజు పెద్దమ్మతల్లికి హెూమం, దేవి కళ్యాణం, విగ్రహ ప్రతిష్టాపన చేయడం జరిగిందని ముదిరాజ్ కులస్తులు సాయంత్రం పెద్దమ్మ తల్లికి బోనాలు సమ ర్పించి మొక్కులు చెల్లిచుకున్నారు. ముదిరాజ్ మహిళలు పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకుని డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య పురవీధులగుండా ఆలయానికి చేరుకుని అమ్మవారికి మొక్కులు సమర్పించారు. 3 వ రోజు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు .భక్తులు , గ్రామస్తులు , అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు,ముదిరాజ్ కులస్థులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### పదవ తరగతి పరీక్ష కేంద్రాలను

## తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 23. దేవునిపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, గౌతమ్ మోడల్ హైస్కూల్లో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరు, విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రశ్నపత్రాలను పరిశీలించారు. కేంద్రాలలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణ తీరు పై సంతృప్తిని వ్యక్తం చేశారు. శనివారం గణితం పరీక్ష ప్రశాంతంగా నిర్వహించారు. కామారెడ్డి జిల్లాలోని 62 పరీక్ష కేంద్రాలలో 11,962 మంది విద్యార్థులకు గాను 11,939 మంది విద్యార్థులు హాజరయ్యారు. 23 మంది విద్యార్థులు గైరాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తెలిపారు. ప్రైవేట్ గా పరీక్ష రాయడానికి 8మంది విద్యార్థులకు గాను ఐదుగురు హాజరయ్యారు. ముగ్గురు గైరాజరైనట్లు పేర్కొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ నిర్వహించారు





జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి మార్చ్ 23 డోంగ్లి మండలం కుర్ల గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షంలో భాగంగా 7నెలల బాబుకి అన్న ప్రాసన చేయడం జరిగింది మరియు గర్భిణీలకు బాలింతలకు పోషకాహారం పక్వాడ అవగాహన సదస్సును వారి కేంద్రాలలో నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక పోషణలో భాగంగా పోషకాహార లోపం లేకుండా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణీలు బాలింతలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంతో ఉండాలని సూచనలు చేశారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు చేస్తుందని వాటిని సరైన సమయంలో సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని సూచించారు. తగిన సమయానికి గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ఆరోగ్య సూచనలు పాటిస్తూ ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంటర్ల టీచర్లు , హెల్పర్లు, లబ్ధిదారులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధ్వర్యంలో పోషణ పక్వడ వేడుకలు

– పోషణ పక్షంలో భాగంగా శ్రీమంతాలు





మాక్లూర్,ప్రజాజ్యోతి,మార్చి 23 ఐసిడిఎస్ అధ్వర్యంలో మార్చి 9 నుంచి మార్చి 23 వరకు నిర్వహింపబడుతున్న పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా ప్రతి అంగన్వాడీ ప్రాజెక్ట్ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. శనివారం మాక్లూర్ మండలం అమ్రాద్ గ్రామ రైతు వేదికలో పోషణ పక్వడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తెలుసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఎండకాలన్ని దృష్టిలో పెట్టుకొని నీటిని వృదా చేయవద్దని ప్రతి నీటి బిందువును జాగ్రత్తగా కాపాడుకోవాలని సిడిపిఓ స్వర్ణలత అన్నారు. ఆకుకూరల వలన కలిగే ప్రయోజనాల యొక్క అవశ్యకతను గూర్చి ఎంపిడిఓ క్రాంతి తెలిపారు. ప్రతి బిడ్డ బరువు,ఎత్తు కొలతలు వేయాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలలో ఫీడ్ ఎక్సెంటేషన్ ఏర్పాటు చేసి తల్లులకు అవగాహన కల్పి ంచటం జరిగింది. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతలు, చిన్నపిల్లలకు అన్నప్రసనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి,తహాశీల్దార్ షబ్బీర్, ఎంపిడిఓ క్రాంతి,డిప్యూటీ తహాశీల్దార్ పద్మావతి, సూపర్వైజర్స్ శ్రీప్రియ, వరలక్ష్మి, సునీత, సరిత, భాగ్య, శోభ, రధలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు శమంత, శుభాషిని, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి స్కూల్లో హెూలీ సంబురాలు



బాల్కొండ, ప్రజా జ్యోతి బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో హెూలీ సంబురాలనీ ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని చిన్నారి విద్యార్థిని విద్యార్థులకు హెూలీ పండగా విషిష్టత గురించి వివరించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు వివిధ రకాల రంగులతో హెూలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కోటగిరి భాను చందర్, ఆకుల లక్ష్మణ్,ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్, సూపెర్వైసర్ బి.రాజేందర్ ఉపాధ్యాయ బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలకు ఇద్దరు గైర్హాజరు

రాజంపేట మార్చి 23( ప్రజా జ్యోతి ): రాజంపేట, కొండాపూర్ పాఠశాలలో పదో తరగతి పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ఎంఈవో రామస్వామి తెలిపారు. శనివారం మొత్తం 393 మంది విద్యార్థులకు గాను 391 మంది విద్యార్థులు హాజరైనట్లు పేర్కొన్నారు. ఇద్దరు విద్యార్థులు గైరాజరైనట్టు తెలిపారు.

### రక్తహీనతతో బాధపడుతున్న

## మహిళలకు సకాలంలో రక్తం అందజేత

– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 23. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో సుమలత 34 రక్తహీనతతో బాధపడుతున్న మహిళలకు అత్యవసరంగా మూడు యూనిట్ల బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావాల్సిన రక్తాన్ని వశిష్ట డిగ్రీ కళాశాల జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ సహకారంతో బి పాజిటివ్ రక్తాన్ని కేబిఎస్ రక్తనిధి కేంద్రంలో అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్, క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. వేసవికాలం కావడం వలన రక్తనిధి కేంద్రాలలో రక్తనిల్వలు తగ్గిపోవడం జరిగిందని వివిధ ఆపరేషన్ల నిమిత్తమై, గర్భిణీ స్త్రీలకు,ప్రమాద బాధితులకు తరచుగా రక్తం అవసరం పడుతుందని కావున రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అన్నారు. రక్తదాత శ్రీనివాస్ కి తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు. ఈ కేంద్రంలో టెక్నీషియన్లు జీవన్ వెంకటేష్ లు పాల్గొనడం జరిగింది.

### అంతర్జాతీయ భాష

## ఇంగ్లీష్ పై పట్టుతోనే అన్ని రంగాలలో విజయం

– సూర్యోదయ హై స్కూల్లో ఇంగ్లీష్ ఈవెంట్



(ప్రజాజ్యోతి,నందిపేట్) అంతర్జాతీయ భాష అయిన ఇంగ్లీష్ పై పట్టుసాధించటం ద్వారానే ప్రపంచ వ్యాప్తంగా ఏ రంగంలోనైన విజయం సాధించటానికి అవకాశాలు మెండుగా ఉంటాయని శ్రీ సూర్యోదయ హై స్కూల్ కరెస్పాండెంట్ నాగరావు పేర్కొన్నారు. శనివారం నందిపేట్ లో గల సూర్యోదయ హై స్కూలు ఆవరణలో ఏర్పాటు చేసిన ఇంగ్లీష్ ఈవెంట్ కార్యక్రమానికి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో వచ్చారు. విద్యార్థులు తమ కార్యక్రమాలను ఇంగ్లీష్ భాషలో వివరించిన తీరు ను పలువురిని విశేషంగా ఆకర్షించింది. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ నాగరావు మాట్లాడుతూ తమ విద్యార్థుల యొక్క ఉజ్వల భవిష్యత్తు కొరకు హైస్కూల్లో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్లను గత విద్య సంవత్సరము నుండి బోధిస్తున్నామని తెలిపారు. హైదరబాద్ నుండి ఇంగ్లీష్ నైపుణ్యం గల ఉపాధ్యాలు స్పోకెన్ ఇంగ్లీషు కొరకు వచ్చి బోధించి వెళ్తున్నారని వివరించారు. ఇంగ్లీష్ను ప్రపంచ భాషగా అభివర్ణిస్తూ ప్రతి ఒక్కరూ ఇంగ్లీష్ నేర్చుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. స్థానిక భాష తెలుగు, జాతీయ భాష హిందీ, అంతర్జాతీయ భాష ఆంగ్లంపై పట్టు సాధించటం ద్వారా ప్రపంచంలో ఎక్కడైనా ఉండొచ్చునన్నారు. అలాగే మన రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో ఎన్నో ముల్టినేసనల్ కంపెనిలు ఉన్నాయి, అటువంటి కంపెనీలలో మంచి ఉద్యోగం సాధించాలంటే స్పోకెన్ ఇంగ్లీష్ లో ప్రావీణ్యం ఉండాలి కాబట్టి విద్యార్థులు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్చుకొనే విధంగా తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. స్పోకెన్ ఇంగ్లీష్ కొరకు తము ఎలాంటి రుసుం వసూలు చేయకుండా సాధారణ స్కూల్ ఫీజ్ లొనే బోదిస్తున్నామని తెలిపారు. విశేష అనుభవం గల ఉపాధ్యాయ బృందం ఉన్నందున తమ పిల్లలను శ్రీ సూర్యోదయ హై స్కూల్ లో చేర్పించాలని పేరెంట్స్ ని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమంలో హెడ్ మాస్టర్ సురేష్ , ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

## చిన్నారులను తల్లికి అప్పగించిన పోలీసులు




రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 23 : తప్పిపోయి వచ్చిన చిన్నారులు గుర్తించిన తల్లికి అప్పగించినట్లు ఎస్సై ఈ. సాయన్న తెలిపారు. వివరాల్లోకి వెళ్తే ఈనెల 22వ తేదీన రాత్రి సమయంలో రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామానికి ఆర్టీసీ బస్సులో వచ్చిన చిన్నారులను గుర్తించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారిని అదుపులోకి తీసుకొని వివరాలను అడగగా వర్ని గ్రామానికి చెందిన వారిమని బస్సులో తప్పిపోయి వచ్చినట్లు ఇందు అనే అమ్మాయి తెలుపగా తల్లి పెంటవ్వ, తండ్రి పెంటయ్య అని తెలపడంతో వర్ని పోలీసులకు సమాచారం అందివ్వడంతో చిన్నారులను ఇద్దర్నీ వర్ని పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లి పోలీసుల సమక్షంలో తల్లికి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ కానిస్టేబుళ్లు ఉన్నారు.

## నేడు హెూలీ.. కుస్తీల పోటీలు

రెంజల్ ప్రజా జ్యోతి మార్చి 23 : నేడు రెంజల్ మండలంలోని ఆయా గ్రామాలలో హెూలీ పండుగను నిర్వహిస్తున్నట్లు గ్రామ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు తెలిపారు. మహాశివరాత్రి రోజున పురస్కరించుకొని మొదటి పౌర్ణమిని హెూలీ పౌర్ణమి సందర్భంగా కామ దహనం నిర్వహించి, హెూలీ వేడుకలను నిర్వహించడం జరుగుతుంది. మండలంలోని రెంజల్, దూపల్లి ,సాటాపూర్ గ్రామాలలో కుస్తీ పోటీలను నిర్వహించడం జరుగుతుంది. కుస్తీ పోటీలకు జిల్లాలోని, మహారాష్ట్ర నుండి మల్లయోధులు వచ్చి కుస్తీ పోటీలలో పాల్గొనాలని అన్నారు.

## మహిళ చుట్టాలపై అవగాహన



రెంజల్ ప్రజా జ్యోతి మార్చి 23: మహిళ శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ పరిధిలో మహిళా సాధికారత కేంద్ర ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాలు నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో పథకం సంవత్సర కార్యచరణ ప్రణాళికలో భాగంగా గ్రామాలలో చిత్ర ప్రదర్శన ద్వారా బాల్యవివాహాలు మరియు మహిళలపై హింస అరాచకాలు, తప్పనిసరి వివాహ నమోదు ప్రక్రియపై, లింగ వివక్షత పై, అదేవిధంగా టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి పి సి పి ఎన్ డి టి గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మహిళ సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త పి. స్వప్న, జిల్లా సాధికారత కేంద్రం సిబ్బంది సౌమ్య, కవిత, పుష్ప, చైల్డ్ లైన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జ్యోత్స్న దేవి, అంగన్వాడీ టీచర్స్ సురేఖ, పద్మ, రాజ్యలక్ష్మి, రజిత, సుజాత, ఐసిపిఎస్ సిబ్బంది, రెంజల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మోడీ ప్రభుత్వాన్ని గద్దదించాలి




జహీరాబాద్, మార్చ్ 23( ప్రజా జ్యోతి న్యూస్ ) పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఢిల్లీ ముఖ్యమంత్రి కేజిరివాల్‌పై లేనిపోని ఈడి అండదం డలతో ప్రధాన నరేంద్ర మోడీ ఐటి దాడులు ఈడీ దాడులు చేస్తున్నా రని సంగారెడ్డి మెదక్ ఉమ్మడి జిల్లా పార్టీ అధ్యక్షుడు మిట్టపల్లి రాజేశ్వర్ డిమాండ్ చేశారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మోడీ ప్రభుత్వంలో ఇండియాకుటంలో ఉన్న ప్రతిపక్షలపై లేనిపో ని ఆరోపణలు ఈడి అధికారుల ద్వారా ఐటి అధికారుల ద్వారా ఇళ్లలో సోదాలు నిర్వహించి లేనిపోని కేసులలో ఇరికించడం ఎంతవరకు సమాసం అని ఆయన అన్నారు. లిక్కర్ స్కామ్ లో ఢిల్లీ ముఖ్యమంత్రి పై కేసు నమోదు చేయడం ఎంతవరకు న్యాయమని ఆయన డిమాం డ్ చేశారు. ఈడి అధికారులు ఇళ్లలో సోదాలు చేస్తే మరి డబ్బులు దొరి కాయా ఆయన ప్రశ్నించారు. మళ్లీ అధికారం కోసం కాంగ్రెస్ ఆఫ్ ఆమ్ ఆద్మీ పార్టీ ఇండియా కూటమిలో ఉన్నందున ఒక్కొక్కరిపై లేని పోని ప్రతిపక్షులపై కేసులు నమోదు చేయడం మతకలాలను సృష్టించ డం నరేంద్ర మోడీ అలవాటైందని మాటల ప్రభుత్వమే తప్ప చేతల ప్ర భుత్వం కాదని ఆయన ఆరోపించారు. ఈ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీ గెలిపించా లని ఆయన పిలుపునిచ్చారు. గత బిజెపి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం నెరవేర్చకుండా మభ్యపెడుతున్నారని ఆయన ఆరోపించారు. సంవత్స రానికి 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని జీరో అకౌంట్ లో 15 లక్షలు జమ చేస్తానని ఆయన చెప్పిన వాగ్దానాలు ఏమయ్యాయి అని ఆయన ప్రశ్నించారు. బిజెపిలో కొస్తే కేసులు ఉండయి అంట ఇదేనా ప్రజా స్వామ్యం అంటే నరేంద్ర మోడీకి తగిన గుణపాఠం నేర్పాలని ప్రజల తీర్పు చెప్తారని ఆయన డిమాండ్ చేశారు.

## ఓటు వజ్రాయుధం

* ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి
* జిల్లా పరిశ్రమల మేనేజర్ కృష్ణ మూర్తి



ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి : స్థానిక కావేరి ఐరన్ స్టీల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ శంకరంపేట్( ఆర్ ) వారి అధ్వర్యంలో లో శనివారం ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పరిశ్రమల మేనేజర్ కృష్ణ మూర్తి మాట్లాడుతూ ఓటు వజ్రాయుధం అని ,ఓటు హక్కు ప్రతి ఒక పౌరుడు వినియోగించుకోవాలన్నారు.ఓటు హక్కు అందరికీ సమానం అని అన్నారు. ఓటు వేయడం వల్ల మాత్రమే దేశం లో మార్పు సాధ్యం అన్నారు . ఉద్యోగుల తో ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమ యాజమాన్యం,పరిశ్రమ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మెలుకువలతో వ్యాపార రంగంలో ఆర్థిక అభివృద్ధి

* వంద మంది సందేహాలకు నివృత్తి
* స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ రమేష్



ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి : చిన్న తరహా మరియు మధ్య తరహా వ్యాపార పరిశ్రమల దారులకు ఆరు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.శనివారం మెదక్ చర్చి కాంపౌండ్ ఆవరణలో తెలంగాణ వాణిజ్య మరియు పరిశ్రమల సమాఖ్య వారిచే భారత ప్రభుత్వ వాణిజ్య పరిశ్రమ మంత్రిత్వ శాఖ ద్వారా ఎగుమతులు మరియు దిగుమతుల నిర్వహణ అనే అంశంపై చిన్న తరహా మరియు మధ్య తరహా వ్యాపార పరిశ్రమల దారులకు ఆరు రోజులపాటు శిక్షణ కార్యక్రమం మెదక్ పట్టణంలో జరుగగా కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ ఎగుమతులు ప్రోత్సహించే విధంగా చిన్న వ్యాపారులకు ఎగుమతి దిగుమతులకు సంబంధించి వివిధ ప్రక్రియలు, లైసెన్సింగ్ విధానం, భారత ప్రభుత్వ విధానాలు, ఆర్థిక సహాయాలు, డి జి ఎఫ్ టి మరియు ఎఫ్ ఈ ఎం ఏ పాత్ర, తెలంగాణ ప్రభుత్వ మద్దతు విధానాలు గురించిన విషయాల పై అవగాహన కల్పించడం దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. స్థానిక పరిశ్రమల విభాగం జనరల్ మేనేజర్ కృష్ణమూర్తి మరియు యువ వ్యవహారాల సమన్వయకర్త పాల్గొని ఇది చాలా ఉపయోగకరమైన కార్యక్రమమని దీన్ని అందరూ తమఎదుగుదలకుఉపయోగించుకోవాలని బోధించారు.ఎగుమతి దిగుమతుల నిర్వహణలో అనుభవజ్ఞులైన శిక్షకులు వివిధ వృత్తులకు సంబంధించిన దాదాపు వందమందికి గల సందేహాలను నివృత్తి చేశారు. మెదక్ సమాఖ్య అధ్యక్షులు మీలా జయదేవ్, రమేష్ లు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లోయువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు, మత్స్య శాఖ అధికారి నరసింహరావు తదితరులు పాల్గొన్నారు

## రేణుకా ఎల్లమ్మ కృపతో అందరు చల్లగా ఉండాలి

రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్

కొల్చారం ప్రజాజ్యోతి : రేణుకా ఎల్లమ్మ తల్లి కృపతో అందరు చల్లగా ఉండాలని భాజపా రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని అంసాన్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి తన వంతు సహాయంగా పంపు సెట్ మోటార్ ని బీజేపీ నాయకులు వాల్దాస్ రాధ మల్లేష్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమం లో కొల్చారం మండల అధ్యక్షులు దయాకర్ గౌడ్, బూత్ అధ్యక్షులు రవి గౌడ్,యాదగౌడ్, నర్సాగౌడ్, చంద్రగౌడ్, ప్రవీణ్ గౌడ్ గ్రామ గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పంటలు ఎండిపోతున్నా.. పట్టించుకోరా?



- మెదక్ గడ్డ మీద గులాబీ జెండా ఎగరడం ఖాయం
- మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి ఘన విజయం ఖాయం
- నాడు ఫోన్ చేస్తే నీళ్లు వొచ్చేవి..నేడు
- మల్లనసాగర్ కొండపోచమ్మ ద్వారా.పూర్తి స్థాయిలో నీళ్లను విడుదల చేయాలి
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

రాయపోల్ మార్చి 23 (ప్రజా జ్యోతి); ఉమ్మడి మెదక్ జిల్లా అంటేనే బీఆర్ఎస్‌కు అడ్డా అని, ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి ఘన విజయం ఖాయమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు మండలంలోని కొత్తపల్లి లో విలేఖరుల సమావేశం లో మాట్లాడారు కలెక్టర్ గా ఎంతో పరిపాలన అనుభవం ఉన్న వెంకట్రామిరెడ్డికి మెదక్ ఎంపీ అభ్యర్థిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అవకాశం కల్పించడం జరిగిందన్నారు. తనకు ఎంపీ గా రెండు సార్ల అవకాశం ఇస్తే ప్రజల ఆశీర్వాదంతో ఘన విజయం సాధించడం జరిగిందన్నారు.ఎమ్మెల్యే ఎన్నికల్లో సైతం దుబ్బాకలో భారీ మెజారిటీతో దుబ్బాక నియోజకవర్గం ప్రజలు గెలిపించారన్నారు. త్వరలో జరుగబోయే ఎంపీ ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గం నుండి భారీ మెజారిటీ అందిస్తామన్నారు. పరిపాలన అనుభవం ఉన్న వెంకట్రామిరెడ్డికి పట్టం కడితేనే పార్లమెంటు లో మెదక్ ప్రజల గొంతు కైతాడన్నారు.. వెంకట్రామిరెడ్డి ని స్థానికేతరుడు అని విమర్శలు చేయడం సరికాదని, పార్లమెంటు ఎన్నికల్లో దేశంలో ఎక్కడి నుండైనా పోటీ చేసే అవకాశం ఉంటుందన్న విషయం వకీల్ సాబ్ కు తెలియదా అని ఆయన ప్రశ్నించారు.

### హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

ఎన్నికల హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.. దుబ్బాక నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు నీళ్లు అందించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించాలని, సత్వరమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వంను కోరినా చర్యలు శూన్యమన్నారు. గతంలో ఒక ఫోన్ చేయగానే కాలువలకు నీళ్లు విడుదల చేసే వారని, నేడు పంటలు ఎండిపోతున్నా పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.మెడ్డిగడ్డ వద్ద తాత్కాలిక ప్రాతిపదికన కాఫర్ డ్యాం ఏర్పాటు చేసి, నీళ్లు ఎత్తిపోసి రైతులకు నీళ్లు అందించాలన్నారు..రాజకీయాలు పక్కన పెట్టి దెబ్బతిన్న పిల్లర్లకు శాశ్వతంగా ఉండేటట్లు మరమ్మతు చేయించాలన్నారు. నీళ్ళు లేక ఇప్పటికే 15% పంట పొలాలు ఎండిపోయాయన్నారు. పంటలు పండాలి అంటే...ఇంకో 45 రోజులు నీళ్ళు అవసరము ఉంటాయన్నారు. పరిస్తితి ఇలాగే ఉంటె పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు..ఉన్న కాలువల ద్వారా పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేసి, మిగతా కాలువల పనులు పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.. రాజకీయ కోణంలో కాకుండా ప్రజల కోసం పని చేయాలని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమం రాయపోల్ మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ కొత్తపల్లి గ్రామ అధ్యక్షులు బుజ్జి తొగుట మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి రాయపోల్ మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కర్నాల సత్యానారాయణ జిల్లా యువజన నాయకులు ఇప్ప దయాకర్ కల్లూరు శ్రీనివాస్ పార్టీ సీనియర్ నాయకులు మధు యాదగిరి జాఫర్ పాషా అంజిరెడ్డి యాదగిరి గల్వ దయాకర్ రెడ్డి మాదాస్ మురళి గౌడ్ మాజీ సర్పంచ్ తిరుపతి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పిసిసి సభ్యులు కర్నే శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



పెద్ద శంకరంపేట ప్రజా జ్యోతి; నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలోని పీసీసీ సభ్యుడు కర్నే శ్రీనివాస్ జన్మదిన వేడుకల్లో పెద్ద శంకరంపేట్ మండల నాయకులు మరియు మండల మహిళల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు .శ్రీనివాస్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజలపై ఎప్పుడు దీవెనలు ఉండాలని పెద్ద శంకరంపేట్ మండల నాయకులు కార్యకర్తలు కోరుకున్నారు.. ఈ సందర్భంగా కర్నే శ్రీనివాస్ మాట్లాడుతూ ఇక్కడికి వచ్చి నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కేక్ కట్ కట్ చేయించి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. జన్మ దిన వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ నాయకులు రాయుని మధు సూదన్, రాజేందర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నారా గౌడ్ ,రవీందర్, సంగమేశ్వర్, ఆర్యన్ సంతోష్ కుమా ర్, మండల యూత్ ప్రెసిడెంట్ జైపాల్ గౌడ్, పట్టణ యూ త్ అధ్యక్షుడు భాను గౌడ్, విజయ్, మండల మహిళా అధ్యక్షురాలు భవాని, నరసింహ చారి ,తోపాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## అకాల వర్షల వల్ల పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

* రైతు హక్కుల సాధన సమితి సంగారెడ్డి జిల్లా ఎండి ఖలీల్



ఝరాసంగం, మార్చ్ 23( ప్రజా జ్యోతి న్యూస్ ) అకాల వర్షల వల్ల పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి పంటలు నష్టపోయిన రైతులకు తక్షణ సాయం కింద ఎకరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలి అని అన్నారు. తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి సంగారెడ్డి జిల్లా ఎండి ఖలీల్ అకాల భారీ వర్షాలతో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో ఝరా సంగం మండలం నాల్కల్ మండలం కోహిర్ మండలం జహీరాబాద్ మండలల్లో మొక్కజొన్న వేరుచెనుగా ఇతర చేతికి వచ్చిన పంటలు దెబ్బ తిన్నాయని పంటలు నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ ఎండి ఖలీల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రోజు పంట నష్టపోయిన రైతులకు తక్షణ సాయం కింద ఎకరానికి 12,000 రూపాయలు ఇవ్వాలని తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి సంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా జిల్లా సంగారెడ్డి ఇన్చార్జి ఎండి ఖలీల్ మాట్లాడుతూ అకాల వర్షం పడడంతో భారీగా గాలి దుమానంతో చేతికి వచ్చిన పంటలు దెబ్బ తిన్నాయని దీంతో రైతులు త్రివంగ నష్టపోయారని అన్నారు ప్రభుత్వం రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలని తక్షణ సాయం ఎకరాకు 12 వేల నష్ట పరిహారం ఇవ్వాలని తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి జిల్లా ఇంచార్జి ఎండీ. ఖలీల్ కమిటీ సభ్యులు కార్యదర్శి జానారెడ్డి సహ కార్యదర్శి జుబేర్ అడ్వకేట్ జీవన్ కుమార్ మహిళా అధ్యక్షురాలు ఎన్.పవిత్ర జహీరాబాద్ మహిళా అధ్యక్షురాలు ఎన్. రాధిక ఝరాసంగం ఇన్చార్జ్ ఎండి జహీరుద్దీన్, ఝరాసంగం మహిళా అధ్యక్షురాలు మమత కోహిర్ మండలం, ఇంచార్జ్ మునువారు పటేల్, మహిళా అధ్యక్షురాలు చంద్రగల మొగులంపల్లి మండలం. ఇంచార్జి భాస్కర్ రెడ్డి, నాల్కల్ మండలం, ఇంచార్జి ఎం నరసింహా రెడ్డి. మహిళా అధ్యక్షురాలు, వడ్ల సంగీత. నష్ట పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతారు

- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు నాయకత్వం లో ఉమ్మడి మెదక్ లో అద్భుతమైన మెజారిటీ తో గెలిచాం
- అదే పంథా తో మెదక్ పార్లమెంట్ అద్భుతమైన విజయం సాధిస్తాం
- ఈ నెల 27న 3వేల మంది తో సిద్దిపేట నియోజకవర్గ కార్యకర్తల సమావేశం
- బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ




సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి: మెదక్ పార్లమెంటు నియోజకవర్గం లోని ఆరు అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకున్న బిఆర్ఎస్ పార్టీకి మెదక్ పార్లమెంటు స్థానం గెలవడం నల్లేరు మీద నడకే అని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే హరీష్ రావు క్యాంపు కార్యాలయంలో శనివారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మోహన్ లాల్, పాల సాయిరాం, గుండు భూపేష్, యాదగిరి ,ఫక్రుద్దీన్ కలసి మీడియా సమావేశం లో మాట్లాడారు. ఈనెల 26 నుంచి మెదక్ పార్లమెంటు స్థానంలోని అన్ని నియోజకవర్గాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా 27న సిద్దిపేట పార్టీ జిల్లా కార్యాలయం పొన్నాల వద్ద సమావేశం నిర్వహిస్తున్నామన్నారు..చాలాకాలంగా ఉమ్మడి మెదక్ జిల్లాతో అనుబంధం ఉన్న మాజీ కలెక్టర్ ప్రస్తుత ఎమ్మెల్సీ వెంకటరామిరెడ్డి ని అభ్యర్థిగా ప్రకటించడం తమ పార్టీకి కలిసి వచ్చే అంశం అన్నారు.దీనికి తోడు అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకపోవడం తో ప్రజలు కాంగ్రెస్ పై విసిగెత్తి ఉన్నారన్నారు..రైతుబంధు పథకం వేలకు పెంచుతాం, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్‌లో నగదు తో పాటు తులం బంగారం ఇస్తాం, ఏకకాల రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ హామీలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్నప్పుడు మండుటల్లో మత్తల్లు దుంకాయని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలకు కనీసం తాగునీరు సాగునీరు అం దివ్వని స్థితిలో కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని దుయ్యబట్టారు. నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషితో మెదక్ పార్లమెంటు స్థానాన్ని టిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

- 27 నియోజకవర్గ కార్యకర్తల సమావేశం

ఈనెల 27న సిద్దిపేట బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం పొన్నాల వద్ద మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆధ్వర్యంలో 3వేల మంది పార్టీ కార్యకర్తల తో ఎంపీ ఎంపీ ఎన్నికల సన్నాహక సమావేశం జరగనుందని చెప్పారు. కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు, ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిలతోపాటు జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొని కార్యకర్తలకు పలు సూచనలు, సలహాలు ఇస్తారని వారు తెలిపారు.

## ఉగాది పురస్కారాలు -2024 పురస్కారాల ఎంపికకు ధరఖాస్తుల ఆహ్వానము

సిద్దిపేట్ల టౌన్ ప్రజాజ్యోతి : శ్రీ క్రోది నామ ఉగాది 2024 పురస్కారాల ఎంపికకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ అధ్యక్షులు లయన్ డా. ఇ ఎస్ ఎస్ నారాయణ మాస్టారు తెలిపారు. శనివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో మాట్లాడారు.

2024, శ్రీ క్రోది నామ తెలుగు సం ఉగాది పండుగ పర్వదిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని యావత్ భారత దేశంలోని వివిధ రాష్ట్రాలలోని, జిల్లాలో మారుమూల పల్లెలో, పట్టణాలలో మట్టిలో మాణిక్యల్లాగా దాగి వున్న కవుల, కళాకారుల, రచయితల, విద్యావంతుల, ఉపాధ్యాయుల, మేథావుల, వైద్యుల, సమాజ సేవకుల, ఆద్యాత్మిక, యోగ గురువులు, కార్మికుల, కర్షకుల, క్రీడాకారుల, ప్రతిభను, సేవలను గుర్తించి వారికి శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పురస్కారాన్ని ఇచ్చి ఘనంగా సన్మానించి సత్కరించి వారి ప్రతిభను, సేవలను ప్రోత్సాహించాలనే సదుద్దేశ్యంతో ప్రముఖ ఆల్ దిబెస్ట్ ఆర్ట్స్ అకాడమి (సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ] హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 7 2024 ఆదివారం హైదరాబాద్ లో 19 సంవత్సరాల "ఉగాది పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు.సమాజ సేవ, పర్యావరణ పరిరక్షణ, వృద్ధుల, వికాలంగుల, విద్యా, వైద్యం, సాహిత్యం, సంగీతం, నృత్యం, కళలు, క్రీడలు, కరాటే, ఆధ్యాత్మికం, వ్యవసాయం, ఉపాధి కల్పన, నాటకరంగం, టి.వి. సినీరంగాలలో సేవలందిస్తున్నవారు, ప్రతిభావంతులు పురస్కారాల ఎంపిక కొరకు వారి సేవాలను, ప్రతిభను, గురించి తెలియచేసే సర్టిఫికెట్స్, ఫోటోలు, పత్రికల క్లిప్పింగ్స్, గతంలో పొందిన పురస్కారాలు సర్టిఫికెట్స్ ఫోటోలు, జిరాక్స్ కాపీలతో పాటు 4 పాసు పోర్టు సైజు ఫోటోలను ధరఖాస్తుకు జత చేసి తేది 31-03-2024 లోపు మా ఆఫీసు అడ్రసు : ఆల్ దిబెస్ట్ ఆర్ట్స్ అకాడమి, డోర్ నెం. 1-20-164, గోకుల్నగర్, వెంకటాపురం, పోస్టు : తిరుమలగిరి, సికింద్రాబాద్ - 15 నకు పంపించవలసినదిగా కోరారు. మరిన్ని వివరాలకు సెల్: 9652347207 ను సంప్రదించగలరు. సమావేశంలో సంస్థ ఉపాధ్యక్షులు సూర్యతేజ సుబ్రనాథ్, ప్రధాన కార్యదర్శి సూర్య సుధా పాల్గొన్నారు.



## భాజపా సత్తా చాటుతాం

* రఘునందన్ రావును కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మురళి యాదవ్

ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి : మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు జన్మదిన సందర్భంగా వారిని శనివారం నాడు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అత్యధిక మెజార్టీ తో రఘు నందన్ రావును గెలిపించి భాజపా సత్తా చాటుతామని మురళి యాదవ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ సర్పంచ్ రమణారావు ముదిరాజ్, మండల అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, శక్తి కేంద్రం ఇంచార్జ్ రవి ముదిరాజ్, మాజీ సర్పంచ్ నాగేష్, అనుదీప్,అశోక్ , తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సందర్భంగాకా వత్తు నిర్వహించిన పోలీసులు



మనోహరాబాద్, మార్చ్ 23 (ప్రజాజ్యోతి) మండల కేంద్రమైన మనోహరాబాద్,కళ్ళకల్, గ్రామంలో ఎన్నికల దృశ్య పోలీసులు కా వత్తు నిర్వహించారు. శనివారం, ఫ్లాగ్ మార్చ్ తూప్రాన్ సిఐ కృష్ణ, ఆధ్వర్యంలో ఎస్సై శివానందం, మనోహరాబాద్ ఎస్సై కరుణాకర్ రెడ్డి, తో కలిసి మండల కేంద్రంలో కళ్ళకల్ గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ ఎన్నికలు ఉన్నందున ప్రజలు ఎవరు. భయపడకుండా ప్రలోబల గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని పోలీసులు తెలిపారు. ఎన్నికలో తొందర్లోనే నిర్వహిస్తున్న సందర్భంగా మండల కేంద్రమైన మనోహరాబాద్ లో కల్లకల్ గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ తూప్రాన్ సిఐ కృష్ణ ఆధ్వర్యంలో ఎస్సై శివానందం,మనోహరాబాద్ ఎస్సై కరుణాకర్ రెడ్డి, తూప్రాన్ మనోహరాబాద్ పోలీస్ సిబ్బంది ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మీడియా సెంటర్‌ను ప్రారంభించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్

సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి: లోక్ సభ ఎన్నికలు 2024 మీడియా సెంటర్ ను శనివారం ప్రారంభించారు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి.లోక్ సభ ఎన్నికల నేపథ్యం లో కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను శనివారం జిల్లా అదనపు కలెక్టర్ డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి శ్రీనివాస్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గత శాసనసభ ఎన్నికల సందర్భంగా మీడియా సెంటర్ ద్వారా నిర్వహించిన విధుల సమాచారాన్ని డిపిఆర్ రవికుమార్, డిఈ ఐ&పిఆర్ తిరుపతి నాయక్ లు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్,1950 డిస్ట్రిక్ట్ కాంటాక్ట్ సెంటర్ ను పరిశీలించి ఎన్నికల సంబంధించిన వివరాలను మీడియా సెంటర్ ద్వారా లోక్ సభ ఎన్నికల వివరాలను మీడియాకు అందించాలని, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలలో వచ్చే ఫేయిడ్ న్యూస్ ను మానిటర్ చేయాలని, 1950 డిస్టిక్ కాంటాక్ట్ సెంటర్ ద్వారా ఎన్నికల సంబంధం ఫిర్యాదులను స్వీకరించాలని, సివిజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిశీలించి ముగించేలా సంబంధిత ఎన్నికల అధికారులకు సమాచారం అందించాలని, సోషల్ మీడియాలో వచ్చే రాజకీయ సంబంధం అంశాలను ప్రత్యేకంగా పరిశీలించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రహమాన్, ఎలక్షన్స్ సూపరింటెండెంట్ మధుసూదన్ సమాచార శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమిద్దాం

చేవెళ్ల మార్చి 23(ప్రజా జ్యోతి):
యువత భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అత్తేలి అనంతరెడ్డి అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో భగత్ సింగ్ నగర్ కాలనీలో నవ యువ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సాయి కుమార్ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అత్తేలి అనంతరెడ్డి చేవెళ్ల ఎంపీటీసీ గుండాల రాములు పాల్గొని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువత భగత్ సింగ్ స్ఫూర్తితో ఉ



ద్యమాలు చేపట్టాలన్నారు. దేశ స్వాతంత్రం కోసం అతి పిన్న వయసులో ఉరుకంబాన్ని ముద్దాడిన విప్లవ యువ కిశోరలు భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్. స్వేచ్ఛ స్వతంత్రం కోసం బ్రిటిష్ వారిని గడగడలాడించిన విప్లవ వీరులు.ప్రతి ఒక్కరూ భగత్ సింగ్ ను స్మరించుకోవాల్సిన బాధ్యత ఎంతో ఉందన్నారు. ఆయన ఆశ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు బ్యాగరి శ్రీను, నవయువ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శివశంకర్, కృష్ణ నాయక్, ట్రెజరీ మల్లేష్, జనరల్ సెక్రెటరీ రామకృష్ణ, రాజు సత్య నారాయణ, వెంకటేష్, కుమార్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం,మహిళలు అన్ని రంగాలలో రణించాలి

శేరిలింగంపల్లి మార్చ్ 24 (ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ పీజేఆర్ ఫంక్షన్ హాల్ లో నాయకులు విద్య కల్పన ఏకాంత్ గౌడ్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా వారి మాట్లాడుతూ...ప్రజలు ప్రభుత్వానికి రుణపడి ఉంటారని,అన్ని వర్గాల అభివృది కోసం కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా ఇవ్వడం హర్షించదగ్గ విషయం అని,మహిళ సాధికారిత కోసం మహిళ పొదుపు సంఘాలకు నిధులు విడుదల చేయడం



ప్రభుత్వ పనితీరుకి నిదర్శనం అని ఆయన కొనియాడారు. మహిళ సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పని చేస్తుందని,రానున్న పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు,కూన సత్యం,భాషిపాక నాగమణి యాదగిరి,ఉప్పల విద్య కల్పనా ఏకాంత గౌడ్,ముకయ్య,వెంకటస్వామి సాగర్,ఆల్వాల భాస్కర్,లక్ష్మి,మారుమాముల మల్లేష్,మంజు యాదగిరి,దుర్గ రావు,నాగుల మల్లేష్,పరుశురాం,పద్మ,భూషయ్య,ఆల్వాల రమేష్,డీజే రాజు,సంధ్య రాణి,దయాకర్ రెడ్డి,శృతి,జితేందర్,అశోక్,రాజు,విమల్ శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## లెజెండ్ మారిగోల్డ్ విల్లాస్ ప్రజలు నిరసన

శేరిలింగంపల్లి, మార్చ్ 23 (ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి ల్యాండ్ లార్డ్,ఆర్డిబి లెజెండ్ కంపెనీలు సంయుక్తంగా నిర్మిస్తున్న లెజెండ్ మారిగోల్డ్ విలాస్ లో ల్యాండ్ లార్డ్ కంపెనీ ఆ కమ్యూనిటీ కి తాళం వేయడాన్ని లెజెండ్ మారిగోల్డ్ విల్లాస్ ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. శనివారం లెజెండ్ మారిగోల్డ్ విల్లాస్ లో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ వక్తులు మాట్లాడుతూ 2014 లో నిర్మాణాన్ని పూర్తి చేసుకున్న ప్రాజెక్టు లో ల్యాండ్ లార్డ్ మరియు ఆర్డిబి లెజెండ్ ఇరువురి మధ్య కొన్ని అవగాహన లోపల వలన ఆర్డిబి సంస్థ జిహెచ్ఎంసి నుండి ఓసి అప్లై చేయకుండా వెళ్లిపోయారు.తరువాత ప్రాజెక్టులో విల్లాస్ కొనుగోలు చేసుకున్న తాము ఫండ్స్ కలెక్ట్ చేసుకొని కమ్యూనిటీ ని డెవలప్మెంట్ చెలున్నామని, కానీ ల్యాండ్ లార్డ్ సంస్థ తనకు సంబంధించిన 11 విలాస్ కు ఎటువంటి మెంటనెన్స్ ఒక్క రూపాయి ఇవ్వకుండా, ఇక్కడే నివసిస్తున్న వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఇప్పటికే ఆ విషయమై పోలీసులకు పిర్యాదు కూడా చేశామన్నారు.కానీ పిర్యాదు ఇచ్చామని కక్ష్య పెంచుకున్న ల్యాండ్ లార్డ్ సంస్థ వారి వ్యక్తులతో ఎక్కడ నివసిస్తున్న వారిపై కేసులు పెట్టారు.ఈ క్రమంలో న్యాయస్థానం నుండి తమ మనుషులు ఎప్పుడైనా,ఎక్కడైనా తిరుగోచ్చని, వారికి సంబంధించిన విల్లాస్ లోకి ఎవరు రావొద్దని కోర్ట్ ఆర్డర్ ఇచ్చింది.దాంతో ల్యాండ్ లార్డ్ సంస్థ వారు కమ్యూనిటీ హాల్ కి తాళం వేసుకొని వెళ్లిపోయారు. ఇలాంటి వ్యక్తుల నుండి లెజెండ్ మరిగోల్డ్ లో ప్రశాంతంగా ఇళ్ళు కొనుక్కున్న వారు ఉండాలంటే ల్యాండ్ లార్డ్,వారి మనుషులు చేస్తున్న చర్యలను ఆపాలని పోలీసులను, జిహెచ్ఎంసి, ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ బి. వి శరత్ చౌదరి వైస్ ప్రెసిడెంట్ . వినోద్ జనరల్ సెక్రెటరీ. క్రాంతి సౌజన్య, లతా, ప్రియాంక, శరణ్య, ఉమాదేవి , శ్వేత కాలనీ వాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల హృదయాలు గెలిచిన గొప్ప నాయకుడు భారత ప్రధాని నరేంద్ర మోడీ

శేరిలింగంపల్లి,మార్చి23(ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం చందా నగర్ లోని క్రిస్టల్ గార్డెన్ లో బూత్ అధ్యక్షులు మరియు ఆపై స్థాయి నాయకులు,కార్యకర్తల సమావేశంలో చేవెళ్ల పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరు అయినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలు 30 సంవత్సరాలుగా అధికారం ఉన్నా లేకున్నా పోరాటం చేస్తున్నారు.వారి కష్టానికి తగిన ప్రతిఫలం దక్కే సమయం ఆసన్నం అయింది.45 రోజులు కార్యకర్తలు కష్టపడి చేవెళ్ల పార్లమెంట్ గడ్డపై కాషాయం జెండా ఎగిరెద్దాం. ఏ రాష్ట్రంలో అయితే బూత్ నిర్మాణం పటిష్టంగా జరిగితే బిజెపి గెలుపు తథ్యం. కాబట్టి నాయకులంతా బూత్ కమిటీ నిర్మాణం పైన దృష్టి పెట్టాలి. కాంగ్రెస్ పార్టీ చనిపోయిన ఇందిరా గాంధీ పేరు మీద ఓట్లు అడుగుతుంది కానీ బతికి ఉన్న సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేరు చెప్పి ఓట్లు అడిగే పరిస్థితి లేదు.కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు లేక పక్క పార్టీల నుండి అక్రమంగా అవినీతి చేసి పైసలు సంపాందించిన వారిని నిలబెడుతుంది. ఎన్నికల్లో సోషల్ మీడియా పాత్ర కీలకం. ప్రతి కార్యకర్త ఆక్టివ్ గా ఉ



ండాలి అని అన్నారు.
ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థి రవికుమార్ యాదవ్, అసెంబ్లీ ప్రభారీ గిరిమోని శ్రీనివాస్, కన్వీనర్ రాఘవేందర్ రావు,కో కన్వీనర్ మనిభూషన్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ నరేష్, నరేందర్ రెడ్డి,సురభి రవీందర్ రావు,ఓ బి సి మోర్చ జిల్లా అధ్యక్షులు నాగేశ్వర్ గౌడ్, ఎస్ టి మోర్చ జిల్లా అధ్యక్షులు హనుమంత్ నాయక్, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వసంత్ కుమార్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు మహిపాల్ రెడ్డి, అల్లూరి రామరాజు,మాజీ కార్పొరేటర్ నవత రెడ్డి, అన్ని డివిజన్ల అధ్యక్షులు రామ్ రెడ్డి, కృష్ణ, మాణిక్ రావు, శ్రీధర్, మదన చారీ,రాజు శెట్టి,



ఆంజనేయులు,నవీన్, భూపాల్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, నర్సింగ్,సీనియర్ నాయకులు అనంత రెడ్డి, రాధాకృష్ణ యాదవ్,ఎల్లేష్,శ్రీనివాస్ వెలగ బిజె వైఎం, ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జ్వలించే నిప్పు కనిక భగత్ సింగ్

### భగత్ సింగ్ ఉద్యమ స్ఫూర్తితో నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై పోరాడాలి

### పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాజేష్,సిపిఎం పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జ్ అల్లి దేవేందర్

చేవెళ్ల మార్చి 23(ప్రజా జ్యోతి):
జ్వలించే నిప్పు కనిక భగత్ సింగ్ అని భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో నూతన విద్యా విధానం 2020 రద్దుకై పోరాడాలని పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. రాజేష్ సిపిఎం పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ దేవేందర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు.
భగత్ సింగ్ 93 వర్ధంతి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమిద్దాం విద్య వైద్యం ఉపాధి ఉద్యోగ అవకాశాలపై మతోన్మాదం పై వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం విద్యను మొత్తం కాషాయికరించే కుట్రలో భాగంగానే నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చారని, ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో సిలబస్ లో స్వాతంత్ర సమరయోధుల చరిత్రను



తొలగించారని, అదేవిధంగా శాస్త్రీయంగా ఉన్నటువంటి పాఠ్యాంశాలను తొలగించి అశాస్త్రీయమైన పాఠ్యాంశాలను పుస్తకాలలో చేరుస్తున్నారని అన్నారు.పాఠ్యాంశాల్లో మతోన్మాదాన్ని మూఢత్వాన్ని పెంచే విధంగా విద్యా విధానాన్ని అవలంబిస్తుందని మండిపడ్డారు.భగత్ సింగ్ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని అదేవిధంగా నూతన జాతీయ విద్యా విధానం 2020 రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు బొజ్జి శ్రీకాంత్, న్యాలట అశోక్, కిరణ్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా గన్నోజు సంతోష్,గద్వాల యం.లక్ష్మీ నారాయణ రాజు..

### -జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మెహతాబ్ రాయ్ నుండి ఉత్తర్వులు

### -నియామక పత్రాన్ని అందజేసిన జాతీయ ఉపాధ్యక్షుడు డా. సుక్క డానియల్..

### -ఐడి కార్డులు అందజేసిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సగ్గు వేణుమాధవ్

కొత్తూరు మార్చి 23 (ప్రజా జ్యోతి)
జాతీయ మానవ హక్కులు మరియు సామాజిక న్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా గన్నోజు మహేష్ మరియు గద్వాల ఎం. లక్ష్మీనారాయణ రాజు నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు డాక్టర్ మెహతాబ్ రాయ్ నుండి నియామక ఉత్తర్వులు జారీ చేయగా..జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ సుక్కా డానియల్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సగ్గు వేణుమాధవ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కొమ్ము వెంకన్నబాబు ల చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ సుక్కా డానియల్ మాట్లాడుతూ.. మానవ హక్కులు మనందరి బాధ్యతఅని, మానవ హక్కులను మనం పరిరక్షించుకుందాం అని,మన భావితరాలకు ఆ ఫలాలను అందిద్దాంఅని, నేటి సమాజంలో మానవ హక్కుల గురించి అవగాహన లేని వారందరినీ చైతన్య పరచాల్సిన అవసరం మనపై ఎంతైనా ఉందని అన్నారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు మాట్లాడుతూ.. మానవ హక్కులను మనం తెలుసు కోవాలని, సామాజిక న్యాయం వైపు దృష్టి సారించి, సమాజంలో జరుగుతున్న మోసాలను, అసమానతలను, వివక్షలను అరికట్టే విధంగా జాతీయ మాన వ హక్కుల సంఘాన్ని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడే వారంతా అదే వారి హక్కుగా భావించి మనల్ని జీవితకాలం బానిసలుగా చేసుకునే ప్రమాదం అతి దగ్గరలోనే ఉందన్నారు. అందుకే మనం



సందర్భంగా కొత్తగా చేరిన సభ్యులు, గన్నోజు సంతోష్ లక్ష్మీనారాయణ రాజు లకు శుభాకాంక్షలు తెలియజేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ సగ్గు వేణు మాధవ్ మాట్లాడుతూ.. ఎలాంటి పరిస్థితులలోనైనా.. మనం, మనకు సంక్రమించే హక్కుల పట్ల సమగ్ర అవగాహనకు వచ్చి మనమంతా సమైక్యంగా మన హక్కుల సాధనకు ఉద్యమించకపోతే... ముందుగా మనకు సంక్రమించే సార్వజనిక మానవహక్కులు ఏంటో.. మనం తెలుసుకొని, వాటి పరిష్కార మార్గాలను అన్వేషించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ నాగరాజు, సెక్రటరీ జితేందర్ సింగ్ రానా, వైస్ చైర్మన్ యాదవ రెడ్డి, యూత్ లీడర్ అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి కల్పించేలా శిక్షణ తరగతులు

### -ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన విశ్వకర్మలు

### -విశ్వకర్మల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తాం

### - తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూర్ మార్చి 23 ప్రజాశజ్యోతి:-
తాండూర్ నియోజకవర్గ యువతకు స్కిల్ డెవలప్మెంట్ పై ప్రత్యేక తరగతులు నిర్వహించి వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తానని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రోజు తాండూరు మండలం ఖాంజాపూర్ గ్రామ శివారులోని బ్రహ్మంగారి గుట్ట దగ్గర విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో సన్మాన సభ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని విశ్వకర్మ సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వకర్మ సంఘం సభ్యులు ఇదివరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వెన్నంటి ఉన్నారని గుర్తు చేశారు. విశ్వకర్మ కులస్తులు ఆనాటి నుంచి నేటి వరకు కూడ వృత్తినే నమ్ముకుని వృత్తినే దైవంగా భావించే వారిన చెప్పారు. ప్రస్తుత కంప్యూటర్ యుగంలో సైతం టెక్నాలజీ ఎంత పెరిగినా విశ్వకర్మలు చేసే పనికి మంచి గుర్తింపు ఉందని పేర్కొన్నారు. గతంలో నిర్మించిన దేవాలయాలు, కోటాల నిర్మాణంలో కూడ విశ్వకర్మ లు చెక్కిన కళా నైపుణ్యాలు నేటికీ చెరగని ముద్ర వేసాయన్నారు. బ్రహ్మం గారి గుట్టకు అవసరమైన మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వ సహాయంతో పాటు తన సొంతంగా కూడా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. అదేవిదంగా నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు టాటా కన్సల్టెన్సీ సంస్థ ద్వారా స్కిల్ డెవలప్మెంట్ పై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ



కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కరణం పురుషోత్తం రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్, పెద్దేముల్ వైస్ ఎంపీపీ మధులత,పట్లోళ్ళ బాల్రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, బంటు మల్లప్ప, శ్రీనివాస్ చారి,సీనియర్ జర్నలిస్టు సంగమేశ్, విశ్వ కర్మ సంఘం నాయకులు , స్థానిక నాయకులు, కౌన్సిలర్లు ప్రభాకర్ గౌడ్, పలు గ్రామాల విశ్వకర్మ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఎంపీపీ విజయ జయపాల్ నాయక్

ఆమనగల్ ప్రతినిధి మార్చి 23 ప్రజా జ్యోతి
బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన వెల్దండ మండల్ ఎంపీపీ ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో వెల్దండ మండల ఎంపీపీ విజయ జైపాల్ నాయక్ మరియు వారి అణుచరులు



హైదరాబాద్ లోని ఎమ్మెల్యే గారి నివాసంలో టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్ మాజీ జెడ్పిటిసి వావిళ్ళ వెంకటమ్మ, సంజు యాదవ్, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## పుట్టిన రోజు సందర్భంగా నోట్ బుక్స్ పంపిణీ

చేవెళ్ల మార్చి 23(ప్రజా జ్యోతి):
చేవెళ్ల మండల కేంద్రంలో సిపిఐ కాలనీకి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు భాను కుమార్ తన కుమారుడు వరుణ్ పుట్టిన రోజు సందర్భంగా సత్య సాయి గ్రామర్ హై స్కూల్ తొమ్మిదో తరగతి విద్యార్థులకు జామెంట్రీ బాక్స్, ప్రీ ప్రైమరీ విద్యార్థులకు నోట్ బుక్స్ ను పంపిణీ చేశారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ... తన కుమారుని పుట్టినరోజు సందర్భంగా బుక్స్ పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. పుట్టినరోజు అంటే కేవలం కేక్ కట్ చేయడం కాదని ఇతరులకు ఉపయోగపడే పనులను చేయాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు పుట్టిన ఊరుకు పేరు తీసుకురావాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. నోట్ బుక్స్ పంపిణీ చేసిన భాను కుమార్ ను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో భాను కుమార్ కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఆమనగల్ ప్రతినిధి మార్చ్23 ప్రజా జ్యోతి
కడ్తాల గ్రామపంచాయతీ పరిధిలో బీఆర్ఎస్ నాయకులు కంబాలపల్లి జంగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహా రెడ్డి(%చీ% రెడ్డి) బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుటుంబానికి ఆసరాగా ఉంటామని అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తామని భరోసా కల్పించారు. జంగయ్య కుటుంబానికి 5000/- రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ప్రజల సంక్షేమం నిమిత్తం,నిరంతరం ప్రజల కోసం పనిచేస్తూ,



ప్రజల కష్టనష్టాల్లో తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు రాంచంద్రయ్య, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు,కంబాలపల్లి రాములు,నరసింహ్మా,గుడెపు మహేష్,కంబాలపల్లి అంజి,గురిగళ్ల కృష్ణ,ఒగ్గు జంగయ్య,రవి,శ్రీకాంత్,ప్రశాంత్,కరుణాకర్,దాసు, రాఘవ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల గడ్డపై మూడో సారి హ్యాట్రిక్ గా బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం

పరిగి, మార్చి 23 : (ప్రజా జ్యోతి)
పరిగి నియోజకవర్గం శనివారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్, చేవెళ్ల పార్లమెంట్ బి.ఆర్.ఎస్ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపుకి అందరూ కార్యకర్తలు కష్టపడి పని చేయాలని కార్యకర్తలును ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, కలే యాదయ్య, ఎమ్మెల్సీ వాణి దేవి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, కాసాని వీరేశ్ తో పాటు నియోజకవర్గం ముఖ్య నాయకులు పాల్గొని చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు చేవెళ్ల పార్లమెంట్లో గులాబీ జెండా ఎగురవేయాలని కార్యకర్తలను కోరారు.



## బాధిత పేద ప్రజలకు అండగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

- అనారోగ్య బాధితులకు మంత్రి శ్రీధర్ బాబు భరోసా
- లక్ష 30 వేల ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ల



**మంథని, మార్చి 23 (ప్రజా జ్యోతి)** ఐతెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గం మంథని మండల%శీ%లోని గుంజపడుగు గ్రామానికి చెందిన మంత్రి మొ%శీ%డయ్య కు 1.30 లక్షల ఎల్ ఓ సి మంజూరు చేయించి ఇప్పించారు. మంథని మండల పరిధిలోని గుంజపడుగు గ్రామానికి చెందిన మంత్రి మొండయ్య ఎడమ చెయ్యి సర్జరీకి సంబంధించిన( 1.30 లక్షలు) నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త%శీ% వీరికి 1 లక్ష 30 వేల రూపాయలు మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు శని వారం బాధిత కుటుంబ సభ్యులకు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. తమకు ఎల్ఓసి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## పార్టీ గేట్లు కాదు ప్రాజెక్టు గేట్లు తెరవాలి

- కాంగ్రెస్ నాయకులకు పుట్ట మధు హితవు - ఎండిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలే



**మంథని, మార్చి 23 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ గేట్లు కాదు ప్రాజెక్టుల గేట్లు తెరిచి రైతులను ఆదుకోవాలనీ పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పుట్ట మధు హితవు పలికారు. పార్టీ మారెటోళ్ల రైతుల గురించి ఆలోచన చేయాలన్నారు.ఎల్లంపల్లి, ఎస్సారెస్పీ ప్రాజెక్టుల్లో నీళ్లున్నా ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించకుండా పంటలు ఎండబెడుతున్న ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, స్థానిక పాలకులకే దక్కుతుందని అన్నారు.

**ఎండిన పంట పొలాలను పరిశీలించిన పుట్ట మధు**

శనివారం మంథని మండలం సూరయ్యపల్లి శివారులో ఎండిపోయిన పంటలను ఆయన పరిశీలించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల నీళ్లు తరలించుకుపోతున్నారని, స్థానిక రైతులకు చుక్క నీళ్లు ఇవ్వడం లేదని అప్పటి ప్రభుత్వాన్ని బదానం చేసిన కాంగ్రెస్ నాయకులు, పాలకులు ఈనాడు వాళ్ల ప్రభుత్వంలో నీళ్ల వాటాను ఎందికస్తలేరని ఆయన ప్రశ్నించారు. వర్షాకాలంలో పంటలు సాగు చేసిన రైతులకు యాసంగి పంటకు అవసరమైన సాగునీరు అందిస్తామని ప్రకటనలు చేశారని, స్థానిక నాయకులు తమ నాయకుడు అధికారులతో మాట్లాడాడని, ఇక నీళ్లు వస్తాయని ప్రచారం చేయడంతో రైతులు గంపెడంత ఆశతో పంటలు సాగుచేసుకున్నారని అన్నారు. తీరా సమయానికి ఒక్క చుక్క నీళ్ల అందించడం లేదని, నీళ్లు లేక పంటలు ఎండిపోతుంటే రైతులు ఆగమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక సాగునీటి ఇబ్బందులు ఉండవని చెప్పిన నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత యాసంగికి నీళ్లు ఇవ్వకుండా రైతులను మోసం చేశారని ఆయన విమర్శించారు. ఇటీవల కురిసిన వడగండ్ల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినట్లుగానే నీళ్లు రాక పంటలు ఎండిన రైతులకు సైతం నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్క రైతు నీళ్ల కోసం రోడ్డు ఎక్కిన చరిత్ర లేదని, చివరి ఆయకట్టుకు నీళ్లు అందించి పంటలను కాపాడిన చరిత్ర మాదేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెట్లు తెరిచామని, ఎవరైనా పార్టీలోకి చేరవచ్చని ప్రకటనలు చేస్తున్న పాలకులు రైతులకు భరోసా కల్పించేలా ప్రాజెక్టుల గేట్లు తెరువాలని ఆయన హితవు పలికారు. పార్టీ గెట్లు తెరిచే బదులు ప్రాజెక్టుల గేట్లు తెరిస్తే రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే రైతులకు అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు ముందుకు వస్తున్న నాయకులు రైతుల గురించి ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. అధికారం కోసం పదవుల కోసం ఆరాటపడవద్దని, రైతులకు సాగునీరు అందించడానికి కృషి చేయాలన్నారు. ఆనాడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రైతులకు పెట్టుబడి సాయం, నీళ్లు ఇచ్చి ఆదుకున్నాడని, ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎం ఇచ్చిందని, ఏం పని చేస్తుందని చెప్పుకోలేనిపరిస్థితి ఉందని ఆ పార్టీ నాయకులే చెబుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఈ ప్రాంత పాలకులు, ప్రభుత్వం రైతుల గురించి ఆలోచన చేయాలని, ఎండిన పంటలకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన ఈ సందర్బంగా డిమాండ్ చేశారు.

## కాకా కుటుంబాన్ని విమర్శించే స్థాయి గోమాసకు లేదు

- మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన బుద్ధి చెబుతాం
- ఐఎన్టీయుసీ నాయకుడు గుమ్మడి



**గోదావరిఖని, మార్చి 23 (ప్రజా జ్యోతి)** బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కు కాకా ను గాని ఆయన కుటుంబ సభ్యుల ను గాని విమర్శించే స్థాయి లేదని ఐ ఎన్ టి యు సి నాయకులు గుమ్మడి మండి పడ్డారు.శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గోమాస అవకాశ వాద రాజకీయాలకు మారు పేరని,కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ రాదనే పార్టీ ఫిరాయించి బిజెపి లో చేరారన్నారు. గోమాసను పీపుల్స్ వార్ చితక బాదారని,పోలీసులు తన సొంత గ్రామం నుంచి బహిష్కరించారని గుర్తు చేశారు.ఎన్నో ఏండ్ల నుంచి బిజెపి బలోపేతానికి కృషి చేస్తున్న అనేకమంది సీనియర్ నాయకులను కాదని చరిత్రహీనుడైన గోమాసకు పార్లమెంటు టికెట్ ఇవ్వడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎంపీ టికెట్ కోసం తిరగని పార్టీ లేదని అన్నారు. కాకా కుటుంబ సభ్యులు అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నారని, ఇప్పటివరకు పెద్దపల్లి నియోజకవర్గానికి ఏమి చేయని గోమాస ఇప్పుడు ఓట్ల కోసం కాక ఫ్యామిలీ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోమాసకు చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటు ఎన్నికలలో గెలిచి చూపించాలని గుమ్మడి సవాల్ విసిరారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోవాలని ,మరోసారి కాక కుటుంబంపై లేనిపోని విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని ,తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. విలేకరుల ఈ సమావేశంలో నాయకులు గడ్డం సతీష్, పంజా శ్రీనివాస్, చంద్రశేఖర్, శ్యాంసుందర చారి పాల్గొన్నారు.

## పిడమర్తికి కాంగ్రెస్ పార్టీ కంటోన్మెంట్ టికెట్ కేటాయించాలి

- మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు సంపత్

**గోదావరిఖని, మార్చి 23 (ప్రజా జ్యోతి)** ఉద్యమ నాయకులు డా.పిడమర్తి రవికి హైదరాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని మాదిగ జే ఏ సి జిల్లా అధ్యక్షులు అక్కపాక సంపత్ డిమాండ్ చేశారు.శనివారం గోదావరిఖని లో మాదిగ జేఏసి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ తెలంగాణలో మాదిగలను నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. ఎస్సి లో మాదిగలు 80 లక్షలు ఉండగా మాలలు 15 లక్షలు మాత్రమే ఉన్ననప్పటికీ మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.టి ఆర్ ఎస్ ప్రభుత్వంలో మాదిగలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మాదిగలకు న్యాయం జరుగుతుందని నమ్మి కాంగ్రెస్ గెలుపుకు కృషి చేస్తే కనీసం పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు తగిన స్థానం కలిపించకపోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం లో ముఖ్యపాత్ర పోషించిన విద్యార్థి ఉద్యమనాయకుడు డా.పిడమర్తి రవి కి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వాలని, మాదిగలకు జనాభా ప్రాతిపదికన రెండు పార్లమెంట్ టికెట్స్ కేటాయించి మాదిగల కు తగిన ప్రాధ్యాన్యత కల్పించి పెద్దపల్లి పార్లమెంట్ విషయంలో కాంగ్రెస్ పునరాలోచించి మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో సమావేశాలు నిర్వహిస్తామని, పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తామని,లేని పక్షంలో కాంగ్రెస్ అభ్యర్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని సంపత్ హెచ్చరించారు.మాదిగ జే ఏ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.వసంపల్లి ఆనంద్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు మామిడిపల్లి శ్రీనివాస్,సుందిళ్ళ సంతోష్,చిలుముల సంతోష్,నర్సింగ్,ధర్మయ్య,రాజయ్య,కుమార్,మహేందర్,రాంబాబు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

- స్వామి వారి ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకాలు
- ఆలయంలో యజ్ఞంను ప్రారంభించిన అర్చకులు





**మెట్ పల్లి ప్రతినిధి ( ఇబ్రహీంపట్నం) మార్చి 23 (ప్రజా జ్యోతి) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలోని అతిపురాతన శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శనివారం ఆలయంలో యజ్ఞ అర్చకులు చక్రపాణి నర్సింహమూర్తిచార్యులు స్వామివారి మూలవిరాటు,ఉత్సవమూ ర్తులకు పంచామృతాలతో అభిషేకాలుదనిర్వహించారు. ఆలయంలోని యజ్ఞ మండపంలో స్వామి వారిని అవహనం చేసి శాంతి యజ్ఞం ప్రారంభించారు. అనంతరంస్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలయ అర్చకులు మంత్ర రాజం శ్రీనివాస్చార్యులు, మంత్రరాజం జానకిరామకృష్ణ చార్యులు, మంత్రరాజం అరవింద్ కృష్ణా చార్యులు, సాము జినవిన్చార్యులు ,మంత్ర రాజం శ్రీహరిచార్యులు, అలయ కమిటీ చైర్మన్ అరెనరేంధర్, కుమ్మరిపెళ్ళి మల్లేష్, దోనికెన మహేందర్,కనపర్తి సురేష్ ,కట్కంనారాయణ,తులి, శ్రీధర్ ,రాధరపు ప్రవీణ్ ,బస మల్లేష్,బర్మ రాజు,గుడ్ల అశోక్, భూక్యా బాపులాల్, శంకర్, జితేందర్ , గంగారాం, చిన్న రాజం, రెడ్డి, లాస్మన్న భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గీతా కార్మికులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి

- వచ్చే నెల 27న హైదరాబాద్ ప్యారేడ్ గ్రౌండ్లో జరిగే గౌడ మహా గర్జనను విజయవంతం చేయండి
- గీతా కార్మిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీనియర్ న్యాయవాది చెర్లపల్లి ఆనంద్ గౌడ్



**మెట్పల్లి ప్రతినిధి మార్చ్ 23 ( ప్రజా జ్యోతి) :** గీత కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకొని గీత కార్మికుల జీవితాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచే విధంగా ఆదుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పైన ఎంతైనా ఉందని, వచ్చే నెల 27న ప్యారేడు గ్రౌండ్లో జరిగే గౌడ మహాగర్జనను గీత కార్మికులు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని రాష్ట్ర గీత కార్మిక ఉపాధ్యక్షుడు సీనియర్ న్యాయవాది చర్లపల్లి ఆనంద్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం అమీర్ పేట్ టూరిజం ప్లాజ లో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణరావు గౌడ్ అధ్యక్షతన జరిగిన గీతా కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం గౌడ కులస్తుల పట్ల శ్రద్ధ చూప లేదని అనేకంగా ఇబ్బందుల పాలు చేసిందన్నారు. అంతేకాకుండా గౌడ కులస్తులకు ఏలాంటి సౌకర్యాలు కూడా పెంచలేదని ఆయన పేర్కొన్నారు. గౌడ కులస్తులకు పూర్తి మొత్తంలో ఎక్స్గ్రేషియా చెల్లించాలని, గౌడ కులస్తుల భద్రత కొరకు సేఫ్టీ మోకు తాడును గౌడ కులస్తులకు ఇచ్చి ఆదుకోవాలన్నారు. గౌడ కులస్తుల కొరకు అహర్నిశలు శ్రమిస్తామని ఈ సందర్భంగా అన్నారు. సర్వాయి పాపన్న విగ్రహాన్ని ప్రభుత్వం వెంటనే ప్రతిష్టాపించాలని కోరారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణరావు గౌడ్ మాట్లాడారు గీత కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తనను కలిసినట్లైతే గీతా కార్మికులకు పూర్తిగా న్యాయం చేస్తానని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక జనరల్ సెక్రెటరీ ప్రశాంత్ గౌడ్ ఉపాధ్యక్షుడు ప్రతాప్ లింగం గౌడ్ లతోపాటు వివిధ జిల్లాల గౌడ అధ్యక్షులు ఉపాధ్యక్షులు జనరల్ సెక్రెటరీ తో పాటు గీత కార్మికులు పాల్గొన్నారు.

## వేములవాడ, ధర్మపురి నియోజకవర్గాలకు సాగు నీరందించాలి

- ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్
- సీఎం రేవంత్ రెడ్డికి వినతి





**వేములవాడ, మార్చి 23, (ప్రజాజ్యోతి):** వేములవాడ, ధర్మపురి నియోజకవర్గాలకు సాగు నీరందించాలని ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ లు సీఎం రేవంత్ రెడ్డికి విన్నవించారు. సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ కు ఫోన్ చేశారు. అనంతరం మంత్రి ఉత్తమ్ ను ఆది శ్రీనివాస్,అడ్లూరి లక్ష్మణ్ లు కలిసి స్థానిక పరిస్థితులను వివరించారు. రైతుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. రైతులకు వెంటనే సాగునీరు అందించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టం వాటిల్లిన రైతన్నలకు ప్రభుత్వం తరఫున చేయూతనందించాలని సూచించారు. వెంటనే స్పందించి ఎల్లంపల్లి ప్రాజెక్టు జలాలు వేములవాడ, ధర్మపురి రెండు నియోజకవర్గాలకు తక్షణమే అందేలా చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్(సీ.ఈ)ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. సమస్య ఉందని తెలపగానే సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు నియోజకవర్గ రైతుల పక్షాన వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులకు వ్యవసాయ రంగంపై అవగాహన కలిగి ఉండాలి

- పాఠశాల డైరెక్టర్ భూసారపు రవీందర్



**సుల్తానాబాద్ మార్చ్ 23( ప్రజా జ్యోతి)** విద్యార్థులకు చదువుతో పాటు వ్యవసాయ రంగంపై కూడా అవగాహన అవసరమని వివేకానంద పాఠశాల డైరెక్టర్ భూసారపు రవీందర్ అన్నారు. స్థానిక వివేకానంద పాఠశాలలోని విద్యార్థులకు ప్రతి నెల ఒక వినూత్న కార్యక్రమంలో భాగంగా శనివారం విద్యార్థులకు పంటల గురించి రైతు ఔన్నత్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ రవీందర్ మాట్లాడుతూ పంటలు ఎలా పండుతున్నాయి. వాటిని రైతులు ఏ విధంగా పండిస్తున్నారు, ఆహారం ఎలా వస్తుంది, అనే దానిపై క్షేత్ర స్థాయిలో విద్యార్థులకు వివరించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులతో పాటు పలువురు పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ



**కథలాపూర్, మార్చి 23(ప్రజాజ్యోతి):** తాండ్రియాల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీ మహిళలకు, యుక్త వయస్సు మహిళలకు బాలికలకు, అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క మహిళలు రాగులు, సజ్జలు, కొర్రలు, మొదలగు త్రుణ ధాన్యాలలో ఐరన్ పిండిపదార్థాలు అధికంగా లభిస్తాయని తెలిపారు. చిరుధాన్యాలను తప్పనిసరిగా మహిళలందరూ స్వీకరించి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రవీందర్, అంగన్వాడీ టీచర్లు వనిత, వరలక్ష్మి, రమ, గర్భిణిలు స్త్రీలు, బాలింతలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

- యూత్ కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్



**- కరీంనగర్, మార్చి 23, (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ..2014లో తెలంగాణ వచ్చిన తర్వాత కాంగ్రెస్ చాలా గడ్డు కాలము ఎదుర్కొన్నదిని, అప్పుడు జెండా పట్టేవాడు, మోసేవాడు ఓన్లీ కార్యకర్తలే ఉన్నారన్నారు. నాయకులందరూ టీఆర్ఎస్ కు వెళ్లిపోయారని గుర్తు చేశారు. గత పది సంవత్సరాలలో ఎన్నో నిర్బంధాలు ఎన్నో అక్రమ అరెస్టులు, ఎన్నో అక్రమ కేసులు నమోదయ్యాయని, అధికార పార్టీ దౌర్జన్యాలు, బెదిరింపులకు గురిచేసిన భయపడకుండా ఎత్తిన జెండా దించకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పార్టీ అధికారంలో రావడం కోసం ఎన్నో త్యాగాలు చేశారన్నారు. కార్యకర్తలు పార్టీ కష్ట కాలంలో పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన ధర్నాలు, రాస్తా రోకోలు నడిపించారన్నారు. కార్యకర్తల కష్టాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, బీసీ మరియు ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మర్చిపోకుండా సముచిత స్థానం ఇవ్వాలని కోరారు. వారి వారి కష్టానికి అర్హతలను బట్టీ తగిన నామినేటెడ్ పోస్టులను కరుడ గట్టిన కాంగ్రెస్ కార్యకర్తలను భర్తీ చేయాలని అన్నారు. ఇతర పార్టీల నుండి వచ్చిన వారు సీనియర్ నాయకులు మాజీ నాయకులు అని రాసుకుంటున్నారని, భు- కబ్జా దారులను, దొంగలను పార్టీలో చేర్చుకోవద్దని సూచించారు. ఫిరాయింపుదారులకు ఎలాంటి నామినేటెడ్ పోస్టులు కానీ పార్టీ పదవులు ఇవ్వవద్దని విన్నవించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అమీర్, ఇమ్రాన్, రోడ్ల సతీష్, వసీం, పోరండ్ల రమేష్, దన్నా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత సోషల్ మీడియాకి, మత్తు పదార్థాలకు బానిస కావద్దు

- చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్






**కరీంనగర్, మార్చి 23, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ బ్యాంకు కాలనీలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని ఒక్సీ డిడియుజికేవై స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ పొందుతున్న యువత కు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని, స్మార్ట్ ఫోన్, సోషల్ మీడియా ద్వారా యువత ఏ విధమైనా ఇబ్బందులు ఎదురుకుంటాన్నారో అవగాహన కలిపించారు. వాట్సాప్, ఇంస్టాగ్రామ్, స్నాప్ చాట్, యూట్యూబ్, రీల్స్ కి ఎక్కువగా అలవాటు పడి సమయం అంత వృధా చేసుకుంటున్నారు అని అన్నారు. ప్రస్తుతం ఉన్న సాంకేతికతలో అనేక మార్పులు వస్తున్నాయని, అవి అన్ని కూడా యువత కు సరైన అవగాహన లేక మోసపోతున్నారు అని అన్నారు. 16 నుండి 21 సంవత్సరాల యువత ఎక్కువగా వివిధ అంశాల గురించి ఇంటర్నెట్ లో వెతుకుతారని, అలాంటి సందర్భంలో వివిధ జాబ్, డిస్కౌంట్ కు సంబంధించిన వాటికి ఆకర్షతులు అయి చెడు మార్గంలో వెళ్తున్నారు అని అన్నారు. ఆలా కాకుండా మంచి పుస్తకాలు చదువుతు, స్కిల్స్ డెవలప్ చేసుకొని మంచి మార్గంలో వెళ్ళాలి అని అన్నారు. సినిమాలు, స్నేహితుల ప్రభావంతో మత్తు పదార్థాలకు బానిస అయి జీవితాలను నాశనం చేసుకోవద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంటర్ మేనేజర్ మమత, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కేసు వర్కర్ సాయికిరణ్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ సిబ్బంది జ్యోతి, రాములు, అనూష, హరిప్రసాద్ శ్రీనివాస్, యువత తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి సంరక్షకుడిగా మోదీ

ఇల్లందు, మార్చి 23, ప్రజాజ్యోతి:
దేశ ప్రజలకు మోదీ సంరక్షకుడిగా ఉండడం వల్లనే ప్రజలు ధైర్యంగా జీవనం కొనసాగిస్తున్నారని మాజీ యంపి, మహబూబాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ప్రొ. సీతారాం నాయక్ అన్నారు. శనివారం స్థానిక బీజేపీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అప్ కి బార్ 400 బహార్ అనే నినాదంతో బీజేపీ ఎన్నికల్లో ముందుకు సాగడం జరుగుతుందని తెలిపారు. తాను తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో పాల్గొనడం జరిగిందని, రాష్ట్ర ఏర్పాటులో తన భాగస్వామ్యం కూడా ఉందని పేర్కొన్నారు. 2014 పార్లమెంట్ ఎన్నికల్లో ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వడంతో విజయం సాధించినట్లు తెలిపారు. తనపై ఎలాంటి మచ్చ లేకుండా మహబూబాబాద్ పార్లమెంట్ అభివృద్ధి కోసం కృషి చేశానని, 2019 ఎన్నికల్లో తనకు తిరిగి అవకాశం ఇవ్వలేదన్నారు. తాను ప్రాంతీయ పార్టీలో ఉండడం వల్లనే ఆదరణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ఆదినాయకత్వం నాయక్ సేవలు అవసరమని చెప్పిన వ్యక్తి నాకే టికెట్ ఇవ్వలేదని




తెలిపారు. తాను బిఆర్ఎస్ కు ద్రోహం చేయలేదని, పార్టీ తనకు ద్రోహం చేసిందన్నారు. మార్చి 7న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తనకు ఫోన్ చేసి ఉద్యమంలో మీ కృషి మరువలేనిదని, మీ హయాంలో మంజూరైన ములుగులోని గిరిజన యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానించినట్లు గుర్తు చేశారు. మాయని మచ్చ లేని తాను బిజెపి లోకి వస్తే మంచిదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరినట్లు తెలిపారు. దేశంలో 720 ఎస్టి తెగలు ఉన్నాయని, ఆదిలాబాద్ యంపి టికెట్ ఎస్టి కోయకు, మహబూబాబాద్ యంపి టికెట్ ఎస్టి లంబాడాకు కేటాయించడం జరిగిందన్నారు. తాను యంపిగా ఉన్న సమయంలో 2 ఏకలవ్య పాఠశాలలు, మహబూబాబాద్ లో పాస్ పోర్టు ఆఫీస్ ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రాంతీయ పార్టీలో ఉంటేనే నిరంతరం పార్లమెంట్ అభివృద్ధి కోసం కృషి చేశానని, కేంద్రంలో అధికారంలో ఉండే బిజెపి పార్టీలో ఉంటే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నా వారెందరో ఉన్నారని పేర్కొన్నారు. బిజెపి నాయకులు, పార్లమెంట్ పరిధిలోని ప్రజలందరూ సమిష్టిగా కృషి చేసి తనను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పార్లమెంట్ ఇంచార్జ్ నూకల వెంకట నారాయణ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ బాలగాని గోపికృష్ణ గౌడ్, సేనా పతి మురళీకృష్ణ, పట్టణ, మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలే నేటి దేశ నిర్మాణానికి పునాదులు

ఇల్లందు, మార్చి 23, ప్రజాజ్యోతి:
అమరుల త్యాగాలే నేటి దేశ నిర్మాణానికి పునాదులని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. పోలారపు పద్మ అన్నారు. శనివారం చరిత్ర శాఖ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతిని అమరవీరుల దినంగా ఘనంగా నిర్వహించి, భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవుల చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భరతమాత దాస్య శృంఖలాల విముక్తి కోసం దేశంలో ఎందరో



యువకులు ప్రాణ త్యాగం చేశారని అటువంటి వారిలో తమదైన ముద్ర వేసినటువంటి వ్యక్తులు భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవు లని కొనియాడారు. వారి మరణాంతరం దేశంలో యువత, జాతీయ నాయకులు బ్రిటిష్ వారి పట్ల మరింత తీవ్ర వ్యతిరేకతను ప్రదర్శిస్తూ దేశం నుండి బ్రిటిష్ వారిని వెళ్లగొట్టడానికి అనేక రూపాలలో చేసిన పోరాటాల ఫలితంగా స్వాతంత్రం వచ్చిందన్నారు.
ఈ కార్యక్రమంలో నిర్వాహకులు జి శేఖర్, టి. రాజు, వైస్ ప్రిన్సిపల్ ఎస్. బిందుశ్రీ, ఐక్యు ఏసి కోఆర్డినేటర్ కె. కిరణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కన్వీనర్ టి.రాజు, బి. చెంచురత్నయ్య బి.సరిత, టి. సురేందర్ , యం.రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుండాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా తిరుపతి

గుండాల, మార్చి 23, ప్రజాజ్యోతి :
గుండాల మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా యాసారపు తిరుపతి (ప్రజాజ్యోతి ), కార్యదర్శిగా తవిడిశెట్టి నాగరాజు( దిశ)ను ప్రెస్ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ నూతన కమిటీనీ ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులుగా కోడూరు పాప చారి(ప్రజాపక్షం), ఉపాధ్యక్షులుగా ఎండి యాకూబ్(సూర్య), సహాయ కార్యదర్శిగా మార్తా



రామకృష్ణ(వార్త) లను ఎన్నుకున్నారు. వీరితోపాటు కమిటీ సభ్యులుగా యాసారపు యాకయ్య (సాక్షి), మాచర్ల రంజిత్ (ఆంధ్రజ్యోతి), గడ్డం నారాయణ (వి6 వెలుగు), పెండేకట్ల సత్యం (నమస్తే తెలంగాణ) జాడి రాజు (ఈనాడు,) సారంగపాణి (ఆంధ్రప్రభ), జావిద్ (నవతెలంగాణ ),రాచకొండ సంతోష్ (మన తెలంగాణ), మాచర్ల వంశీ రాజ్ (జనం సాక్షి) ఊకే రామకృష్ణ (నవ భూమి) తదితరులను ఎన్నుకున్నారు.

## 27న కుర్నవల్లిలో ఆంజనేయ స్వామి, బొడ్రాళ్ళ ప్రతిష్టా మహోత్సవాలు

తల్లాడ, మార్చి 23 (ప్రజా జ్యోతి న్యూస్):
లితల్లాడ మండలంలోని కుర్నవల్లి గ్రామంలో వేంచేసి ఉన్న స్వయంభు శ్రీశ్రీశ్రీ వేంకటచలపతి స్వామి వారి దేవాలయంలోఆంజనేయస్వామి ప్రతిష్ట, శ్రీ అభయాంజనేయ స్వామి, విగ్నేశ్వర స్వామివార్ల నాభిశిలలు (బొడ్రాళ్ల) ప్రతిష్ట



మహోత్సవాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ బొడ్రాళ్ల ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా 25వ తేదీ నుండి ఆలయంలో పూజారుల ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 27న ఉదయం 9 గంటల 45 నిమిషాలకు వేలాదిమంది భక్తుల నడుమ బొడ్రాళ్ల ప్రతిష్ట మహోత్సవం వైభవంగా జరుగుతోందని అన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం, తీర్థ ప్రసాదములు సేకరణ ఉంటుందని అన్నారు. ఈ ప్రతిష్ట మహోత్సవంలో భక్తులందరూ పాల్గొని విజయవంతం చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

## బదిలీపై వెళుతున్న జె.వి.ఆర్ మైన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కు సత్కారం

సత్తుపల్లి, మార్చి 24:(ప్రజా జ్యోతి)
సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ మైన్ ప్రోజెక్ట్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తించి సాధారణ బదిలీపై కొత్తగూడెం సింగరేణి కార్పొరేట్ కు బదిలీ అయిన వెంకటాచారికి జే.వి.ఆర్ మైన్ సెక్యూరిటీ సిబ్బంది స్థానిక గెస్ట్ హౌస్ లో ఘన సత్కారం ఏర్పాటు చేశారు. నూతన జె.వి.ఆర్ మైన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, కిష్టారం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి నరసింహారావు, ఎస్.ఓ.యం పి.నరసింహారావు సమక్షంలో సెక్యూరిటీ సీనియర్ ఇన్స్పెక్టర్ ఆజాముద్దీన్ తన సిబ్బందితో వెంకటాచారిని శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా కార్మికుల పట్ల ప్రవర్తన తీరు, కార్మికుల మౌలిక సదుపాయాలు, బొగ్గు వెలికితీతలో ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటాచారి కనపర్చిన ఉన్నతమైన తీరును సిబ్బంది కొనియాడారు. ఈ కార్యక్రమంలో జమేదర్ శ్రీనివాసరావు, మల్లేష్, సెక్యూరిటీ సిబ్బంది రవీందర్ రెడ్డి, కె.వి.వి సత్యనారాయణ, జోసెఫ్, కనకయ్య, సుధాకర్, పెరుగు రాంబాబు, కుమార్ ప్రైవేట్ సూపర్వైజర్లు గుర్రం రామకృష్ణ, కొక్కెర గడ్డ నగేష్, పాలకుర్తి సుందర్ రావు ప్రభుత్వ మరియు ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మార్చి 23, ప్రజాజ్యోతి
జిల్లా పోలీస్ సిబ్బందికి వారం రోజులపాటు జరిగిన గ్రేహౌండ్స్




ప్రత్యేక శిక్షణా ముగింపు కార్యక్రమం శనివారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ శిక్షణను సుమారుగా 150 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది పొందారు. ముందుగా ఓఎస్డి సాయి మనోహర్ పోలీస్ అధికారులకు, సిబ్బందికి వారం రోజులు పాటు జరిగిన ఈ శిక్షణ షెడ్యూల్ ను ఎస్పీకి వివరించారు. అనంతరం ఎస్పీ ఈ శిక్షణలో వారం రోజులుగా పాల్గొని నేర్చుకున్న కొత్త విషయాలను గురించి మెలకువలను గురించి అధికారులను, సిబ్బందిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. జిల్లా పోలీసు అధికారులకు,సిబ్బందికి వారం రోజులు పాటు ప్రత్యేక శిక్షణను అందించిన గ్రేహౌండ్స్ ట్రైనింగ్ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు, చెక్పోస్ట్ ల వద్ద



విధులు,వాహనాల ముమ్మర తనిఖీ ఇతర పోలీస్ సంబంధిత విధుల నిర్వహణ కొరకు ఈ ప్రత్యేక శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం రోజువారి విధులకు సంబంధించి అధికారులు మరియు సిబ్బందికి తలెత్తుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అట్టి సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని వారికి తెలియజేసారు.పోలీస్ శాఖలో బాధ్యతగా, నిబద్ధతో పనిచేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్,ఆపరేషన్స్ ఆర్ఐ లాల్ బాబు మరియు ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి మార్చి 23 ప్రజా జ్యోతి:
పదో తరగతి పరీక్షల నిర్వహణ జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ శనివారం క్షేత్ర



స్థాయిలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్థానిక నిర్మల్ హృదయ్ హైస్కూల్ లో ఏర్పాటుచేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో వైద్య శిబిరం, త్రాగునీరు, కనీస మౌళిక సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించారు. ఎండల దృష్ట్యా వైద్య శిబిరం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఎక్కడ పొరపాట్లకు తావివ్వకుండా నిబంధనల మేరకు పరీక్షల నిర్వహణ చేయాలన్నారు. పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు. మొబైల్ ఫోన్లు కేంద్రంలోకి అనుమతించవద్దని, విద్యార్థులతోపాటు, సిబ్బందిని ఫ్రిస్కింగ్ చేపట్టి, తనిఖీ తర్వాతనే అనుమతించాలని ఆయన తెలిపారు. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా వుంటూ, అన్ని భద్రతా చర్యలు చేపట్టాలన్నారు.
ఈ సందర్భంగా పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ బి. శ్రీదేవి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు ఉన్నారు.

## డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామాలను పరిశీలించిన ఐపిడిఏ పిఓ ప్రతీక్ జైన్

బూర్గంపహాడ్, మార్చి 23, ప్రజాజ్యోతి:
సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని వార్డులలో సేకరిస్తున్న తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులలోనే వేసే విధంగా గ్రామపంచాయతీ సిబ్బంది , సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మరియు గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ప్రతి క్ జైన్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శనివారం నాడు సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయము, డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనం మరియు నర్సరీ, వైకుంఠధామం వార్డులలో జరిగే పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచంలోనే పేరు గాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలానికి, ఇతర రాష్ట్రాల నుండే కాకుండా వివిధ జిల్లాల నుండి ప్రతిరోజు భక్తులు నలువైపుల నుండి సారపాక మీదుగా అధిక సంఖ్యలో భద్రాచలంకు వెళ్తుంటారని, అందుకు సారపాక గ్రామపంచాయతీ వార్డులతో పాటు రోడ్డు వైపు కూడా చెత్త ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా, ప్రతిరోజు శుభ్రం చేసి డంపింగ్ యార్డ్ లో వేయాలని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డ్ చెత్త వేయడానికి సరిపోనందున, డంపింగ్ యార్డ్ యొక్క పరిధి పెంచడానికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని ఈఓకు ఆదేశించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రతిరోజు తప్పనిసరిగా గ్రామపంచాయతీ సిబ్బంది వార్డులలోని చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని, గ్రామపంచాయతీ అధికారులు ప్రతిరోజు గ్రామపంచాయతీ సిబ్బంది ఉదయం పూట వార్డులలో తిరిగి చెత్తని ఏ విధంగా సేకరిస్తున్నది పర్యవేక్షిస్తూ ఉండాలని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన చెత్త అత్యధిక శాతం పేరుకుపోయే అవకాశం ఉండి దోమలు ప్రబలి అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున, ప్రతిరోజు డ్రైనేజీలు శుభ్రం చేస్తూ ఉండాలని అన్నారు. సారపాక లోని పల్లె ప్రకృతి వనం నర్సరీ సందర్శించి మొక్కలకు



ప్రతిరోజు నీళ్లు పోసి వాటి సంరక్షణ బాధ్యత చూడాలని ఆయన అన్నారు. అనంతరం వైకుంఠధామం మరియు వార్డులలో చేపడుతున్న పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో మహేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క.

చింతకాని.
మార్చి 23 ప్రజా జ్యోతిరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక శాఖ విద్యుత్ ప్రణాళికా శాఖ మాత్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి సిఫారసు



మేరకు మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన 8 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు శనివారం నాడు అందజేసినారు చెక్కులు అందుకున్న వారిలో కంభం సునీత కు 24000 వేల రూపాయలు సూరబోయిన వినాయకు 35 వేల మార్క పూడి నవ్యకు 55000 వేలు బైరు పర్వతాలకు 35 వేల రూపాయలు కంభం మాధవకు 19,000 వేల రూపాయలు దేవర అచ్చమ్మకు 17వేల రూపాయలు కామిశెట్టి శివరామకృష్ణ కు 30 వేల రూపాయలు చెక్కులను అందుకున్నారు ఈ కార్యక్రమంలో8 నాగేశ్వరరావు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం మండల కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య కాంగ్రెస్ నాయకులు ముత్తినేని వెంకటేశ్వరరావు కంభం నాగేశ్వరరావు కంభం నాగయ్య వెచ్చ మంగయ్య తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా లబ్ధిదారులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారికి కృతజ్ఞతలు తెలియజేసినారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో హిందూ మతోన్మాదనికి కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా యువత తిరుగుబాటుకు సిద్ధం కావాలి

భారత కార్మిక సంఘాల సమైక్య ఐ ఎఫ్ టి యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ వెంకన్న


కూసుమంచి మార్చి23 ప్రజా జ్యోతి
భగత్ సింగ్, రాజ్ గురు,సుఖదేవ్ ల 93 వ వర్ధంతి సందర్భంగా భారత కార్మిక సంఘాల సమైక్య ప్రగశీల యువజన సంఘం



పివైఎల్ పీ.డీ.ఎస్.యూ.రాష్ట్ర కమిటి పిలుపుమేరకు ఈ నెల 15 నుంచి 30 వరకూ వర్ధంతి వారోత్సవాలు ఖమ్మం జిల్లాలో కూసుమంచి మండలంలో పాలేరు గ్రామంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుక దేవ్ 93 వ వర్ధంతి సందర్భంగా పివైఎల్ జెండా ఆవిష్కరణ చేసి సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పాలేరు డివిజన్ ర్యదర్శికామ్రేడ్ బజ్జూరి వెంకట్రాంరెడ్డి ఐ ఎఫ్ టు యు ఖమ్మం జిల్లా కార్యదర్శి ఐ వెంకన్న ముఖ్య వక్తలుగా పాల్గొని మాట్లాడుతూ హిందూ మతోన్మాద పాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా యువత తిరుగుబాటుకు సిద్ధం కావాలి అని పిలుపునిచ్చారు. ఈ దేశంలో స్వేచ్ఛ, స్వాతంత్యం కోసం ప్రజలందరూ సమనత్వాపు జీవితం జీవించాలని బ్రిటీష్ వలస పాలనకు వ్యేతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలో తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన విప్లవ వీరులు కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్గురు, సుఖదేవ్, లు అన్నారు. ఉరికొయ్యలను ముద్దాడి ఈ దేశ యువతరానికి ఆదర్శంగా నిలిచారన్నారు. వారి స్ఫూర్తి ఈ దేశానికి అవసరం అని అన్నారు. హిందూ మతోన్మాద ఫాసిస్టు విధానాలకు కార్పొరేటర్లు కు వ్యతరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్,93 వ వర్ధంతి వారోత్సవాలను జరుపుకోవడం అత్యంత ప్రధానమైంది అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ రైతాంగ వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మతోన్మాద బిజెపి పార్టీకి ఫాసిస్టు నరేంద్ర మోడికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈకార్యక్రమంలో భత్తు ల రాంబాబు, బత్తుల ఉప్పయ్య, దోమల వెంకన్న, చాపల రామయ్య, చాపల వెంకన్న, నరేష్ కృష్ణతదితరులు పాల్గొన్నారు.


## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ను కలసిన మేదరి టోనీ

కారేపల్లి,మార్చి 23, ప్రజాజ్యోతి:
ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగరి ప్రీతం పుట్టినరోజు వేడుకలు శనివారం హైదరాబాదులో ఘనంగా జరిగాయి. ఈ పుట్టినరోజు వేడుకలకు కారేపల్లి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి టోనీ,జిల్లా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బొడ్డు బొందయ్యతోకలిసి వారి నివాసంలో శాలువ కప్పి,కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని దీవించారు.ఈ పుట్టినరోజు వేడుకల్లో యువ నాయకులు నవీన్,తదితరులు పాల్గొన్నారు.




## మధిరలో పోలీసుల పనితీరు భేష్

మధిర మార్చి 22 ప్రజాజ్యోతి
వరుస దొంగతనాలు చేస్తూ ప్రజలను బెంబేలెత్తిస్తున్న ఇద్దరు దొంగలను అతి చాకి చాక్యంగా పట్టుకొని రిమాండ్ చేసిన సంఘటన మధిర పట్టణంలో చోటుచేసుకుంది సీఐ మధు తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల రాత్రి అంటేడ్కర్ సెంటర్, మదిర నందు ప్రబంజన్ మెడికల్ షాప్ నందు గుర్తు తెలియని దొంగలు మెడికల్ షాప్ తాళం పగులకొట్టి లోనికి వెళ్ళి కౌంటర్



తాళం పగులకొట్టి కౌంటర్ లో ఉన్న 20వేల రూపాయలు దొంగిలించుకొని పోయినారని రామల పుల్లారావు అనే వ్యక్తి పిర్యాదు మేరకు %జతీ. చీశ. 40/2024 ఖ/o 457, 380 ఞజ% క్రింద కేసు నమోదు చేశారు దర్యాప్తు లో బాగంగా శనివారం ఉదయం సమయంలో పట్టణ ఎస్ఐ సంధ్య తన సిబ్బంది తో నందిగామ క్రాస్ రోడ్, మదిర వద్ద వాహనముల తనిఖీ చేయుచుండగా ఇద్దరు వ్యక్తులు ఒక మోటారు సైకిల్ పై వస్తూ పోలీసు వారిని చూసి వెనకకు త్రిప్పి పారిపోవుచుండగా పోలీసు వారు వారిని పట్టుకొని విచారించగా విజయవాడ సత్యనారాయణపురం పోలీసు స్టేషన్ 5వ టౌన్ పరిధి లో దుర్గపురం గ్రామం నందు సుమారు రెండు వారాల క్రితం ఇట్టి మోటారుసైకిల్ ను దొంగిలించి తెచ్చినామని, ఇట్టి బండి నందిగామలో అమ్ముటకు వెల్లుచున్నామని వారు ఒప్పుకున్నారు మరియు ఈనెల 14వ తేదీన రాత్రి సుమారు వంటి గంట సమయములో అంబేద్కర్ సెంటర్ లో ప్రభంజన్ మెడికల్ షాప్ తాళం పగులకొట్టి 30 వేల రూపాయలు దొంగిలించి బంజారా కాలనీ ప్రాంతానికి చెందిన ఎస్కే జహంగీర్ పోకల ప్రవీణ్ ఎస్సీ కాలనీ, మదిర అనువారు చెరో 15 వేల రూపాయలు పంచుకొని, ఏ వన్ 4వేల రూపాయలు, ఎటు 35 వేల రూపాయలు, ఖర్చు చేసుకొనగా జహంగీర్ నుండి 11 వేల రూపాయలు రూపాయలు, మరియు ప్రవీణ్ వద్ద నుండి 11,500 రూపాయలు 22,500 రూపాయలను మరియు ఒక మోటారు సైకిల్ ను వారివద్ద నుండి స్వాదీన పరుచుకొని వారిని రిమాండ్ కు తరలించినట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా దొంగలను చాకచక్యంగా పట్టుకొని ప్రతిభ కనబరిచిన ఎస్ఐ సంధ్య మరియు పోలీస్ సిబ్బందిని పోలీసులు ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు అలాగే ప్రజలు తమ ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని దొంగల భారీ నుండి తగు జాగ్రత్తలు వహించాలని ఎవరైనా అనుమానితులు కనబడితే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు అలాగే మధిర ప్రాంతంలో ప్రతినిత్యం పోలీస్ పహారా గస్తీ ఉంటుందని పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు

# నిలువెల్లా మోసమే..

## అడుగడుగునా దగా పడుతున్న అన్నదాత

### పండిన పంట అమ్మేందుకూ అగచాట్లు
### సకాలంలో ధాన్యం అమ్మిస్తామంటూ దళారుల మోసం
### తాలు, తేమ, సిసి కటింగ్ అంటూ దోచేస్తున్న మిల్లర్లు

## అన్నింటా మోసపోతున్న రైతన్న



రేయనకా.. పగలనకా రెక్కలు ముక్కలు చేసుకుని ఆరుగాలం శ్రమించి దేశానికి అన్నం పెట్టె అన్నదాతకు అగచాట్లు తప్పడం లేదు. విత్తనాల కొనుగోలు నుండి.. పండిన పంట అమ్ముకునేంతవరకు అడుగడుగునా దగాకు గురి అవుతున్నాడు. నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుల మందులు అంటకట్టి ఒకరు.. పండిన పంట సకాలంలో అమ్మి స్తామంటూ దళారులు మరొకరు.. తాలు, తేమశాతం, తరుగు అంటూ గిట్టుబాటు ధరకు సున్నం పెట్టేవాడు ఇంకొకరు.. అన్నిటికీ తలొగ్గి అమ్ముకున్న పంటకు సకాలంలో డబ్బులు చేతిలోకి రావాలంటే సీసీ కటింగ్ అంటూ గుమస్తాల పేరుతో మిల్లర్లు.. ఇలా అడుగడుగునా రైతన్నలు దగా పడుతున్నారు.. ప్రభుత్వాలు మారినా, నాయకులు ఎన్నో ప్రగల్బాలు పలికినా రైతులకు మాత్రం ఒరిగిందేమీ లేదు కన్నీరు తప్ప అన్నట్లుగా ఉంది పరిస్థితి. ఆసియాఖండం లోనే అత్యధిక రైస్ మిల్లులు ఉన్న ప్రాంతంగా మిర్యాలగూడ పేరుగాంచింది. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టులో విపరీతంగా వరిధాన్యం సాగుచేస్తూ భారతదేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా విరాజిల్లుతుంది. అంతటి పేరుగాంచిన ఈ ప్రాంత రైతులకు మాత్రం అడుగడుగునా దగాకు గురి అవుతూ కన్నీటి సాగు చేస్తున్న పరిస్థితి నెలకొంది.

మిర్యాలగూడ, మార్చి 22, ( ప్రజా జ్యోతి ): పండించిన పంట అమ్ముకునేందుకు వచ్చిన రైతులు మిల్లుల వద్ద కాచుకు కూర్చున్న దళారుల వలలో చిక్కుకోవాల్సిన పరిస్థితి ఉంది.రైతులు ట్రాక్టర్లలో



ధాన్యం తీసుకు వచ్చిన వెంటనే దళారులు శీకులతో ధాన్యాన్ని పరిశీలిస్తారు.
ధాన్యంలో తేమ శాతం, తాలు ఎక్కువ ఉందని ఈ ధాన్యానికి ఇంత రేటు పడుతుందని దళారే డిక్లేర్ చేస్తున్నారు.
అదే రేటుకు రైతు అమ్ముకునేలా మాయమాటలతో మభ్యపెడుతున్నారని, చెప్పిన రేటు పైన ఓ వందో, యాబయ్యో ఎక్కువ ఇప్పిస్తానని తాను చెప్పిన ఫలానా మిల్లుకు వెళ్లాలంటూ, అక్కడికక్కడే మిల్లు యజమానితో మాట్లాడి ఫలానా నెంబర్ ట్రాక్టర్ వస్తుంది, రేటు ఇంత అంటూ ధాన్యం దించుకోవాలంటూ ఓకే చేసేస్తున్నారు. ఇందుకుగాను ప్రతి ట్రాక్టర్ కి 500 చొప్పున రైతుల నుండి వసూలు చేస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు ప్రతి ట్రాక్టర్ లోడ్ దిగుమతికి వంద రూపాయలు హమాలీ ఖర్చంటూ ముక్కు పిండి వసూలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యానికి తుది రేటు నిర్ణయించిన తర్వాత బిల్లు చెల్లించే సమయంలో ట్రాక్టర్ లోడుకు 30 కేజీల చొప్పున తరుగు అంటూ కటింగ్ చేస్తున్నారని రైతులు వాపోతున్నారు.

మిల్లుల వద్ద జోరుగా సిసి కటింగ్:- అన్ని అష్ట కష్టాలు పడి అమ్మిన దాన్యానికి మిల్లర్లు డబ్బులు వెంటనే ఇచ్చే పరిస్థితి లేదని, నెల రోజులు వాయిదా పెడుతున్నారని రైతులు తెలిపారు. ఒకవేళ అత్యవసరంగా డబ్బులు కావాలనుకుంటే ప్రతి వంద రూపాయలకు రెండు రూపాయల చొప్పున సీసీ కటింగ్ చేసి మరుసటి రోజు డబ్బులు అందజేస్తున్నారని రైతులు ఆరోపణ వ్యక్తం చేస్తున్నారు.అవసరాలు,30 రోజులపాటు మిల్లు చుట్టూ తిరిగేందుకు సమయం, బండిలో పెట్రోల్ వృధా అవుతుందంటూ సీసీ కటింగ్ కు ఒప్పుకొని డబ్బులు తీసుకోవాల్సిన దుస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మంత్రి, ఎమ్మెల్యే,అధికారుల ఆదేశాలు బేఖాతరు:**

రైతులను ఇబ్బందులకు గురి చేయెుద్దంటూ ఇప్పటికే అనేక పర్యాయాలు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ఆర్, అడిషనల్ కలెక్టర్, సివిల్ సప్లై అధికారులు రైతులను ఇబ్బంది పెట్టొద్దు అంటూ, గిట్టుబాటు ధర కల్పించాలంటూ మిల్లర్స్ ను ఆదేశించినప్పటికీ ఆ ఆదేశాలు పూర్తిస్థాయిలో అమలు కాక కొందరు మిల్లర్లు ఆదేశాలను బేఖాతరు చేస్తూ యధావిధిగా రైతులను ఇబ్బందులకు గురి చేస్తూనే ఉన్నారు.మిలర్ల పై చర్యలు తీసుకుంటామంటున్న అధికారులు అందుబాటులో లేరంటూ రైతులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పినట్లు కొన్ని మిల్లులు సీజ్ చేస్తేనైనా పరిస్థితి చక్కబడుతుంది అని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రణీత్‌రావు విచారణలో కీలక అంశాలు

**మొదటిపేజీ తరువాయి..**

ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, అడిషనల్ చీఫ్ భుజంగరావు, మాజీ డీసీపీ రాధాకిషన్, డీఎస్పీ తిరుపతన్న పేర్లు ప్రణీత్‌రావు చెప్పినట్టు తెలుస్తోంది. ఆయన చెప్పిన సమాచారంతో ఈ నలుగురి ఇళ్లల్లో పోలీసులు సోదాలు చేశారు. రాత్రి నుంచి ఈ సోదాలు జరిగాయి. వారి వద్ద నుంచి ల్యాప్‌టాప్‌లు, ఐ ప్యాడ్‌లు, ఇతర డాక్యుమెంట్స్ స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం అందుతోంది. ప్రస్తుతం ప్రభాకర్‌రావు, రాధాకిషన్ పరారీలో ఉన్నట్టు పోలీసులు చెప్పుకుంటున్నారు. వాళ్లిద్దరు వ్యక్తిగత పనులపై విదేశాలకు వెళ్లాలని సన్నిహితులు అంటున్నారు. మొత్తానికి ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తెలంగాణలో మాత్రం పెను సంచలనంగా మారుతున్నట్టే కనిపిస్తోంది. మరోవైపు ఆరు రోజులుగా ప్రణీత్‌రావును విచారించిన పంజాగుట్ట పోలీసులు ఇవాళ ఏడో రోజు కూడా ప్రశ్నించనున్నారు. సాయంత్రానికి ఉస్మానియా ఆసుపత్రిలో పరీక్షలు చేసిన తర్వాత న్యాయమూర్తి ముందు ఉంచుతారు. అనంతరం మరోసారి కస్టడీకి కోరడమో... రిమాండ్‌కు పంపించడమో జరగనుంది.



## విచారణకు సహకరించని ఎమ్మెల్సీ కవిత

**మొదటిపేజీ తరువాయి..**

ఈడీ తరపు లాయర్ ఆరోపించారు. కవిత మేనల్లుడి వ్యాపారానికి సంబంధించిన వివరాలు అడినట్లు ఈడీ తెలిపింది. ప్రస్తుతం కవిత మేనల్లుడి ఇంట్లో సోదాలు జరుగుతున్నాయని ఈడీ పేర్కొంది. కవితను ఆమె మొబైల్ ఫోన్‌కు సంబంధించిన ఫోరెన్సిక్ సైన్స్ నివేదికతో విచారిస్తున్నామని ఈడీ తరపు లాయర్ తెలియజేశారు. సోదాల్లో మేనల్లుడి ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అంతకుముందు మీడియాతో మాట్లాడిన కవిత ఈ కేసుల రాజకీయ కోణంలో కుట్ర కేసుగా అభివర్ణించారు. ప్రస్తుతం కవిత ఈడీ విచారణను ఎదుర్కొంటున్నారు. అయితే విచారణ సమయంలో కవిత తీవ్రమైన రక్తపోటును ఎదుర్కొం టున్నారు. ఈ క్రమంలో ఆరోగ్య పరిస్థితికి సంబంధించి పీఎంఎల్ఏ కోర్టులో కవిత పిటిషన్ దాఖలు చేశారు. మందులు వాడుతున్నప్పటికీ రక్తపోటు నియంత్రణలోకి రావడం లేదని, ఈడీ అధికారులు వైద్య పరీక్షలు నివేదికలు అందించడం లేదని పిటిషన్‌లో తెలిపారు. వైద్య పరీక్షలు నివేదికలిచ్చేలా ఈడీకి ఆదేశాలు ఇవ్వాలని న్యాయస్థానంలో కవిత పిటిషన్ దాఖలు చేశారు. మెడికల్ రికార్డ్స్ రిపోర్ట్స్ అందించాలంటూ ఎమ్మెల్సీ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కు సంబంధించి ఈనెల 15 నుంచి కవిత ఈడీ కస్టడీలో ఉన్నారు. కస్టడీలో తనకు నిర్వహించిన మెడికల్ రిపోర్ట్స్ అందించాలని పిటిషన్‌లో కోరారు. అరెస్ట్ అయిన 15వ తేదీ నుంచి హైపర్ టెన్షన్‌తో కవిత ఇబ్బంది పడుతున్నారు. 15న న్యాయమూర్తి ముందు హాజరుపరిచిన సమయంలోనే హైపర్ టెన్షన్ విషయాన్ని తన న్యాయవాదికి కవిత చెప్పారు. ఆ విషయాన్ని కవిత తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లడంతో కవిత తరపు న్యాయవాదు లకు మెడికో లీగల్ రిపోర్ట్ అందించాలని ఈడీని న్యాయమూర్తి ఆదేశించారు. అయితే కోర్టు ఆదేశించిన తర్వాత కూడా కేవలం 15 ,16వ తేదీల మెడికల్ రిపోర్ట్ మాత్రమే అందించారని కవిత పిటిషన్‌లో వెల్లడించారు. తన తరపు న్యాయవాదులు కోరినప్పటికీ కస్టడీలోకి తీసుకున్నప్పటి నుంచి మెడికో లీగల్ రిపోర్ట్‌లు అందించలేదని తెలిపారు.



15, 16వ తేదీల్లో అందించిన మెడికల్ రిపోర్ట్స్‌లో రక్తపోటు 186/103 గా ఉందని, రక్తపోటు నియంత్రణ కోసం చిన్నపాటి ఇంజక్షన్ ఇచ్చినప్పటికిని రక్తపోటు 146/96 గా ఉందని ఎమ్మెల్సీ పిటిషన్‌లో పేర్కొన్నారు. హైపర్ టెన్షన్ తగ్గించేందుకు మెడిటేషన్ చేస్తున్నప్పటికీ తగిన ఫలితాలు కనిపించడం లేదని తెలిపారు. కస్టడీలో హైపర్ టెన్షన్ నియంత్రణలోకి రావడం లేదని.. 15వ తేదీ నుంచి అన్ని వైద్య పరీక్ష నివేదికను అందించాలని కవిత తన పిటిషన్ కోరారు. మరోవైపు ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవిత ఈడీ కస్టడీ విచారణ శనివారంతో ముగియనుండగా ఇడి కస్టడీని కోర్టు మరో మూడ్రోజులు పెంచింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఈడీ కస్టడీ మరో మూడ్రోజులు పొడిగించడం జరిగింది. అరెస్ట్ తర్వాత ఏడు రోజులపాటు ఈడీ కస్టడీకి తీసుకున్న సంగతి తెలిసిందే. కస్టడీ ముగియడంతో ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో కవితను ఈడీ అధికారులు హాజరు పరిచారు. విచారించాల్సింది ఇంకా చాలా ఉందని.. ఈ కస్టడీలో కవిత నుంచి ఎలాంటి సమాచారం రాలేదని కోర్టుకు తెలపడంతో మూడ్రోజులపాటు కస్టడీకి న్యాయస్థానం ఒప్పుకుంది. కాగా.. ఐదు రోజుల కస్టడీ కావాలని కోరగా కోర్టు మాత్రం మూడ్రోజులకే అనుమతిచ్చింది. ఇదే కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను కూడా ఆరు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోర్టును కోరారు. దీని బట్టి చూస్తే కేజ్రీవాల్, కవితను కలిపి విచారించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఈ నెల 15న ఎమ్మెల్సీ కవితను ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. గత శనివారం ఆమెకురు వారం రోజులపాటు రౌస్ అవెన్యూ కోర్టు కస్టడీ విధించింది. నేటితో కస్టడీ ముగియడంతో మధ్యాహ్నం 12.30 గంటలకు మళ్లి కోర్టులో ప్రవేశపెట్టనుంది. కాగా, హైదరాబాద్‌లోని కవిత బంధువుల ఇండ్లపై ఈడీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. ఇదిలావుంటే తనపై తప్పుడు కేసులు పెట్టారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ అదుపులో ఉన్న కవిత.. కోర్టుకు వెళ్లే ముందు మీడియాతో మాట్లాడారు. తనపై కావాలని తప్పుడు కేసులు పెట్టారన్నారు. ఇది నకిలీ కేసు అని, పొలిటికల్ కుట్ర అని ఆరోపించారు. విచారణ సమయంలో అడిగిందే మళ్లీమళ్లీ అడుగుతున్నారని అన్నారు. ఈ కేసుపై చట్టపరంగా పోరాడుతామని అన్నారు. కవితను మరో ఐదు రోజుల పాటు ఈడీ కస్టడీకి ఇవ్వాలని ఈడీ కోరింది. మెడికల్ టెస్టులు నిర్వహిస్తున్నామని కోర్టుకు ఈడీ వివరించింది. ఈడీ కస్టడీలో ఉన్న కవితను చూసేందుకు ఆమె భర్త అనిల్, ఇద్దరు కుమారులు రౌస్ అవెన్యూ కోర్టుకు వచ్చారు. బీఆర్ఎస్ నేతలు కూడా కోర్టు వద్దకు వచ్చారు. ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, సురేష్ రెడ్డి, మాలోత్ కవిత, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, పలువురు జాగృతి, బీఆర్ఎస్ శ్రేణులు వచ్చారు.

## విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాలు

**మొదటిపేజీ తరువాయి..**

ఉపసహంరించుకుంది. దీంతో ఈ శాఖలో కారుణ్య నియామకాలు కొనసాగనున్నాయి. ఇందుకు సంబంధించిన యూనిఫాం పాలసీపై ఫోకస్ పెట్టాలని ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ పరిధిలోని అన్ని కార్యాలయాలకు అఓఆ ఆదేశాలు జారీ చేశారు. గతంలో కారుణ్య నియామకం కోసం అర్జీ పెట్టుకున్నవారికి.. మరో విడుత అప్లికేషన్ ఫార్మాట్‌ను రెడీ చేయాలని సూచించారు. మరోసారి దరఖాస్తు పెట్టుకునేందుకు వారికి చాన్స్ ఇవ్వనున్నారు. చనిపోయిన విద్యుత్ ఉద్యోగల జీవిత భాగస్వాములు/పిల్లలకి మాత్రమే కాకుండా విధి నిర్వహణకు శారీరకంగా స్థోమత లేని ఎంఎ÷-లాయిస్ విషయంలోనూ కారుణ్య నియామకాలు చేపట్టాలని అఓఆ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతో ఆయా కుటుంబాలకు భారీ ఊరట దక్కనుంది. పురపాలికలు, పంచాయతీ రాజ్, స్థానిక సంస్థల్లో లేదా ఏదేని గవర్నమెంట్ శాఖల్లో పనిచేస్తూ చనిపోయిన, లేదా ఏదైనా కారణంతో వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్న ఉద్యోగి భాగస్వామి లేదా పిల్లల్లో ఒకరికి జాబ్ కల్పించడమే కారుణ్య నియామకం. ఉద్యోగి మృతితో మానసిక కుంగుబాటుతో పాటు జీతం రాక వారి ఫ్యామిలీలు ఆర్థిక ఇక్కట్లు పడుతున్నాయి. అందుకే వారి కోసం మానవతా దృక్పథంలో ఆలోచించి కారణ్య నియామకాలు చేపడుతూ ఉంటారు.



## సికింద్రాబాద్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థిగా పద్మారావు

**మొదటిపేజీ తరువాయి..**

ఎంపి అభ్యర్థిగా ఎంపిక చేశారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో శనివారం ఆయన పార్లమెంట్ నియోజకవర్గ నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాయకులు అభిప్రాయం మేరకు సికింద్రాబాద్ అభ్యర్థిగా పద్మారావు పేరును ఖరారు చేశారు. ఇప్పటి వరకు 14 స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించింది. భువనగిరి, నల్గొండ, హైదరాబాద్ పార్లమెంట్ స్థానాలకు ఇంకా అభ్యర్థులను ప్రకటించాల్సి ఉన్నది. మొన్నటి ఎన్నికల్లో పద్మారావు గౌడ్ ఎమ్మెల్యేగా గెలిచారు. గతంలో డిప్యూటి స్పీకర్‌గా కూడ ఆపనిచేశారు. వివాద రహితుడిగా పేరుంది. తలసాని కుటుంబం నుంచి ఎవరు కూడా ముందుకు రాకపోవడంతో పద్మారావును ఎంపిక చేయాల్సి వచ్చింది. ఇకపోతే ఇప్పటికే నాగర్‌కర్నూల్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మెదక్ నుంచి వెంకట్రామిరెడ్డి, మహబూబ్‌నగర్ నుంచి మన్నె శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ నుంచి వినోద్ కుమార్, పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్, జహీరాబాద్ నుంచి గాలి అనిల్ కుమార్, ఖమ్మం నుంచి నామా నాగేశ్వర్ రావు, చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత, మల్కాజ్‌గిరి నుంచి రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ నుంచి ఆత్రం సక్కు, నిజామాబాద్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్, వరంగల్ నుంచి కడియం కావ్య పోటీ చేయనున్నారు. పలువురు ఎంపిలు ఇప్పటికే పార్టీలు మారారు. దీంతో బిఆర్ఎస్ నుంచి పోటీ చేయడానికి ఎవరు కూడా ముందుకు రాలేదు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967